RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 36, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, ఆదివారం - 11 - మే - 2025 , వెల రూ.5/-




## భారత్-పాక్ యుద్ధం.. మరోసారి స్పందించిన చైనా

- పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నాం
- ఇరు దేశాలు సంయమనం పాటించాలి
- సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి
- ఈ సమస్యను ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు సిద్ధమే

## భారత్-పాక్ ఉద్రిక్తతలు...

### బ్యాంకులకు నిర్మలా సీతారామన్ సూచన




బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

కస్టమర్లకు ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని ఆదేశం

సైబర్ భద్రత సన్నద్ధతపై బ్యాంకింగ్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన కేంద్ర మంత్రి



### భద్రతపై సమీక్ష... త్రివిధ దళాధిపతులతో

# ప్రధాని మోదీ భేటీ

త్రివిధ దళాధిపతులు, సీడీఎస్, రక్షణ మంత్రితో ప్రధాని నివాసంలో సమావేశం

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో దేశ రాజధానిలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు త్రివిధ దళాధిపతులతో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రస్తుత భద్రతా పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం ఇరు దేశాల మధ్య వాతావరణం వేడెక్కింది. దీనికి ప్రతిగా భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరిట

- ప్రధానితో వరుసగా భేటీ అవుతున్న దోవల్
- భవిష్యత్తులో పాకిస్తాన్ ఎలాంటి ఉగ్రదాడికి పాల్పడినా దాన్ని యుద్ధ చర్యగానే పరిగణన?
- పహల్గామ్‌లో ఉగ్రదాడితో 26 మంది పర్యాటకుల మృతి
- పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన భారత్

మిగతా..2లో




### భారత్-పాక్ ఉద్రిక్తతలు..

జై శంకర్‌కు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఫోన్

భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించుకోవాలి

రెండు దేశాలు చర్చలు జరుపుకోవాలని కోరారు

పరిస్థితులు సద్దుమణిగేలా చూడాలన్న రూబియో..

### ఆపరేషన్ సిందూర్‌లో హతమైన

## టాప్ ఫైవ్ టెర్రరిస్టులు వీరే!

మసూద్ అజార్ ఇద్దరు బావమరుదులు మృతి

మృతుల్లో లష్కరే, జైషే ఉగ్రసంస్థలకు చెందిన ముఖ్య నేతలు

మే 7న పాక్, పీఓకేలోని 9 ఉగ్ర శిబిరాలపై భారత్ దాడులు

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో పలువురు కీలక ఉగ్రవాదులు హతమయ్యారని భారత సైన్యం ప్రకటించింది. ఈ ఆపరేషన్‌లో మరణించిన ఐదుగురు టాప్ టెర్రరిస్టుల వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. వీరిలో జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితులైన ఇద్దరు బావమరుదులు కూడా ఉన్నారు. మే 7వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత పాకిస్థాన్, పీఓకేలోని లష్కరే



మిగతా..2లో

## త్వరలోనే సైనిక కార్యకలాపాల్లో రోబో



ఢిల్లీ: భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) సరికొత్త ఆవిష్కరణ దిశగా కీలక అడుగులు వేస్తోంది. సరిహద్దుల్లోని క్లిష్టమైన సైనిక కార్యకలాపాల్లో భద్రతా దళాలకు అండగా నిలిచేందుకు, మానవ ప్రమేయాన్ని తగ్గించి ప్రాణనష్టాన్ని నివారించే లక్ష్యంతో ఒక 'హ్యూమనాయిడ్ రోబో'ను అభివృద్ధి చేస్తున్నట్లు డీఆర్‌డీఓ ఈరోజు వెల్లడించింది. ఈ రోబో సైనికుల మాదిరి నడుస్తూ, మానవ ఆదేశాలను స్వీకరించి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయగలదు. దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే క్రమంలో డీఆర్‌డీఓ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టింది. ప్రమాదకరమైన వాతావరణంలో, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ మిషన్లలో సైనికులు ప్రత్యక్షంగా పాల్గొనాల్సిన అవసరాన్ని తగ్గించడమే ఈ రోబో రూపకల్పన వెనుక ప్రధాన ఉద్దేశమని డీఆర్‌డీఓకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. మిగతా..2లో




### భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ...

- అధికారంగా ప్రకటించిన భారత్
- భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం
- స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి అమలు
- భూమి, గగనతలం, సముద్ర మార్గాల్లో కాల్పులు, సైనిక చర్యల నిలిపివేత

## పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది

ఢిల్లీ: పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఘర్షణలపై విదేశాంగశాఖ, మిలిటరీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ , సైన్యానికి చెందిన కర్నల్ సోఫియా ఖురేషీ , వాయుసేనకు చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ పాల్గొన్నారు. తొలుత కర్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ "పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాడి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది.



అయితే వాటిని భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపూర్, భుజ్, పఠాన్‌కోట్, మిగతా..2లో

## నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

### జగన్ పై నారా లోకేశ ఫైర్

- జగన్ పాలనలో ప్రజలు గాలికొదిలేశారన్న లోకేశ్
- నా సొంత నిధులతో మంగళగిరికి సాయం చేశానని వెల్లడి
- సొంత డబ్బు కాబట్టే పసుపు రంగు మిషన్లు ఇచ్చానని వివరణ
- ప్రజాధనంతో పథకాలకు పార్టీ రంగులు వేయలేదని స్పష్టీకరణ



అమరావతి: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు మిగతా..2లో

## వాయుసేన పిలిస్తే యుద్ధంలో పాల్గొంటా!

### గతంలో యుద్ధ విమానాలు నడిపా..



హైదరాబాద్, న్యూస్‌టుడే: పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ స్వాధీనం చేసుకోవడమే పాకిస్థాన్‌తో సమస్యకు శాశ్వత పరిష్కారమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. భారత్‌తో యుద్ధం జరిగితే పాకిస్థాన్ పతనం ఖాయమని పేర్కొన్నారు. భారత త్రివిధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్య సాహసాలు అద్భుతమని కొనియాడారు. ఒకవేళ పాకిస్థాన్‌తో పూర్తిస్థాయి యుద్ధం మొదలై.. తన తతఅవసరం ఉందని వాయుసేన భావించి పిలిస్తే తప్పకుండా వెళ్లి యుద్ధంలో పాల్గొంటానని తెలిపారు. భారత రక్షణ శాఖలో మిగ్ 21, 23 యుద్ధ విమానాలు నడిపిన అనుభవం తనకు ఉందని చెప్పారు. గాంధీభవన్‌లో విలేకరులతో మిగతా..2లో




### భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి

- అమెరికా సంచలన ప్రకటన
- భారత్-పాకిస్థాన్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం
- అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చలు సఫలం
- తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

## మీడియా ఛానెల్లకు కేంద్రం కీలక సూచన

టీవీ ప్రసారాల్లో సైరన్‌లు వాడొద్దంటూ మీడియాకు కేంద్రం సూచన




మాక్ డ్రిల్‌ల సమయంలో పౌరులకు అవగాహన కోసం మాత్రమే వినియోగించాలని వెల్లడి

ఈ మేరకు అడ్వైజరీ జారీ చేసిన ప్రభుత్వం

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం



# మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక సూచన

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి జాతీయ, ప్రాంతీయ మీడియా ఛానెళ్లు విస్తృతంగా కవరేజీ ఇస్తున్నాయి. అయితే, పౌరులను అప్రమత్తం చేసేందుకు వినియోగించే సైరన్‌లను వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించవద్దని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేవలం మాక్ డ్రిల్‌ల సమయంలో పౌరులకు అవగాహన కోసం మాత్రమే వినియోగించాలని పేర్కొంది. ఈ మేరకు కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ అండ్ హోమ్ గార్డ్స్ విభాగాలు అడ్వైజరీ జారీ చేశాయి. "ఇలా తరచుగా ఈ శబ్దాలు వినియోగించడం ప్రజల్లో గందరగోళానికి దారితీస్తాయి. దీంతో వాస్తవంగా అత్యవసర సమయాల్లో వీటిని మోగించినప్పుడు పౌరులు వీటిని తేలికగా తీసుకునే ప్రమాదం ఉంది" అని ప్రభుత్వం తెలిపింది.

# భారత్-పాక్ ఉద్రిక్తతలు... బ్యాంకులకు నిర్మలా సీతారామన్ సూచన

ఢిల్లీ: భారత్ - పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకింగ్ వ్యవస్థకు కీలక సూచనలు చేశారు. ఖాతాదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది కలగకుండా చూడాలని, నిరంతరాయంగా సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ భద్రత సన్నద్ధతపై బ్యాంకులు, ఆర్బీఐ, ఎన్పీసీఐ, బీమా సంస్థల ఉన్నతాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయాలతో పాటు డిజిటల్ విధానంలో బ్యాంకింగ్ కార్యకలాపాలు ఎటువంటి అంతరాయాలు లేకుండా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏటీఎంలలో నగదు అందుబాటులో ఉండేలా చూడాలని, యూపీఐ సేవలు సజావుగా సాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, దేశ సరిహద్దు ప్రాంతాల్లోని శాఖల్లో విధులు నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబాల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని, ఈ విషయంలో భద్రతా ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు.

# భారత్-పాక్ ఉద్రిక్తతలు.. జై శంకర్‌కు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఫోన్

## భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించుకోవాలి

ఢిల్లీ: భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించుకోవాలంటూ భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్‌కు యూఎస్ విదేశాంగ కార్యదర్శి రూబియా సూచించారు. జై శంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన.. రెండు దేశాలు చర్చలు జరుపుకోవాలని కోరారు. పరిస్థితులు సద్దుమణిగేలా చూడాలన్న రూబియో.. అవసరమైతే ఇరుదేశాల మధ్య చర్చలకు సాయం చేస్తామంటూ ప్రతిపాదించారు. భారత్ విధానం ఎప్పుడు కూడా బాధ్యతాయుతంగానే ఉంటుందని జైశంకర్ అన్నారు. అదే విధంగా.. కొన్ని గంటల ముందు.. పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు కూడా ఫోన్ చేసి రూబియో మాట్లాడారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాంతీయ స్థిరత్వం కోసం ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని, ఇరు దేశాల మధ్య చర్చల అవసరం ఉందని తెలిపారు. వారం రోజుల వ్యవధిలో రూబియో.. జైశంకర్‌తో మాట్లాడటం ఇది రెండోసారి. ఉద్రిక్తతలను తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. అలాగే, పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్‌తో కూడా విడిగా మాట్లాడుతూ, ఉగ్రవాదులకు మద్దతు ఇవ్వడం మానుకోవాలని చెప్పారు. మరోవైపు, ఉద్రిక్తతలను చల్లార్చేందుకు తాము నిత్యం సౌదీ అరేబియా, ఇరాన్, ఖతార్, చైనా వంటి దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చెప్పారు. గురువారం సౌదీ విదేశాంగ శాఖ సహాయ మంత్రి అడెల్ అల్ జుబేర్ ఢిల్లీకి రావడం తెల్సిందే. అనంతరం శుక్రవారం ఆయన పాక్ చేరుకున్నారు. ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ మునీర్‌తో చర్చలు జరపనున్న వేళ మంత్రి ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# భారత్-పాక్ యుద్ధం.. మరోసారి స్పందించిన చైనా

ఢిల్లీ: భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో మరోసారి చైనా స్పందించింది. ఇరు దేశాలు సంయమనం పాటించాలని గట్టిగా కోరింది. పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నామని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించింది. ఈ సమస్యను ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు సిద్ధమేనని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఉద్రిక్తత పెరగడం పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. భారత్-పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న సైనిక దళాల ఘర్షణపై చైనా.. శుక్రవారం స్పందించిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆ దేశం ప్రకటించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ.. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా కానీ చైనా వ్యతిరేకిస్తుందంటూ ఆయన స్పష్టం చేశారు. కాగా, భారత్ - పాక్ సైనిక ఘర్షణలో జోక్యం చేసుకోవటం మా పని కాదు' అని అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ విస్పష్టమైన ప్రకటన చేశారు. అలాగే.. భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణలు పూర్తిగా ఆగిపోవాలని కోరుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ఇరు దేశాలు సంయమనం పాటించాలని కోరారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్టుగా భారత్ -పాక్ మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని వెల్లడించారు. మొదట ఉగ్రవాదులు దాడి చేశారు కాబట్టి తర్వాత భారత సైన్యం ప్రతిదాడి చేసిందని పరోక్షంగా అంగీకరించారు

# భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి

ఢిల్లీ: భారతదేశం మరియు పాకిస్థాన్ మధ్య దశాబ్దాలుగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఒక కీలకమైన శాంతియుత పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాలు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా ప్రకటించింది. ఈ ఒప్పందం కుదరడంలో అమెరికా మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య భవిష్యత్ చర్చలకు మార్గం సుగమం చేస్తుందని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. తొలుత, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ట్రూత్ సోషల్' ద్వారా వెల్లడించారు. ఎక్స్ లోనూ ఇదే విషయాన్ని పంచుకున్నారు. "అమెరికా మధ్యవర్తిత్వంతో రాత్రంతా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం, భారత్, పాకిస్థాన్ దేశాలు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ఇంగితజ్ఞానం, గొప్ప తెలివితేటలు ప్రదర్శించిన ఇరు దేశాలకు అభినందనలు. ఈ విషయంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు!" అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత, పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా ఈ వార్తను ధృవీకరించారు. భారత్, పాకిస్థాన్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని ఆయన తెలిపారు. "పాకిస్థాన్ ఎప్పుడూ తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా, ఈ ప్రాంతంలో శాంతి, భద్రతల కోసం కృషి చేసింది!" అని దార్ వ్యాఖ్యానించారు. మరింత స్పష్టతనిస్తూ, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ పరిణామంపై ప్రకటన చేశారు. భారత్, పాకిస్థాన్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించడమే కాకుండా, తటస్థ వేదికపై విస్తృత అంశాలపై చర్చలు ప్రారంభించడానికి కూడా సమ్మతించాయని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. గత 48 గంటలుగా తాను, జేడీ వాన్స్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సహా ఇరు దేశాల ఉన్నతాధికారులతో చర్చలు జరిపినట్లు రూబియో వెల్లడించారు. "శాంతి మార్గాన్ని ఎంచుకున్న ప్రధానులు మోదీ, షరీఫ్ ల విజ్ఞత, వివేకం, రాజనీతిజ్ఞతను మేము ప్రశంసిస్తున్నాము" అని రూబియో తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ఒప్పందం అమలు, తదుపరి పరిణామాలపై ఇరు దేశాల నుంచి అధికారిక ప్రకటనలు వెలువడాల్సి ఉంది.

# భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ...

ఢిల్లీ: భారతదేశం మరియు పాకిస్థాన్ మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ అధికారికంగా ప్రకటించారు. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి రానుండటం సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి భూమి, గగనతలం మరియు సముద్ర మార్గాల్లో అన్ని రకాల కాల్పులు, సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు విక్రమ్ మిశ్రీ వెల్లడించారు. ఈ మేరకు పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ఈ మధ్యాహ్నం భారత డీజీఎంఓతో ఫోన్‌లో సంభాషించారని, ఈ సంభాషణలోనే ఇరుపక్షాలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన బృందం సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య "సంపూర్ణ మరియు తక్షణ కాల్పుల విరమణ"కు మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే న్యూఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడటం గమనార్హం. పంజాబ్ నుంచి సామిరా హుస్సేన్ అందించిన సమాచారం ప్రకారం, ఈ కాల్పుల విరమణ ఒప్పందం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల సైనిక ఉన్నతాధికారులు మే 12వ తేదీన మరోసారి చర్చలు జరపనున్నారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పేర్కొన్నారు. ఈ చర్చల్లో సరిహద్దుల్లో శాంతిభద్రతల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కాల్పుల విరమణ నిర్ణయం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక ముందడుగుగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హతలేదు.. ఈ భూమి కోసం ప్రాణాలైనా అర్పిస్తాం..



హైదరాబాద్: అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్ కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదన్నారు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు అని ఆయన గుర్తు చేశారు. యుద్ధంపై భారత్ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. భరతమాత కోసం ప్రాణాలైన అర్పిస్తామన్నారు అసదుద్దీన్ ఓవైసీ. ఆ దేవుడి దయతో మనం ఈ భారత భూమిపై జన్మించామని.. ఈ భూమి కోసమే ప్రాణాలు అర్పిస్తామంటూ పేర్కొన్నారు. పాకిస్థాన్ దృశ్చర్యలను ప్రతిఒక్క భారతీయుడు తిప్పికొట్టాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు.

## ఆపరేషన్ సిందూర్‌లో హతమైన

# టాప్ ఫైవ్ టెర్రరిస్టులు వీరే!

మొదటి పేజి తరువాయి



మే 7వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత పాకిస్థాన్, పీఓకేలోని లష్కరే తొయిబా, జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థల స్థావరాలపై భారత దళాలు మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ 'ఆపరేషన్ సిందూర్'లో మొత్తం తొమ్మిది ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయగా, సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆంగ్ల మీడియాలో మృతి చెందిన కీలక టెర్రరిస్టుల జాబితా ప్రచురితమైంది. ముదస్సర్ ఖదాయిన్ ఖాస్ అలియాస్ అబు జుందాల్: ఇతను లష్కరే తోయిబాకు చెందిన కీలక ఉగ్రవాది. ఇతని అంత్యక్రియలను పాక్ సైన్యం అధికారిక లాంఛనాలతో నిర్వహించినట్లు సమాచారం. అంతర్జాతీయ ఉగ్రవాది హఫీజ్ అబ్దుల్ రవూఫ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పాక్ ఆర్మీ చీఫ్, పంజాబ్ (పాక్‌లోని) సీఎం, ఐజీ హాజరైనట్లు తెలుస్తోంది. హఫీజ్ మహమ్మద్ జమీల్: జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థలో కీలక సభ్యుడు. సంస్థ వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌కు ఇతను పెద్ద బావమరిది.

మహమ్మద్ యూసఫ్ అజార్ అలియాస్ ఉస్తాద్ జీ అలియాస్ సలీమ్ అలియాస్ సాహబ్: జైషే ముఠాకు చెందిన మరో ముఖ్య ఉగ్రవాది. మసూద్ అజార్‌కు ఇతను మరో బావమరిది. ఐసీ-814 విమాన హైజాక్ ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఖలీద్ అలియాస్ అబు అకాస: లష్కరే తోయిబాకు చెందిన టాప్ ఉగ్రవాది. జమ్మూకశ్మీర్‌లో అనేక ఉగ్రదాడులకు ఇతను నేతృత్వం వహించాడు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఆయుధాల స్మగ్లింగ్‌లో కీలకంగా వ్యవహరించేవాడు. ఫైసలాబాద్‌లో ఇతని అంత్యక్రియలకు పాక్ సీనియర్ ఆర్మీ అధికారులు, స్థానిక డిప్యూటీ కమిషనర్ హాజరైనట్లు సమాచారం. మహమ్మద్ హసన్ ఖాన్: జైషే మహమ్మద్ ముఠాలో మరో కీలక సభ్యుడు. పీవోకేలోని జైషే ఆపరేషనల్ కమాండర్ ముఫ్తి అస్గర్ ఖాన్ కశ్మీరీ కుమారుడు. జమ్ముకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను పంపించడంలో ఇతనిది ప్రధాన పాత్ర. లష్కరే తోయిబా, జైషే ఉగ్ర సంస్థల కీలక స్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ లక్ష్యంగా చేసుకున్న వాటిలో లాహోర్‌కు 40 కిలోమీటర్ల దూరంలోని మురిద్కేలో ఉన్న లష్కరే ఉగ్ర శిబిరం కూడా ఉంది. 26/11 ముంబై దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ ఇక్కడే శిక్షణ తీసుకున్నారు. అలాగే, జైషేకు చెందిన ప్రధాన కేంద్రమైన బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్‌పైనా దాడి జరిగింది. ఈ దాడిలో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు.

# త్వరలోనే సైనిక కార్యకలాపాల్లో రోబో

మొదటి పేజి తరువాయి



ఈ రోబో రూపకల్పన వెనుక ప్రధాన ఉద్దేశమని డీఆర్‌డీఓకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. మానవ సైనికులకు బదులుగా ఈ రోబోలు శత్రువుల కాల్పులను ఎదుర్కోవడం, నిఘా కార్యకలాపాలు చేపట్టడం వంటివి చేయగలవని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న ఒక కీలక ఇంజనీర్ మాట్లాడుతూ, "ఈ హ్యూమనాయిడ్ రోబోను, ఆపరేటర్ ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని, వాటిని కచ్చితత్వంతో అమలు చేసేలా తీర్చిదిద్దుతున్నాం. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, కొండచరియలు వంటి కఠినమైన భూభాగాలపై కూడా సమర్థవంతంగా నడిచేలా దీని కాళ్లను రూపొందిస్తున్నాం" అని తెలిపారు. అంతర్గతంగా నిర్వహించిన కొన్ని కీలక పరీక్షల్లో ఈ రోబో ఇప్పటికే విజయవంతంగా తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ రోబో ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని, ఆపరేటర్ల నుంచి అందే ఆదేశాలను మరింత మెరుగ్గా అర్థం చేసుకుని, సంక్లిష్టమైన పనులను కూడా పూర్తిచేయగల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు శాస్త్రవేత్తల బృందం నిరంతరం కృషి చేస్తోంది. 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి, భారత సైన్యానికి ఈ అధునాతన రోబోలను అందించాలనే లక్ష్యంతో పరిశోధకులు ముందుకు సాగుతున్నట్లు డీఆర్‌డీఓ వర్గాలు వెల్లడించాయి. ఈ హ్యూమనాయిడ్ రోబోలు అందుబాటులోకి వస్తే, భారత సైనిక సామర్థ్యం మరింత ఇనుమడిస్తుందని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# భద్రతపై సమీక్ష... త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

మొదటి పేజి తరువాయి

దీనికి ప్రతిగా భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరిట పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు భారత సైన్యం ప్రకటించింది. ఆ తర్వాత పాకిస్థాన్ వైపు నుంచి వస్తున్న డ్రోన్ దాడిని భారత్ దీటుగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ తన నివాసంలో త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్), రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతో సమావేశమయ్యారు. దేశ సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశానికి కొన్ని గంటల ముందే, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ప్రధానమంత్రి మోదీతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో దోవల్ తరచుగా ప్రధానమంత్రితో చర్చలు జరుపుతున్నారు.

పాకిస్థాన్‌కు షాక్.. కీలక నిర్ణయం దిశగా భారత్?

సరిహద్దుల నుంచి ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని భారత్ ఇప్పటికే పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. భవిష్యత్తులో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత్‌పై ఎలాంటి దాడికి పాల్పడినా, దానిని పూర్తిస్థాయి యుద్ధ చర్యగా పరిగణించి, తదనుగుణంగా ప్రతిస్పందిస్తామనే దిశగా కేంద్రం అత్యంత కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఉగ్రవాద నిర్మూలనకు సంబంధించి సరికొత్త నిబంధనలను రూపొందించినట్లు సమాచారం. గత మూడు రోజులుగా రాత్రి సమయాల్లో ఉత్తర భారతదేశంలోని పలు సైనిక స్థావరాలు, పౌర నివాసిత ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరిక ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, భారత పటిష్టమైన వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను పూర్తిగా అడ్డుకోగలిగింది. రెండు వారాల క్రితం జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ సంబంధిత ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ దారుణ ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఖచ్చితమైన క్రూయిజ్ క్షిపణులతో దాడులు నిర్వహించింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

# పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది

మొదటి పేజి తరువాయి



అవి ఉధంపూర్, భుజ్, పఠాన్‌కోట్, భఠిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపూర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కచ్చితంగా తెలుస్తోంది" "దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహీమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్ కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వంసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం". "పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్య" అని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. 'శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు ఆదంపుర్‌లోని ఎస్-400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు తప్పుడు ప్రచారాలు చేస్తోంద"న్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మొద్దని చెప్పారు.

# సైన్యానికి దేశం అండగా ఉండాలి.. కిషన్ రెడ్డి పిలుపు




హైదరాబాద్: భారత సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. సరిహద్దుల వెంట కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ ఆలయంలో కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న భారత సైనికులకు తగిన శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేశ ప్రజలు సైతం సైనికుల రక్షణకు ఇదే విధంగా తమ ఇష్ట దైవాలను ప్రార్థించాలని కోరారు. భారత సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. సరిహద్దుల వెంట కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ ఆలయంలో కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న భారత సైనికులకు తగిన శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేశ ప్రజలు సైతం సైనికుల రక్షణకు ఇదే విధంగా తమ ఇష్ట దైవాలను ప్రార్థించాలని కోరారు.

# చార్‌దామ్ యాత్ర సాఫీగా సాగుతోంది.. సీఎం క్లారిటీ



ఉత్తరాఖండ్: ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న చార్‌ధామ్ యాత్రపై కొన్ని రూమర్లు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. యాత్ర నిలిపివేయబడిందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. యాత్ర సాఫీగా, ప్రశాంతంగా కొనసాగుతోందని భక్తులకు భరోసా ఇచ్చారు. "చార్‌ధామ్ యాత్ర సజావుగా సాగుతోంది. ప్రజలు ఎలాంటి రూమర్లను నమ్మవద్దు. ఇప్పటివరకు దాదాపు 4 లక్షల మంది యాత్రలో పాల్గొన్నారు. కేదార్‌నాథ్ యాత్రకు కూడా అన్ని సదుపాయాలు కల్పించాం," అని సీఎం ధామి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన వెల్లడించారు. యాత్రకు సంబంధించిన ఇతర వివరాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 1364 లేదా 0135-1364ను సంప్రదించవచ్చని సీఎం ధామి సూచించారు. భక్తులు ఎలాంటి అనుమానాలున్నా ఈ నంబర్లకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా, కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటారు. ఈ యాత్రకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. ఈ నేపథ్యంలో, యాత్రకు సంబంధించిన సమాచారంపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందిస్తోంది. భక్తులు ఎలాంటి అపోహలకు గురికాకుండా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి

# సీఎం రేవంత్ దూరం..

హైదరాబాద్: భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్ ఇప్పుడు హైదరాబాద్‌లో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలపై పడింది.



గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాళ్టి నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా... ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున పోటీలకు తరలివచ్చిన అతిథులకు ఇవ్వాల్సిన డిన్నర్ పార్టీని కూడా క్యాన్సిల్ చేసుకున్నారు. ఇక, ఈ పోటీలు దేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. అయితే, భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయడం లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు అంటున్నాయి. అలాగే విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం కూడా ఈ పోటీలపై ఉండనుంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 120 దేశాల నుంచి వచ్చే పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు అనే వాదనలు వినిపిస్తున్నాయి.

# నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

మొదటి పేజి తరువాయి

వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. "జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022 జూన్20 ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచ్ లలో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే... శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం" అంటూ లోకేశ్ .

# వాయుసేన పిలిస్తే యుద్ధంలో పాల్గొంటా!

మొదటి పేజి తరువాయి



గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మతం అడిగి, ఐడీ కార్డులు చూసి మరీ కుటుంబసభ్యుల ముందే కాల్చి చంపడం అమానవీయ చర్య. ప్రపంచమంతా దీన్ని ముక్తకంఠంతో ఖండించింది. త్రివిధ దళాలు 'ఆపరేషన్ సిందూర్'తో తొమ్మిది ఉగ్రస్థావరాలపై దాడులు చేసి పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాయి. భారత రఫేల్ యుద్ధ విమానాన్ని కూల్చేశామని పాకిస్థాన్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్‌లోని పలు ప్రాంతాలపై పాకిస్థాన్ చేసిన దాడులను మన ఆర్మీ సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు మూడు డ్రోన్లను కూల్చివేసింది. వ్యక్తిగతంగా నేను యుద్ధం రావాలని కోరుకోవడం లేదు. అయితే ఉగ్రవాదులను మాత్రం అంతమొందించాల్సిందే. సాధారణ పౌరులకు నష్టం చేయొద్దు. నేను 20 ఏళ్ల వయసులోనే భారతదేశ రక్షణ విభాగంలో పని చేశాను' అని ఉత్తమ్ తెలిపారు.

హెలికాప్టర్‌లో షోకు కోసం తిరగడం లేదు

మంత్రులు హెలికాప్టర్‌లో తిరిగేది ప్రజల పనులు తొందరగా పూర్తి చేయడానికే తప్ప షోకు కోసం కాదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంత్రుల హెలికాప్టర్ పర్యటనల గురించి ప్రతిపక్ష పార్టీల ఆరోపణలపై ఆయన స్పందించారు. 'హెలికాప్టర్‌లో ప్రయాణిస్తే గంటకు 300 లీటర్ల ఇంధనం ఖర్చవుతుంది. తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా రూ.లక్ష నుంచి రూ.1.20 లక్షల వ్యయమవుతుంది. ఒక్కో కార్యక్రమానికి మేము ముగ్గురు లేదా నలుగురు మంత్రులం వెళ్తాం. అదే రోడ్డు మార్గంలో వెళితే.. పోలీసులు, అధికారులు, కాన్వాయి ఖర్చులన్నీ అంతకు మించి అవుతాయి. సమయం కూడా చాలా పడుతుంది. హెలికాప్టర్ గత ప్రభుత్వమే లీజుకు తీసుకుంది. మాకు అదనపు ఖర్చు కేవలం ఇంధనం మాత్రమే. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు రివ్యూకి వెళ్లి సగం రోజులో పూర్తి చేశా. రోడ్డు మార్గంలో వెళ్లి చేయాలంటే నాలుగు రోజులు పడుతుంది. ఇవన్నీ తెలుసుకోకుండా కడుపుమంటతో ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి' అని ఉత్తమ్ మండిపడ్డారు.

# మిట్టపల్లి బహిరంగ సభకు ఆశించిన స్థాయిలో హాజరవని ప్రజానీకం

ఖమ్మం, తల్లాడ, **(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధకుడు,పదేళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కెసిఆర్ తనయుడు,బిఆర్ఎస్ పార్టీ తరపున కెసిఆర్ తర్వాత ముఖ్యమంత్రి రేసులో ఉన్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరి విగ్రహావిష్కరణకు వస్తే మండల పార్టీ శ్రేణులు ఆశించిన స్థాయిలో ప్రజలను తీసుకురాలేకపోయారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అత్యంత రాజకీయ చైతన్యం కలిగిన సత్తుపల్లి నియోజకవర్గంలో రాజకీయ హేమహేమి నాయకులకు సైతం సాధ్యపడని హ్యాట్రిక్ కొట్టిన ఏకైక నాయకుడు సండ్ర వెంకట వీరయ్య. ఈ నియోజకవర్గంలో ప్రతి మారుమూల గ్రామంలో సైతం బి.ఆర్.ఎస్ పార్టీకి బలమైన నాయకత్వం ఉంది. ఇటువంటి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకుల్లో ఒకడైన కేటీఆర్ వస్తే ఆశించిన స్థాయిలో జన సమీకరణను తరలించడంలో పార్టీ శ్రేణులు విఫలమయ్యారని రాజకీయ మేధావులు చర్చించుకుంటున్నారు. తల్లాడ మండలంలో జరుగుతున్న రాయల విగ్రహావిష్కరణ, బహిరంగ సభ కార్యక్రమానికి సంబంధించి పూర్తి బాధ్యతలు కల్లూరు మండలానికి చెందిన యువ నాయకుడికి అప్పచెప్పటం,అతను కల్లూరు మండల ప్రజలను పోగేయడంపైనే దృష్టి పెట్టడం,కేటీఆర్ ప్రోగ్రామ్ సంబంధించి ప్రచారంలో సోషల్ మీడియా పైనే ఆధారపడటం వలనే మండల పార్టీ నాయకులు కేటీఆర్ రాకను గ్రౌండ్ లెవెల్ కి తీసుకెళ్లటంపై ఆసక్తి చూపలేదని, దీంతో మిట్టపల్లి సరిహద్దు గ్రామాల ప్రజలు శేషగిరి మీద ఉన్న అభిమానంతో హాజరయ్యారని విశ్లేషకులు భావిస్తున్నారు.ఫ్లెక్సీ ల ఏర్పాటు వద్ద నుంచి ఆద్యాంతం ఈ కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే రాయల శేషగిరి విగ్రహావిష్కరణ కార్యక్రమము లేదని కల్లూరు మండలానికి చెందిన నాయకుడి కార్యక్రమంలా మార్చి వేశారని శేషగిరి అభిమానులు ఒకింత అసహనానికి గురయ్యారు. ఈ సభలో నాయకుల హడావుడి తప్ప క్యాడర్ లో జోష్ నింపడం లో ఒకింత ఘోరంగా వైఫల్యం చెందారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కేవలం నియోజకవర్గ స్థాయి లో పార్టీ ఓటమి తర్వాత క్యాడర్ లో ఉత్సాహం నింపడంలో ఈ ప్రాంత మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఘోరంగా వైఫల్యం చెందారనే అనుమానం కలగమానదు.

రానున్న రోజుల్లో ఈ నియోజకవర్గం పునర్విభజన జరుగుతుంది అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అప్పుడు తనకు సీటు రాదు కాబట్టి ఎంతా చేసిన తనకు ప్రయోజనం ఏమిటి అనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది అని ఈ ప్రాంత బిఆర్ ఎస్ సీనియర్ నేత చెప్పడం కొసమెరుపు. ఇప్పటికైనా రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## ఐ టి డి పి అధ్యక్షునిగా షేక్. మీరావాలి



కారంపూడి: మే: 10**(నేటి శుభోదయ):** తెలుగుదేశం పార్టీ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు సూచనల మేరకు పార్టీ సంస్థ గత ఎన్నికలలో భాగంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి మండలంలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయంతో ఐ టి డి పి మండల అధ్యక్షునిగా షేక్ మీరావాలి ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మీరవలి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## సి ఎస్ పురం వైసిపి కార్యాలయంలో ఘనంగా జరిగిన దద్దాల జన్మదిన వేడుకలు

### కనిగిరి కి కాబోయే ఎమ్మెల్యే దద్దాల అంటూ నినాదాలు చేసిన వైసీపీ శ్రేణులు



నేటి శుభోదయ(ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/సి ఎస్ పురం): కనిగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలు సి ఎస్ పురం






మండలవైసిపికార్యాలయంలోవైసిపి నాయకులు ,కార్యకర్తలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో భవిష్యత్తు ఎన్నికల్లో కనిగిరి నుంచి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ భారీ విజయం సాధించడం ఖాయమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మితికేల గురవయ్య, భువనగిరి వెంకటయ్య, మన్నేపల్లి వెంకట రవి, మన్నేపల్లి పెద్దన్న, డాక్టర్ షేక్ గౌస్, బత్తుల దేవరాజు జోసఫ్, బండి పద్మనాభం, బోయిన కొండయ్య, సంగిశెట్టి వాసు, మన్నేపల్లి శ్రీను, అన్ని బోయిన గురవరాజా పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## చెన్నై నగరంలో ఘనంగా జరిగిన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /చెన్నై): చెన్నై మెట్రో నగరంలో ఘనంగా జరిగిన కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలు. ఈ సందర్భంగా షోలింగ్ నెల్లూరులోని ఫాతిమా వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. దద్దాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో దర్శకుంట పేట పంచాయతీ కి చెందిన మితికేల వరుణ్ కుమార్, కంభంపాడు గ్రామానికి చెందిన మర్రి రమేష్ బాబు, ముళ్ళపాడు గ్రామానికి చెందిన పులి రామచంద్రారెడ్డి, రేగి చెట్లపల్లి గ్రామానికి చెందిన సాగర్ రెడ్డి తదితరులు పాల్గొని దద్దాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, వేడుకలను ఘనంగా నిర్వహించారు



## మూడు రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

### మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, **(నేటి శుభోదయ):** మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు





సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు. రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు, మల్లెపల్లికు చేరుకుంటున్నాయని అన్నారు. మూడు రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కొత్త పనులను చేపట్టి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తున్నట్లు, రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, డిఇ ఝాన్సీ, ఏడిఏ వెంకటేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి గ్రామంలో ఎంఎస్ఎంఈ (ఎమ్మెస్ ఎమ్మి ) పార్క్‌ను శంకుస్థాపన చేసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



**(నేటి శుభోదయ):** ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీజీవి ఆంజనేయులు జిడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ కొంజేటి నాగ శ్రీను రాయల్ ఈ పార్క్ ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన అన్నారు. ఈ పార్క్ ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మరియు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






# కర్ణాటక రాష్ట్రంలో సత్తా చాటిన తెలంగాణ బిడ్డ

## హోమియోపతిక్ మెడిసిన్ లో గోల్డ్ మెడల్ సాధించిన ఖమ్మం నగరానికి చెందిన తుమ్మలపల్లి చరిత

ఖమ్మం,**(నేటి శుభోదయ):** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, కర్ణాటక పరిధిలో బెల్గాం నగరంలో గల ఏ.ఎం. షేక్



హోమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ అండ్ పీజీ పరిశోధన సెంటర్, లో బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ (బి.హెచ్.ఎం.ఎస్.) అండర్ గ్రాడ్యుయేషన్ లో అత్యధిక మార్కులు సాధించి నెంబర్ వన్ ర్యాంకును ఖమ్మం నగరానికి చెందిన తుమ్మలపల్లి చరిత సాధించారు. హోమియోపతిక్ మెడిసిన్ లో టాపర్ గా నిలిచినందుకుగాను గోల్డ్ మెడల్ తో పాటు, ప్రతిష్టాత్మక డాక్టర్ బత్రాస్ స్కాలర్షిప్ కి ఎంపికైంది. ఈ సందర్భంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ హోమియోపతి డీన్ డాక్టర్ సహిదా ఎ. శిరసాంగి చేతుల మీదుగా డిగ్రీ పట్టాను, గోల్డ్ మెడల్ ను చరిత అందుకున్నారు. తుమ్మలపల్లి



చరిత దివంగత తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు స్వర్గీయ తుమ్మలపల్లి రామారావు చిన్న కూతురు. ఈమె 2019 సంవత్సరంలో జాతీయస్థాయిలో నీట్ ఎగ్జాం లో ర్యాంక్ సాధించి, కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో బి.హెచ్.ఎం.ఎస్. కోర్సులో జాయిన్ అయింది. తుమ్మలపల్లి చరిత బెల్గాంలో అడ్మిషన్ తీసుకున్న కొద్ది నెలలకే తండ్రి రామారావు అకస్మాత్తుగా మరణించారు. తండ్రి లేని బాధ నుంచి కోలుకొని, తండ్రికిచ్చిన మాటను నిలుపుకొనుటకుగాను మనోధైర్యంతో చదివి అండర్ గ్రాడ్యుయేషన్ నాలుగు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం మొదటి ర్యాంకు సాధించింది. కాలేజీ చరిత్రలోనే మొదటిసారిగా కర్ణాటక రాష్ట్రం వారు కాకుండా వేరే రాష్ట్రం వాళ్లు మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించటం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా తుమ్మలపల్లి చరిత మాట్లాడుతూ మేము ఇద్దరం ఆడపిల్లలం అయినా కూడా నా తల్లి,తండ్రి చదువులో మమ్మల్ని బాగా ప్రోత్సహించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అండర్ గ్రాడ్యుయేషన్ లో మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించానని, పీజీ పూర్తి చేసి, నా తండ్రి కోరుకున్న విధంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మొదటి ర్యాంకు తో గోల్డ్ మెడల్ సాధించిన తుమ్మలపల్లి చరితను కాలేజీ యాజమాన్యం ప్రత్యేకంగా సత్కరించింది. ఈ కాన్వకేషన్ కార్యక్రమంలో తల్లి విజయలక్ష్మి తో పాటు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






# గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేద్దాం

## బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్ పిలుపు.

కేశంపేట ప్రతినిధి( నేటి శుభోదయ): పదవులు,అధికారం కోసం ఎప్పుడు బీజేపీ పాకులడదని,కేవలం పార్టీ సిద్ధాంతాలు,దేశం భద్రత,ప్రజల బాధ్యత కోసమే పని చేస్తుందని అన్నారు బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్. శనివారం మండల





కేంద్రంలో బీజేవైఎం మండల కార్యవర్గ కమిటీ ఎన్నుకోవడానికి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ హాజరయ్యారు.బీజేపీ మండల అధ్యక్షురాలు రోల్ల రాధిక గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. క్రమశిక్షణకు మారు పేరు గా బీజేపీ పార్టీ పనిచేస్తుందని అన్నారు.గ్రామీణ స్థాయిలో బూత్ స్థాయి నుండి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టాలని సూచించారు.గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేద్దాం అంటూ పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీకి వ్యక్తుల కంటే పార్టీ ఆదర్శాలు,సిద్ధాంతాలే ముఖ్యమన్నారు.ఎవరు కూడా వ్యక్తుల కోసం కాకుండా దేశం సమగ్రత,ప్రజల బాధ్యత,భద్రత కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ కుమ్మరి మహేష్, మాజీ మండల అధ్యక్షులు రొల్ల రఘురాం గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు సిలివేరు లింగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు లేకపోతుల మధుసూదన్ గౌడ్, జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు కానం ఉదయ్ గౌడ్, జిల్లా బిజెవైయం ప్రతినిధి శివాజీ, మండల బీజేవైఎం అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు లెంకపోతుల విట్టల్, తట్టేపల్లి నర్సింలు, కంచుకోట నర్సింలు, మున్నూరు యుగంధర్, పద్మ క్రిష్ణయ్య,నరేందర్ రెడ్డి, చౌడం శ్రీనివాస్, గోగికర్ నర్సింగ్, కల్వకోల్ తిరుపతి,రావుల రాకేష్, సాయి రామ్,దనగాళ్ళ మహేష్,వంకడ్వత్ రాజు నాయక్, పల్లె అశోక్, కానుగుల మహేష్ కొకుంట్ల శేఖర్ రెడ్డి, వాడాలా శ్రీకాంత్ రెడ్డి, దన్నేడి కుమార్, అనుమోని పరేషా, సామ శంకర్ రెడ్డి, వెంకటేశ్వర్ జి, రోల్లు రమేష్, పగిడిపాల కోటి,కుక్కల సురేష్, సురమోని పర్వతాలు, లెంక పోతుల ప్రకాష్ గౌడ్,దిద్దెల పోచాలు, డిల్లీ నాగేష్, కొక్కళ్ళ కుమార్ గుప్తా, మొగుళ్ళ అశోక్, పోతర్ల రవీంద్ర, షాపురం శ్రీకాంత్, కసోజు వినయ్,సుదర్శన్, లాలమోని యాదగిరి, పిప్పళ్ల నరేందర్, అశోక్ రెడ్డి, దొబ్బల శ్రీనివాస్, రాఘవేంద్ర చారి, తిరుమణి శివ, జెట్టూరి గోపాల్రెడ్డి,జెట్టూరి జైపాల్ రెడ్డి, పులి శ్రీకాంత్,కందూరు యాదగిరి, సాటు శ్రీకాంత్,జివి శర్మ, ఉద్యాల శ్రీశైలం, ప్రశాంత్ యాదవ్, తట్టే పల్లి శాంభవి, దానగాళ్ళ సరితలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదెలు మృతి



ఏన్కూరు,**(నేటి శుభోదయ):** విద్యుదాఘాతంతో పాడి గేదెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తూతక లింగన్నపేట గ్రామ సమీపంలోని పొలాల్లో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన చింతన బోయిన నరసింహారావు, చింతనబోయిన రామదాసు కు చెందిన రెండు పాడి గేదెలను గురువారం ఉదయం మేత కోసం సమీపంలోని పొలాల వైపు తోలారు. దీంతో అవి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం వారిరువురూ వెతుక్కుంటూ పొలాల వైపు వెళ్ళగా గ్రామ సమీపంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన పంతగాని జానకి రాములు పొలంలో విద్యుత్తు తీగలు తగిలి రెండు గేదెలు మృతి చెందినట్లు గుర్తించారు. గురువారం సాయంత్రం మండలంలో గాలి దుమారంతో భారీ వర్షం కురిసింది దీంతో కేసు పల్లి ఫీడర్ కు చెందిన త్రీఫేస్ విద్యుత్తు స్తంభాలు రెండు పొలంలో పడిపోయి ఉన్నాయి. ఈ క్రమంలో గేదలు అటువైపు మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. పాడి గేదెలు కావడంతో రెండు గేదలు సుమారు రెండు లక్షల విలువ చేసినట్టుగా గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలానికి పశు వైద్యాధికారి సుబ్బారావు వెళ్లి పరిశీలించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## మేడారం టీవీ లైవ్ కార్యాలయం ప్రారంభం




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :**(నేటి శుభోదయ):** మేడారం న్యూస్ ఏజెన్సీస్,మేడారం టీవీ లైవ్ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు, సామాజిక కార్యకర్త, రాజకీయ విశ్లేషకులు, భీమనాధుని సత్యనారాయణ మేడారం న్యూస్ ఏజెన్సీ మేడారం టీవీ లైవ్ కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..మేడారం టీవీ లైవ్ కార్యాలయం భూపాలపల్లి జిల్లాలో ప్రారంభించడం గొప్ప విషయం అంటూ.. మరింతగా సమాచారాన్ని ప్రజల దృష్టికి తీసుకుపోవడం బాధితులకు అండగా నిలవడం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సి.ఆర్ నగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమని, దీంతో రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారానికి ఒక వేదిక ఏర్పాటు అయిందని సీనియర్ జర్నలిస్టు పర్కాల సమ్మయ్య గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎన్నో సమస్యలు తాండవిస్తున్నాయని, అలాంటివారు నిత్యం ఉదయం మేడారం టీవీ లైవ్ లో వస్తుంది కనుక ఈ లైవ్ కార్యక్రమంలో వారి సమస్యలు చెప్పుకోగలరని, ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని భీమనాధుని సత్యనారాయణ ప్రజలకు సూచించారు... మేడారం టీవీ సమ్మయ్య గౌడ్ నెంబర్, 83320 22212.. 99487011 09. వాట్సాప్ నెంబర్. 8106006300: 938114244.

## ఈ ఏడాది ముందుగానే నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్, నేటి శుభోదయ ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ) ::: ఈ ఏడాది దేశంలోకి నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించనున్నాయని భారత వాతావరణశాఖ తెలిపింది. ఈ నెల 13న రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా నికోబార్ దీవుల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నదని ప్రకటించింది. సాధారణంగా జూన్ 1 నాటికి కేరళ మీదుగా ఉత్తరం వైపునకు వెళ్లి, జూలై 15 నాటికి దేశమంతా విస్తరిస్తాయని, అయితే ఈ ఏడాది ఊహించిన దానికంటే ముందుగానే జూన్ 1 నాటికి కేరళ తీరానికి, జూలై 11నాటికి దేశమంతా విస్తరించే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఐఎండీ అంచనా మేరకు మే 25 నాటికి రుతుపవనాలు కేరళ తీరానికి చేరుకుంటాయని అంచనా వేసింది.

## టిడిపి నేత సయ్యద్ జబీన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



గుడివాడ, మే 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు సయ్యద్ జబిన్ అన్నారు. శనివారం వలివర్తిపాడు రోడ్డులో ని సయ్యద్ హన్ను స్వగృహంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు.



శిబిరంలో పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొని చికిత్సలు చేయించుకున్నారు. లయన్స్ మల్టీ సర్వీస్ సెంటర్ నిపుణులు కంప్యూటర్ సహకారంతో నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద ఈ సందర్భంగా జబీన్ మీడియాతో మాట్లాడుతూ నేడు శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా చేస్తామని తెలిపారు.అనేకమందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్ఫూర్తితో తన శక్తి మేరకు మంచి చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా జబీన్ అన్నారు. రారున్న రోజుల్లో 11వ వార్డు ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యద్ హన్ను,షేక్ కరీముల్లా, పట్టపు చిన్నా, రబ్బానీ, కరిముల్ల, అబ్దుల్ షరీఫ్, మల్లికా బేగం, సయ్యద్ మోబీన్, ఛాను, రుహుల్ల, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మావోల వేటకు విరామం - బార్డర్‌కు బలగాలు



ఖమ్మం, చింతూరు,(నేటి శుభోదయ): మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్ పడింది. ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు రేపు (ఆదివారం) ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి. అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### మంచిర్యాల కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ గుండ సంధ్య



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:(నేటి శుభోదయ): కరీంనగర్ మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ గుండ సంధ్య ఆధ్వర్యంలో గ్రామ స్వరాజ్య సంస్థ నిర్వహించే కార్యక్రమంలో కరీంనగర్ పట్టణంలో పదిమంది మహిళా ట్రేడర్స్ ని మరియు మంచిర్యాల జిల్లాలో పదిమంది మహిళ ట్రేడర్స్ ని నియమించి ఒక్కొక్క సెంటర్లో ఒక్కొక్కరికి 30 మంది మహిళలకు సబ్సిడీతో కుట్టు మిషన్ ఇవ్వడమే కాకుండా కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ గుండా సంధ్య మాట్లాడుతూ మహిళలు ఉత్సాహంగా ముందుకు వచ్చి కుట్టు మిషన్ నేర్చుకోవాలి అనుకుంటే 30 మంది మహిళలకు ఒక ట్రేడర్ను నియమించి వారికి శిక్షణతో పాటు సబ్సిడీపై కుట్టుమిషన్ అందించడం జరుగుతుందని అలాగే కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలకు ట్రేడర్స్ గా ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు.గ్రామాలలో పట్టణాలలో నివసించే మహిళలు తమ కాళ్ళ మీద తాను నిలబడుతూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండడానికి మహిళలు ముందుకు రావాలని. ముందుకు వచ్చిన ప్రతి మహిళకు ఆర్థికంగా ఎదగడానికి తన పూర్తి సహాయం చేస్తానని ప్రకటనలో తెలిపారు.

## విదేశీ విద్యపై అవగాహన సదస్సు : పిఆర్ టి యు టిఎస్




ఖమ్మం,(నేటి శుభోదయ): విదేశీ విద్యపై ఖమ్మం జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ను పిఆర్టియు జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. సుమారుగా 30 దేశాలలో విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, వివిధ దేశాల యూనివర్సిటీస్ ల లో అడ్మిషన్ , స్కాలర్షిప్, పొందే విధానం, అర్హతలు తదితర విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. విదేశాలలో విద్యావకాశాలు ఎలా ఉన్నాయి, వీసా ప్రాసెస్, బ్యాంక్ లోన్ ప్రాసెస్, వివిధ రకాల వీసాలు,అడ్మిషన్ పొందే విధానం తదితర విషయాలు పై విద్యార్థులకు, తల్లి తండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఢిల్లీ కెఇఎన్, హైదరాబాద్ రాజా అబ్రోడ్





కన్సల్టెంట్స్ వారి సౌజన్యం తో ఎల్ సి డి ప్రొజెక్టర్ ద్వారా సమగ్రంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాజ్ ఏబ్రాడ్ స్టడీ కన్సల్టెన్సీ అధినేత రాజు చెన్న, ఆర్ రవి వారి కన్సల్టెన్సీ సేవలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) , ప్రధాన కార్యదర్శి రంగారావు , విజయ అమృత్ కుమార్, రాయల్ నరసింహారావు, కట్ల శేఖర్ రావు, జి. సుజాత,గుడిపూడి శ్రీవాణి, రమేష్, గోపాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి,సాదు లక్ష్మణరావు, సీతారామయ్య, పి కొండలరావు, కొంగర పురుషోత్తం, సాంబశివరావు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వీర సైనికుడికి నివాళులు

### భారత జవాన్ల కు ఉపాధి హామీ కూలీల మద్దతు



ఏన్కూరు,(నేటి శుభోదయ): భారత్-పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన తెలుగు తేజం భారత సైనికుడు మురళి నాయక్ మృతికి సంతాపంగా ఏన్కూరు మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు. భారత జవాన్ మురళి నాయక్ మృతి పట్ల రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉపాధి హామీ కూలీలు భారత సైనికులకు పూర్తి మద్దతు తెలుపుతూ "భారత్ మాతాకీ జై, జై జవాన్ "అంటూ నినాదాలు చేసి తమ మద్దతును భారత ప్రభుత్వానికి, భారత సైనికులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ , లింగన్నపేట గ్రామ పెద్దలు ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు కాలువ వద్ద ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, లారీ ఢీ..



విజయవాడ, మే 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కంకిపాడు - గన్నవరం రోడ్డులో ఆర్టీసీ బస్సు లారీ దీకొన్న సంఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ నారాయణకు గాయాలయ్యాయి. డంపింగ్ యార్డ్ కి నిప్పు పెట్టడం వల్ల వచ్చిన పొగ కారణంగా ఎదురుగా వస్తున్న వాహనం కనపడకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. అధికంగా వచ్చిన పొగ రోడ్డును కమ్మేయ్యడంతో దారి కనిపించక ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్టీసీ అధికారులు, కంకిపాడు పోలీస్ సిబ్బంది చేరుకుని ప్రమాద విషయాలు తెలుసుకున్నారు. రెండు వాహనాలు రోడ్డు మధ్యలో ఉండటంతో ట్రాఫిక్ కు అంతరాయం. కలిగింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ ను ఆసుపత్రికి తరలించారు.

## క్రీడా శిక్షణా శిభిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



విజయవాడ,మే 10 (అజయ్ నారగాని - నేటి శుభోదయ): క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



కోరారు. శనివారం చైతన్య స్కూల్ ఆవరణలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడ ల్లోనూ రాణించాలన్నారు. ఈ



క్యాంపు ద్వారా విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను మెరుగుపరుచుకోవచ్చు అని అన్నారు. క్రీడలపట్ల ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థి, యువకుడు, యువతీ ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని అన్నారు. ఇటువంటి ఉచిత కబడ్డీ కోచింగ్ క్యాంపు నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ పార్టీ అధ్యక్షుడు రాజా, కబాడీ కోచ్ శ్యామ్, కర్రసాము కోచ్ నరేష్, మహిళల కోచ్ రమ్య, అసిస్టెంట్ బ్యాడ్మింటన్ కోచ్ జీవన్, గాలం శ్రీను, బాల, కోటి,బుజ్జి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్లకు ఘన నివాళులు

### ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### భారత్ పాకిస్థాన్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్లకు పార్టీలకతీతంగా ఘన నివాళులు



కడ్తాల్(నేటి శుభోదయ): భారత్ పాకిస్థాన్ యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు కడ్తాల్ మండల కేంద్రంలో ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.జాతీయ జెండాలతో పార్టీలకు అతీతంగా భారీ ర్యాలీ నిర్వహించి సైనికులకు తాము ఉన్నామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ పాకిస్తాన్ పై వీరుచుకు పడ్డారు.దేశంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో సరైన బుద్ధి చెబుతుందని అన్నారు. పాకిస్తాన్ లో టెర్రరిస్ట్ లు చనిపోతే పాకిస్తాన్ ప్రభుత్వం వాళ్ల సైన్యం ఉగ్రవాదులకు లాంచనప్రాయంగా అంత్యక్రియలు నిర్వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు.యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల కంటే టెర్రరిస్టులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.ఇప్పటికైనా పాకిస్తాన్ క్షమాపణ చెప్పి వెనకడుగు వేయకపోతే భారత్ చేతిలో కుక్కచావు చావడం ఖాయమన్నారు. పాకిస్తాన్ ని మట్టిలో కల్పించడానికి భారతదేశ సైనికులు అవసరం లేదని కేవలం భారతదేశంలో ఉన్న మహిళలే చాలని అన్నారు.భారత మహిళలు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే పేరే ఉండదని తెలిపారు.భారతదేశం ఎవరి జోలికి వెళ్ళదని తన జోలికి ఎవ్వరు వచ్చిన వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు.యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్,సచిన్ యాదవుల మరణం వృధా కానివ్వమనీ దానికి ప్రతి కారం కచ్చితంగా భారత సైన్యం తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్,లోకేష్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్,రాందాస్ నాయక్,పాండు నాయక్,మన్యా నాయక్,రెడ్డి నాయక్,రవీందర్ రెడ్డి,రామచంద్రయ్య,భగీరథ,జైపాల్ నాయక్,కళ్యాణ్ నాయక్,రమేష్ నాయక్,సరియా నాయక్,శీను నాయక్,శివరాం,శ్రీకాంత్,శ్రీను,అంజి,సోమ్లా,కుమార్, సక్రు,శ్రీకాంత్ నాయక్,రాజు,బిచ్చ,మధు,సురేష్, సతీష్,శ్యామ్ శంకర్,రవి నాయక్,మహేష్,వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందరివాడు మన అంజన్న

### మాజీ ఎమ్మెల్యేను కొండారెడ్డిపల్లి సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): గెలుపు ఓటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల మధ్య ఉండే అంజయ్య యాదవ్ లాంటి నాయకుడు దొరకడం మన షాద్నగర్ నియోజకవర్గం ప్రజల అదృష్టమని కేశంపేట బీఆర్ ఎస్ పార్టీ నాయకులు అన్నారు.షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారు మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు, కొండారెడ్డిపల్లి నాయకులు జగన్మోహన్ రెడ్డి,యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, యాదగిరి, దశరత్, నరేష్, శివ ,శ్రీశైలం ,అసిఫ్ , కుమార్ , రమేష్ , లింగం ,గోపాల్ నాయక్ , భీం రాజ్ , శివ కుమార్ , శ్రీకాంత్ ,సురేష్ , మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు

## సైనికులకు దైవ బలం తోడవ్వాలని షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో జనసేన పూజలు నిర్వహించాలి

### ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్



విజయవాడ, మే 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): సైన్యానికి సూర్య శక్తినివ్వాలని ప్రార్థిస్తూ అరసవల్లిలో పూజలు,ఆదిపరాశక్తి ఆశీస్సులు కోరుతూ ఇంద్రకీలాద్రిపై అర్చనలు, ఎమ్మెల్యేలు, నాయకులు, జనసేన శ్రేణులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్ మీద చేస్తున్న ధర్మ యుద్ధానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమనీ, శత్రు మూకలపై పోరాడుతున్న సైన్యానికి, దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి దైవ బలం, ఆశీస్సులు ఉండేలా భగవంతుణ్ణి ప్రార్థించాలని జనసేన పార్టీ అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. శత్రు సేనలను కట్టడి చేసి, దేశాన్ని కాపాడే గొప్ప శక్తిసామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయని, వారి కోసం దేశమంతా ప్రార్థించే సమయమిది అన్నారు. జనసేన పార్టీ పక్షాన మంగళవారం ఉదయం షష్ట షణ్ముఖ క్షేత్రాలైన తిరుత్తణి, తిరుచెందూరు, పళని, తిరుపరంకుంద్రమ్, స్వామిమలై, పలముదిరచోళై క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేయించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రతి క్షేత్రానికి ఒక శాసన సభ్యుడు, జన సైనికులను పంపించి పూజలు చేయిస్తారు. అదే విధంగా కర్ణాటకలోని కుక్కే, ఘాటీ సుబ్రహ్మణ్య క్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ లోని మోపిదేవి, బిక్కవోలులోని సుబ్రహ్మణ్య ఆలయాలు, ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయం, పిఠాపురం శ్రీ పురూహూతిక దేవి ఆలయాల్లో పూజలు చేయించాలని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ ఆదివారం శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో సైన్యానికి సూర్య శక్తి తోడుండేలా పూజలు చేయిస్తారు. వీటితోపాటు రాష్ట్రంలోని వివిధ క్షేత్రాల్లోనూ సైన్యం కోసం, యుద్ధ ప్రభావం ఉన్న జమ్ము, కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హరియాణ రాష్ట్రాల ప్రజల క్షేమాన్ని కోరుతూ పూజలు చేపడతారు. క్రైస్తవ ధర్మాన్ని విశ్వసించేవారు చర్చిల్లో, ఇస్లాం ధర్మాన్ని ఆచరించేవారు మసీదుల్లో ప్రార్థనలు చేపట్టాలని సూచించారు.

## శ్రీయాస్ బ్యూటీ అకాడమీలో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షాప్



శంకర్‌పల్లి: మే 10: (నేటి శుభోదయ): ఈనెల 12, 13, 14 తేదీలలో శ్రీయాస్ బ్యూటీ అకాడమీ, బోయిన్‌పల్లి బ్రాంచ్ లో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షాప్ కార్యక్రమం ఉంటుందని అకాడమీ సీఈఓ శ్రీలత గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలత గౌడ్ మాట్లాడుతూ సమయం ఉదయం గం. 11 నుంచి మధ్యాహ్నం గం. 2 వరకు వర్క్ షాప్ ఉంటుందని, ట్రైనింగ్ తీసుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు 3 నెలల ఇంటర్న్‌షిప్ మణికొండ, సుచిత్రా, కొంపల్లి, బోయిన్‌పల్లి బ్రాంచ్‌లలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. చివరి నమోదు మే 11 వ తేదీ వరకు అని తెలియజేశారు. స్థలాలు పరిమితంగా ఉన్నాయని, ఇప్పుడే రిజిస్టర్ చేసుకోండని శ్రీలత గౌడ్ పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ ను (9989610703) సంప్రదించాలని కోరారు.

## డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ షేక్ గౌస్



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సి ఎస్ పురం మండలం డిజి పేట గ్రామానికి చెందిన రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ యువకుడు విద్యావంతుడు కనిగిరి నియోజకవర్గం పై పూర్తి అవగాహన కలిగిన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ భవిష్యత్తులో కనిగిరి ఎమ్మెల్యే కావడం ఖాయమని అన్నారు

## గంగసాని ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఇంచార్జి దద్దాల జన్మదిన వేడుకలు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా పామూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, మరియు స్థానిక వైసిపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తు



ఎన్నికల్లో కనిగిరి నుంచి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ భారీ విజయం సాధించడం ఖాయమని వారన్నారు ఈ వేడుకల్లో గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ బాష,జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, చెనికల శ్రీనివాసులు,పోలినేని శ్రీనివాసులు,షేక్ గయాజ్,మెడబలిమి గురవయ్య, తాతపూడి రాము, బారా షరీఫ్, నాయబ్ రసూల్,తుపాకుల ఆంజనేయులు రెడ్డి, పాలేటి ప్రేము కుమార్,బద్రి స్వామి రంగారెడ్డి, థమ్సప్ మహబూబ్ బాష, మిరియం రామారావు, మిరియం పరమేశ్వరరావు,గడ్డం వెంకటనారాయణ రెడ్డి, షేక్ ఖాజావలి,షేక్ రసూల్, రేగలగడ్డ నాగరాజు,మితికాల బాలకృష్ణ,బోసు, షేక్ కాలేషా, వై. రామిరెడ్డి, కందుల శివరామిరెడ్డి, కరణం వెంకట్రావు, తాళ్ల నాగేశ్వరరెడ్డి, ఉడుముల ఆదినారాయణ రెడ్డి, బూసి వెంకటేశ్వరరెడ్డి,కసిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మూలే కోటిరెడ్డి, పోలు మోహన్ రెడ్డి, జక్కు సుబ్బారెడ్డి, మన్నెపల్లి ప్రతాప్, గురు భాస్కర్, కృష్ణారెడ్డి, సైకం సుబ్బారెడ్డి, కందుల సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, ఆవుల రామకృష్ణ, కోటపాటి రమణారెడ్డి, బడాభాగ్ని రాజు,షేక్ నాగూర్ బాష, కేశనపల్లి అరుణ్, కేశనపల్లి చిట్టిబాబు, అంచూరి సత్యంరెడ్డి,జొన్నలగడ్డ ప్రహల్లాదు, షేక్ రసూల్ ఖాన్,భవాని వెంకటేశ్వర్లు, పోలీనేని చిన్న శ్రీను,గాలంకి బాలకేశవులు,షేక్ రసూల్,షేక్ మహమ్మద్,కోటపాటి మాలకొండయ్య,మాటూరి



కిషోర్,చింతలపూడి మల్లికార్జున రెడ్డి,షేక్ షరీఫ్,నితీష్ కుమార్ యాదవ్,నమ్మయ్య,చెన్నూబోయిన శ్రీనివాసులు,డేగ వినోద్ కుమార్,పోలేపల్లి సిద్దయ్య,పిరికిటి వెంకటనారాయణ,కోడూరి లక్ష్మీ నారాయణ, గుడిమెట్ల వేణు,సూరిపోగు మాల్యాద్రి,కె మాధవరావు,పేరం కొండారెడ్డి, నీరుకట్టు శ్రీనివాసులు,షేక్ మస్తాన్ వలి,షేక్ ఖాజా నాయబ్ రసూల్,జక్కు శ్రీనివాసుల రెడ్డి,బోయల్ల మహేష్,బోయల్ల తిరుపతి రెడ్డి,బోయల్ల మాధవరెడ్డి,చింతం బాలిరెడ్డి,సుత్తినేని రమణయ్య, టి వెంకటేశ్వర్లు, జాజెం శ్రీరాములు, కాకు గంగయ్య, గోసు శ్రీనివాసులు, మల్లే అంకబాబు, మోరబోయిన రాధాకృష్ణ, పందిటి గురవయ్య, పిన్నేబోయిన శ్రీరాములు, బండారి కిరణ్, కాటం వెంకటేశ్వరరెడ్డి, వేముల మధు, కె నాగేశ్వరరెడ్డి,సిహెచ్ నరేష్, టి నాగేశ్వరరెడ్డి, పి రఫీ, పోలిబోయిన నరసింహారావు, తాతపూడి రోశయ్య, తాతపూడి నరసయ్య, జి మహేష్, పి మహేష్, వై మల్లికార్జున, షేక్ షబ్బీర్, అట్లూరి యాకోబుతదితరులు పాల్గొన్నారు

# దొరల పాలన కోసం దోపిడీదారులు ఏకమవుతున్నారు, తస్మాత్ జాగ్రత్త

- కెసిఆర్ నువ్వు, నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయం
- రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా?
- అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సభలు పెట్టి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు
- పదేళ్లు పాలించిన వారు ప్రజల శక్తిని జలగల్లా పీల్చి పిప్పి చేశారు
- కెసిఆర్ ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకాన్ని మేము ఆపలేదు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వద్దని కేసీఆర్ అంటున్నాడు
- మీ పదేళ్ల పాలనలో గిరిజన మహిళా రైతులను చెట్టుకు కట్టేసి కొట్టారు
- రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నాం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు









ఖమ్మం, అశ్వారావుపేట, నేటి శుభోదయ ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్) ::: దొరల పాలన కోసం ప్రజా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు దోపిడీదారులు ఏకమవుతున్నారు తస్మాత్ జాగ్రత్త అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దోపిడీదారుల మాటలు నమ్మకండి వారిని దూరంగా ఉంచి ఇందిరమ్మ పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేసుకుందామని డిప్యూటీ సీఎం అన్నారు. కెసిఆర్ నువ్వు నీ కుటుంబం నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయం, రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ఏడాదిన్నరగా ఫామ్ హౌస్ లో పడుకొని అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సభలు పెట్టి టిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. పదేళ్లపాటు పాలించిన వారు ప్రజల శక్తిని జలగల్లా పీల్చి పీల్చి పిప్పి చేశారని, ఆ పాలన నుంచి విముక్తి కోసమే రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని వారి చేతికి అప్పగిస్తే 7 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు అన్నారు. పదేళ్ల కాలంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు, ఏ ఒక్క దళితునికి మూడెకరాల భూమి పంపిణీ చేయలేదు, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదు, ప్రతి మండలంలో కేజీ టు పీజీ పాఠశాలలో నెలకొల్పుతామన్నారు దాన్ని పక్కన పడేశారు. రూ 7 లక్షల కోట్ల అప్పుచేసి ఒక పెద్ద పరిశ్రమ, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ వంటి ఒక భారీ నీటి ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదు అన్నారు. వద్దు బాబు అని అంతా చెప్పినా వినకుండా లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కూలిపోయింది అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. రాష్ట్ర సొమ్ము కాజేసి దివాలా తీయించి బ్యాంకులకు రాష్ట్రాన్ని కుదరపెట్టి తగుదునమ్మ అంటూ కేసిఆర్ కుటుంబం మాట్లాడుతుందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం కేసిఆర్ ఇది కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించ లేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. కెసిఆర్ కు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. 10 సంవత్సరాలు పాటు పాలించిన కేసీఆర్ నిరుద్యోగ యువత గురించి ఎందుకు ఆలోచించలేదు అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి వంటి ఏ పథకాన్ని ఆపలేదు రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. లక్ష రుణమాఫీనీ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు చేయలేకపోయింది అదే ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. రూ 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం కేసిఆర్ ఇది కనబడడం లేదా అన్నారు. అటవీ హక్కుల చట్టం కింద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వెళితే.. మహిళలని చూడకుండా గత పది సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం చెట్టుకు కట్టేసి కొట్టింది అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. కెసిఆర్ నీలాగా ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి దోపిడీ చేయడానికి అధికారంలోకి రాలేదని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరామా ప్రభుత్వం కల్పించింది, అయితే మహిళలు తిరగొద్దు ఉచిత బస్సు ప్రయాణం బాగాలేదని సీఎం కేసీఆర్ అంటున్నారని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. కెసిఆర్ 10 ఏళ్లపాటు నీటిపారుదల ప్రాజెక్టులను గాలికి వదిలేస్తే మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. ప్రతి మహిళా ఆత్మగౌరవంతో బ్రతికేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక వద్దగా ముందుకు వెళుతుంది అందులో భాగంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయబోతున్నాం అన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాల మహిళలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.

## లక్ష్మి గూడా చెరువుల పరిరక్షణ సమితి కి 15 వసంతాలు పూర్తి

- ప్రజలు, అధికారులకు శుభాకాంక్షలు.








రాజేంద్రనగర్ ప్రతినిధి.మే10(నేటి శుభోదయ): లక్ష్మీగూడ చెరువుల పరిరక్షణ సమితి ఏర్పాటై నేటికీ తన 15వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలకు, అధికారులకు మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఆడికే మహేందర్ హర్షం వ్యక్తం తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ప్రజల అభీష్టం మేరకు పర్యావరణ పరిరక్షణ, చెరువుల రక్షణ మరియు ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం తమ కమిటీ అవిరళంగా కృషి చేస్తోందని అధ్యక్షులు ఆడికే మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం చెరువులు మరియు ప్రభుత్వ భూములను కాపాడుతూ, రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, చెరువుల కబ్జాల నుండి మరియు ప్రభుత్వ భూములను ఆక్రమణదారుల నుండి కాపాడుతున్నామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరితహారం వంటి ప్రభుత్వ కార్యక్రమాల లో చెక్కు తెగని పాల్గొంటున్నామని ఆయన వెల్లడించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించామని శ్రీ మహేందర్ తెలిపారు. ప్రజల సహకారంతో ముందు ముందు మరిన్ని పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పతనంలో లక్ష్మి కూడా చెరువుల పరిరక్షణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని తామై అంత్యక్రియలు నిర్వహించిన యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి మే 10 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని కొండ కింద వీధిలో నివసిస్తున్న చింతా లక్ష్మీదేవి అనే మహిళ అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందడం జరిగింది. మృతురాలికి కొడుకు ఉన్న అందుబాటులో లేకపోవడంతో ఆమె కూతుర్లు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని అంత్యక్రియలు చేయడానికి సహాయం కోరడం జరిగింది. ఏ సమయంలోనైనా అంత్యక్రియల కార్యక్రమంలో ఆపద అని పిలవగానే వెంటనే వెళ్లి అంత్యక్రియల కార్యక్రమం పూర్తిచేసే యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు అందరికీ విషయం తెలియజేయగానే వెను వెంటనే స్పందించి మృతురాలి అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది.. అంత్యక్రియల కార్యక్రమం పూర్తయిన తర్వాత మృతురాలి కూతుర్లు , మనవళ్లు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు గురించి కొనియాడారు. అంత్యక్రియల కార్యక్రమానికి సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





యాడికిలో కానీ యాడికి చుట్టుపక్కల కానీ రక్తం అవసరమైన వారు కానీ రక్తదానం చేయాలనుకున్నవారు కానీ మరియు అంతక్రియలు చేయడానికి ఇబ్బంది పడుతున్న వారు మా ఫౌండేషన్ ని సంప్రదించవచ్చని ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలియజేశారు . ఈ అంత్యక్రియల కార్యక్రమంలో బండారు బాలకృష్ణ,చందగాని ధృవ నారాయణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, మెటికల చెన్నయ్య,సాకరే శంకరప్ప,టి లక్ష్మీ కాంతమ్మ పాల్గొనడం జరిగింది.

## ఆత్మహత్యలకు నిలయంగా గురునానక్ కాలేజ్

- అల్లూరి భావన అనే సి ఎస్ డి థర్డ్ ఇయర్ విద్యార్థిని హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య
- గుట్టు చప్పుడు కాకుండా మార్చురీకి తరలించిన కళాశాల యాజమాన్యం
- చనిపోయిన విద్యార్థినికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్
- గురునానక్ కళాశాల ఎదుట ఆందోళన చేసిన ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ



ఇబ్రహీంపట్నం మే 10 ( నేటి శుభోదయ): ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు .ప్రణయ్ , బావికడి.



శంకర్ మాట్లాడుతూ అల్లూరి భావన అనే సిఎస్‌డి మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. కళాశాల యజమాన్యం గుట్ట చప్పుడు కాకుండా మార్చరీకి తరలించారు. అసలు విద్యార్థిని ఎందుకు చనిపోయింది అని ఎవరికీ చెప్పకుండా దాచిపెట్టడం దారుణమని అన్నారు. విద్యార్థుల ప్రాణాలు అంటే గురునానక్ కళాశాల యాజమాన్యానికి లెక్క లేకుండా పోయిందని అన్నారు. కళాశాల ఆవరణంలో హాస్టల్ నడుపుతూ విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుంది. గురునానక్ కాలేజీలో ఆత్మహత్యలు కొత్తేమీ కాదని అనేక మంది విద్యార్థులు గురునానక్ కళాశాలలో ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారూ , ప్రభుత్వం నుంచి కానీ ఏఐసిటిఈ నుంచిగానీ ఎలాంటి స్పందన లేకపోవడం వాటి పైన చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు , ప్రభుత్వానికి విద్యార్థుల ప్రాణాల కంటే గురునానక్ కళాశాల పైన ఎందుకంత ప్రేమ అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురునానక్ కళాశాల అనేక చెడు వ్యసనాలకు , గంజాయి డ్రగ్స్ కు అడ్డగా మారింది అని అన్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు , నిబంధనలకు విరుద్ధంగా కళాశాల ఆవరణలో బౌన్సర్స్ నీ పెట్టి నడుపుతున్నారు. విద్యార్థులను బెదిరిస్తున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి ప్రభుత్వం కూడా దీనిపైన చర్యల తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది విద్యా సంస్థల లేక బౌన్సర్లకు నిలయం అని వారు ప్రశ్నించారు. అలాగే చనిపోయిన భావన అనే విద్యార్థికి న్యాయం చేయాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ , గుండె శివ , ఏర్పుల తరంగ్ , జిల్లా సహాయ కార్యదర్శులు మద్దెల శ్రీకాంత్ , మీసాల స్టాలిన్ , జిల్లా కమిటీ సభ్యులు బోడ వంశీ , జీ చరణ్ , సిహెచ్ లక్ష్మణ్ , బి సూర్య సాయికుమార్ , బి తేజ , హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నేల 30న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూర్ జగన్ జిల్లా అధ్యక్షులు పి అంజయ్య



ఇబ్రహీంపట్నం మే 10 (నేటి శుభోదయ): ఈరోజు చింతపట్ల గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలు తెలుసు కోవడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల బిల్లులు ప్రతి వార వారం రాకపోవడంతో కూలీల రోజు వారి అవసరాలు తీరక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కరువులో కూలీలను ఆదు కుంటున్న ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేసి కూలీలకు దూరం చేసే పనిలో బిజెపి కేంద్ర ప్రభుత్వం వుంది. గతంలో ఉపాధి పని అంటే గ్రామాలల్లో వందలాది మంది పని చేసే వారు కూలీలకు ఆర్థిక స్తోమత పెరిగింది కూలీలకు ఎవరిమీద ఆధారపడి లేకుండా పోయింది కూలీలకు ఆత్మ గౌరవం పెరిగింది ఉపాధితో వలసలు తగ్గినవి . కేంద్రం బిజెపి ప్రభుత్వం ఉపాధిలో తెచ్చిన మార్పుల వలన కూలీల పరిస్థితి మెదటికి వచ్చింది మల్లి వలసలు ప్రారంబమైనవి ఏ గ్రామంలో చుసిన 50 నుండి 100 మంది లోపే పని చేస్తున్నారు. గతంలో కూలీలకు ఆసరాగా వున్నా సమ్మర్ అలావెన్స్ రద్దు చేశారు ప్రయాణ చార్జీలు ఇవ్వడం లేదు మెడికల్ కిట్టుకు డబ్బులు ఇవ్వడం లేదు గడ్డ పార మొన పెడితే మొన డబ్బులు ఇచ్చేవారు అవి ఇవ్వక పోవడం తో కూలీల మీద అధిక భారం పడుతుంది. కూలి ఎంత వస్తుందో చూసుకుందాం మంటే కనీసం పే స్లిప్పులు ఇవ్వడం లేదు. రోజుకూలీ 307 రూపాయలు పెంచిన మని గొప్పలు చెప్పు కుంటున్నారు కొలతలు పెట్టి కూలీల పొట్ట గొడ్తున్నారు. కనీస వేతన చట్టా ప్రకారం రోజు కూలి 600 ఇవ్వాలి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి గ్రామంలో 15 సంవత్సరాల నుండి పని చేస్తున్న సీనియర్ మేట్ కుమార్ ను %ఖీూ% గా తీసుకొని వారికి రావాల్సిన పెండింగ్ జీతం వెంటనే ఇవ్వాలి పై సమస్యల పరిస్కారం కోసం 30 న కాలేక్టర్ ఆఫీసుల ముందు జరిగే మహా ధర్నా 20 న దేశ వ్యతంగా కార్మిక కర్షక కూలీల చట్టాల హక్కుల కోసం జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలనీ విజ్ఞప్తి. పైన పేర్కొన్న సమస్యలు పరిస్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమం లో మండల నాయకులు సత్యం యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# నర్కుడ గ్రామంలో ఎన్‌పిఎల్ నర్కుడ ప్రీమియర్ క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన శంషాబాద్ మండల మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజ్ ముదిరాజు



(నేటి శుభోదయ): శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో ఎన్‌పిఎల్ నర్కుడ ప్రీమియర్ క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన శంషాబాద్ మండల మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజ్ ముదిరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ధరుడ్యనికి ఎంతో ఉపయోగ పడతాయని మరియు క్రీడాకారులు మరియు ఎల్లప్పుడూ ఫిట్నెస్ తో ఉండాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్కూడ మాజీ ఎంపీటీసీ సందనవెల్లి శ్రీనివాస్ అమ్మ పల్లి ఆలయ డైరెక్టర్ లు నీరటి అశోక్ ముదిరాజ్, గుండాల విశ్వనాథం,నిర్వాహకులు కె రక్షిత్ గౌడ్, కె, సాయినాథ్ గౌడ్,ఎం,వెంకటేష్ యాదవ్, ఏ,మల్లేష్ గౌడ్,కె, ప్రకాష్ చారి,ఎన్, శ్రీకాంత్, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో

# గుడ్ మార్నింగ్ మణికొండ



మణికొండ ప్రతినిధి.మే10(నేటి శుభోదయ): గుడ్ మార్నింగ్ మణికొండ పేరుతో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు శనివారం రోజున నెక్నంపూర్ పరిధి అల్కాపూర్ రోడ్డు 1 మరియు 2 పరిసర ప్రాంత ప్రజలతో మమేకమై వారు ఎదుర్కుంటున్న స్థానిక సమస్యల సేకరణ సందర్భముగా: విద్యుత్ ఫ్లక్చ్యుయేషన్ తీవ్రంగా ఉందని పరిణామంగా పరికరాలన్నీ దెబ్బతింటున్నవని, పేరుకు మాత్రం వీధి దీపాలు ఉన్నా వెలగడం మాత్ర సున్నా అని స్థానికులు తెలిపారు. మొదలే ఎండాకాలం అందులో మంచినీటి సరఫరా నామ మాత్రమని, అందున వచ్చే బిల్లు మాత్రం తగ్గడం లేదని పరిష్కారంగా కొంతమంది ఉన్న కనెక్షన్ కాస్తా తీయించు కొంటున్నారు, కోర్టు మెట్లెక్కి కట్టిన రిజర్వాయర్ లను వాడుకోవడం చేతకాని జలమండలి అధికారుపై ఆగ్రహం వ్యక్తపరిచినారు. వేదికుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని తెలియపరచారు.వీధులు శుభ్రపరచడం నామ మాత్రంగా కొనసాగిస్తున్నారని పలితంగా చెత్త ప్రోగై దోమల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని వాపోయారు. సంబంధిత



ప్రభుత్వ అధికారులు సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, షేక్ ఆరిఫ్ మహమ్మద్, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ రమణమూర్తిలు డిమాండ్ చేసినారు.

# నేడు చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించనున్న

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి..



ఇబ్రహీంపట్నం మే 10 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట కింద ఉన్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని, చేపల పిల్లల ట్యాంకులను చెట్లను మొత్తం కూల్చి వేయడం జరిగింది. చేపల మార్కెట్ నిర్మాణ పేరుతో మత్స్యశాఖ అధికారులు తమ కమిషన్లకు ఆశపడి ఈ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కూల్చివేశారు... గతంలోనే మా సంఘం టిఎంకెఎంకేఎస్ అధ్వర్యంలో ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలన చేసింది. ఇక్కడ చేపల మార్కెట్ నిర్మాణం అవసరం లేదని, చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఇక్కడే ఉండాలని డిమాండ్ చేసి జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలను అభివృద్ధి చేయాలని, ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్య సోసైటిల అకౌంట్లలో నగదు జమ చేయాలని మత్స్యకారుల ఉద్యమానికి మద్దతు తెలుపడానికి రేపు తేది 11-05-2025 ఆదివారం రోజున ఉదయం 11-00 గంటలకు ఇబ్రహీంపట్నం శేరిగూడలో ఉన్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గౌరవ జాన్ వెస్లీ గారు, మన సంఘం జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య గారు, టిఎంకెఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా పరిశీలించడానికి వస్తున్నారు

# ది సిటిజన్స్ కౌన్సిల్ ద్వారా భారత త్రివిధ దళాలకు సంఘీభావం



మణికొండ ప్రతినిధి.మే10(నేటి శుభోదయ): ఉగ్రవాద చర్యలు మొదలుపెట్టి పిరికి పంధలగా పాకిస్తానీలు జమ్ము కాశ్మీర్లోని పహల్గాంలో అమాయకులపై చేసిన దాడికి ప్రతీచర్యగా మాత్రమే ఆపరేషన్ సింధూర్ పేరిట భారతదేశ త్రివిధ దళాలు పాకిస్తానులోగల మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాక్కున్న టెర్రరిస్టులను పెద్ద సంఖ్యలో అంత మొందించిన భారత సైన్యానికి అభినందనలు తెలుపుతూ, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం పట్ల భారతదేశ ప్రజలంతా గర్వపడు తున్నారని, ప్రపంచ దేశప్రజలు సంఘీభావం తెలుపుతూ, ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచి వేసేలా తీసుకొన్న సాహసోపేత నిర్ణయం ప్రపంచానికే దిక్సూచిగా నిలిచిందని తెలిపినారు, అత్యుత్తొరవ భారత్ ను, దుర్భేద్య భారత్ కు హాని తలపెట్టాలని చూసే దుష్ట శక్తులు ఎట్టి



పరిస్థితుల్లోనూ వదిలి పెట్టేది లేదని, భారత జవాన్లు వారి అంతు చూస్తారని ఆపరేషన్ సింధూర్ ద్వారా మరోసారి నిరూపించడ మయినది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు దిగిన భారత సైన్యానికి, ఉగ్రవాదాన్ని అంత మొందించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న భారత జవాన్లను చూసి పాకిస్తాన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని శాంతియుతంగా ఉండాలని లేదంటే భారతీయుల అందరూ కలిసి దాడి చేస్తే పాకిస్తాన్ పూర్తిగా ఒక రోజులోనే నాశనం అవుతుందని తెలుపుతూ, ఉగ్రవాదుల మద్దతు దారులు కొంతమంది భారతదేశంలో ఉన్నారని, వారు ఉన్నపలంగా దేశాన్ని వదిలి వెళ్లాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజల మద్దతుతో ది సిటిజన్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో మణికొండ చిత్రపెట్టు నుండి మొదలుకొని యోగా కూడలి వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించడ మైనది అని సంస్థ కార్యదర్శి బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి తెలియ జేసినారు.

# మే 20 దేశాలతో సమ్మెను విజయవంతం చేయండి....

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే10(నేటి శుభోదయ): కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ జాజాల రుద్ర కుమార్ అధ్యక్షతన సిఐటియు ముఖ్య నాయకుల వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హాజరై మాట్లాడుతూ..... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగిందని వలస కార్మికుల శ్రమను కంపెనీ యాజమాన్యాలు దోచుకుంటున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు బ్యాంకు ఫెడరేషన్లు అందరూ ఏకమై దేశవ్యాప్త సమ్మెను చేస్తున్నారని అన్నారు. ఈ దేశంలో సంపాదన సృష్టించేది కార్మికులే అని కానీ కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేస్తున్నారని అన్నారు మే 24 జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారులి ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం, చంద్రమోహన్ జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్ .జిల్లా సహాయ కార్యదర్శులు అల్లి దేవేందర్, వీరయ్య ,సునీత, స్వప్న జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్య ఈ నరసింహ టీ నరసింహ ఎల్లేశా బుగ్గ రాములు ప్రవీణ్ పెంటయ్య ఎల్లయ్య రాములు బుట్టి బాలరాజ్‌లి తదితరులు పాల్గొన్నారు.

# త్రీటౌన్ ప్రాంతంలో చలివేంద్రాలను ప్రారంభించిన

## దేవకీ వాసుదేవరావు దంపతులు




ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో గల వ్యవసాయ మార్కెట్ వద్ద, 33 వ డివిజన్ గాంధీ నగర్ లో స్వర్గీయ శ్రీ మువ్వల తులసి దాస్ జ్ఞాపకార్థం దేవకీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాలను శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. దానితోపాటు మజ్జిగ పంపిణీ కూడా చేయడం జరిగింది . మువ్వల తులసీదాసు గతంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజల సమస్యలను



తీర్చడంలో, ఆర్యవైశ్య సంఘంలో కూడా ప్రముఖ పాత్రను పోషిస్తూ వ్యాపార సంఘంలో ఉన్నటువంటి సమస్యలను తీరుస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో వారి యొక్క పాత్రను పోషించడం జరిగింది . వారి యొక్క అకాల మరణం ఆర్యవైశ్యులను, ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ప్రజలను కలచివేసింది . వారి యొక్క జ్ఞాపకాలను ఖమ్మం జిల్లా ప్రజలు ఇంకా మరిచిపోలేదు . వారి యొక్క సేవ గుణాన్ని అదేవిధంగా కొనసాగేలా వారి యొక్క జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈ వేసవికాలంలో ప్రజలకు ఎంతో కొంత సహాయం జరగాలని తీవ్రంగా ఉన్నటువంటి ఎండల నుండి ప్రజల యొక్క దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలను దేవకి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దేవకీ వాసుదేవరావు దంపతులు ఏర్పాటు చేయడం జరిగింది . దేవకి ఫౌండేషన్ అధినేత దేవకి



వాసుదేవరావు మాట్లాడుతూ మువ్వల తులసీదాసు అకాల మరణం వ్యాపార వర్గాలలో, ఖమ్మం జిల్లాలో ఒక దురదృష్టకరమైన సంఘటన అని తెలియజేయడం జరిగింది . ఆ రోజు నుండి వారికి తోచిన విధంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజలకు పుస్తకాల పంపిణీ, గతంలో ఖమ్మంలో మున్నేరు వరదలు సంభవించినప్పుడు తమ వంతుగా అనేక నిత్యావసర వస్తువులు, దుప్పట్ల పంపిణీ దేవకి ఫౌండేషన్ ద్వారా అందచేయడం జరిగింది . అంతేకాకుండా వారు మున్ముందు రాబోయే రోజుల్లో కూడా వారి వంతుగా అనేక సేవా కార్యక్రమాలను ప్రజల కొరకు చేస్తానని తెలియజేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో పాలుపంచుకున్నటువంటి వారి యొక్క మిత్రబృందం, భారతీయ జనతా పార్టీ నాయకులు వారు ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని వారికి భగవంతుడు అందుకు కావాల్సిన ఆర్థిక శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటూ వారు మున్ముందు అనేక సేవా కార్యక్రమాలను చేయాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకోవటం జరిగింది .

# వీర జవాన్లకు సిఐటియు ఘన నివాళులు




రాజేంద్రనగర్ ప్రతినిధి.మే10 **(నేటి శుభోదయ):** సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాజాల రుద్ర కుమార్ అధ్యక్షతన కాటేదాన్ సిఐటియు కార్యాలయం నుండి స్వప్న థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించి చౌరస్తా దగ్గర ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లు మురళి నాయక్ సచిన్ యాదవులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందిలి. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కూరపాటి రమేష్. సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం




చంద్రమోహన్ లు మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల త్యాగం చాలా గొప్పదని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ భారతదేశం పైకి ఉసిగొల్పుతోందని ఆ ఉగ్రవాదాన్ని భారత సైనికులు దృఢ సంకల్పంతో గట్టిగా ఎదుర్కొంటున్నారని ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో వీర జవాన్లు అమరులయ్యారని పాకిస్తాన్ దుశ్చర్యలను వ్యతిరేకించాలని ప్రపంచ దేశాలు పాకిస్థాన్ను వ్యతిరేకించి భారతదేశానికి మద్దతుగా ఉండాలని ఉగ్రవాదంపై పోరాటం చేస్తున్న భారతదేశానికి మద్దతుగా నిలిచి పాకిస్తాన్ దుశ్చర్యలను వ్యతిరేకించాలని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న సైనికుల త్యాగం చాలా గొప్పదని అన్నారు. పాకిస్తాన్ వారి దేశంలో ఉగ్రవాద స్థావరాలను గుర్తించి ఉగ్రవాదాన్ని మట్టి పెట్టకుండా దుర్మార్గంగా భారతదేశంపై విరుచుకుపడడం దుర్మార్గం రెండు దేశాలు శాంతి చర్చలతో చర్చలు జరుపుకొని సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోవాలి అని వారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్ . జిల్లా సహాయ కార్యదర్శులు అల్లి దేవేందర్, వీరయ్య, స్వప్న, సునీత, జిల్లా కమిటీ సభ్యులు ఎల్లేష్, ఈ నరసింహ, టీ, నరసింహ, ఎల్లయ్య, పెంటయ్య, బుగ్గ రాములు, బుడ్డి బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలోని పండరీపూర్ లో రుక్మిణి పాండురంగ విఠలేశ్వర స్వామి ప్రత్యక్ష పూజలు చేసిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచందర్



నారాయణఖేడ్ మే 10,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతంలోని కాల్హేర్ మండలం లోని మార్డి గ్రామానికి చెందిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ శనివారం ప్రసిద్ధి చెందిన మహారాష్ట్రలోని పండరీపూర్ ఆలయంలో రుక్మిణి విఠలేశ్వరున్ని గుర్రపు మచందర్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ మాట్లాడుతూ..... భక్తి ద్వారానే ముక్తి లభిస్తుందని, దైవచింతనాలో లో ఉన్న ఆనందం దేంట్లో ఉండదన్నారు. ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒక్కసారైనా పండల్పూర్ దర్శించుకోవాలని, దేవుని సన్నిధిలో చెడు విసర్జించి, మంచిని స్వీకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని ఆరాధిస్తే తారతమ్యాలు నశించిపోతాయన్నారు. విఠలేశ్వరుని భజన కీర్తనల వల్ల మానవజన్మలు పవిత్రమైతాయన్నారు. దేవుని ధ్యానించడం వల్ల శత్రుత్వం తగ్గి ఒకరిని ఒకరు గౌరవించుకోవడం, ఒకరినొకరు అభినందించుకోవడం, ఒకరి కోసం ఒకరు సేవ చేయడం ఒకే రకంగా కుటుంబ సభ్యుల వలె కలిసిమెలిసి ఉండడానికి భక్తి మార్గం ఒక ఉదాహరణ లాగా పనిచేస్తుందన్నారు. దేవుణ్ణి పూజించేవారు. సమాజానికి ప్రేమిస్తారని, అనాథలకు అన్నదానం చేస్తారని, ఒకరి దగ్గర ఒకరు దోపిడీ చేసుకోరని, ఒకరికొకరు కలిసి మెలిసి ఉండటం వల్ల మానవుల యొక్క ఆయుష్ పెరుగుతుందని, మనుషులంతా సుఖ సంతోషాలతో జీవిస్తారని ఆయన తెలిపారు. పండరీపూర్ మహా అద్భుతమైన ఆలయమని రుకుంబాయి, పాండురంగని స్మరించుకుంటే అంత శుభమే జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం కరణ్ గజేంద్ర మహారాజుల బృందం జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ సభ్యులు, తదితరులు భారీ మొత్తంలో పాల్గొన్నారు.

# కొత్తగూడెం రైల్వే స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ రఘురామిరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 10, (నేటి శుభోదయ), కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు నతనడక నడుస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత పాటించాలని ప్రజలకి , రైల్వే ప్రయాణికుల కు ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్ లో అన్ని రకాల సౌకర్యాలతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. కరోనాలో రద్దు చేసినటువంటి రైళ్లు అన్నింటిని తక్షణం పునరుద్ధరణ చేయాలని కోవూరు రైల్వే లైన్ పనులు, డోర్నకల్ టు కొత్తగూడెం వరకు నడుస్తున్న డబ్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్లో మూడవ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని, కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పొడిగించి నడిపించాలని, కొత్తగూడెం నుండి తిరుపతికి , శిరిడీకి ప్రత్యేక రైలు నడపాలని, తదితర రైల్వే





సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డి ఆర్ యు సి సి మెంబర్ వైస్ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టీయూసీ నాయకులు రజాక్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయ్, హైమావతి, కేకే శ్రీనివాస్, రావి రాంబాబు, తలువు అనిల్, జయప్రకాష్, బాల ప్రసాద్, సాయి, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు తైతాలు పాల్గొన్నారు

# పి.హెచ్.ఆర్.సి ఆధ్వర్యంలో నేడే ఉచిత గుండె వైద్య శిబిరం



యాడికి మే 10 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వెనక ఉన్న విజన్ హై స్కూల్ లో పి.హెచ్.ఆర్.సి మరియు విశాలాక్షి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 11వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరం సవేరా హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో నిర్వహించ నున్నట్లు పి.హెచ్.ఆర్.సి. స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణ స్వామి శనివారం తెలిపారు. ఈ శిబిరంలో జి ఆర్ బి ఎస్ ,,,బి పి ,,ఈ సి జి ,, 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. చాతినొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగడం, చేతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్నవారు ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ఈ అవకాశాన్ని యాడికి మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరి పారదర్శకంగా జరగాలి

## మానే రామకృష్ణ భద్రాచలం బిఆర్ఎస్ నియోజకవర్గ బాధ్యులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 10, (నేటి శుభోదయ),: ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో అధికారులు పారదర్శకత పాటించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని భద్రాచలం బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానే రామకృష్ణ గారు ఒక ప్రకటన తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే అతని అనుచరులు నియోజకవర్గంలో అన్ని మండలాలలో తమ స్వార్ధ ప్రయోజనాల కోసం లిస్టు తయారుచేసి ఆ లిస్టులే అధికారులు ఆమోదించాలని అధికారుల పై ఒత్తిడి తీసికొస్తూ అధికారులని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని అన్నారు. ఎల్1, ఎల్2, ఎల్3, అనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మానే రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో పర్యవేక్షిస్తామని ఎటువంటి అవకతవకల కు పాల్పడ్డా ఎంతటి వారినైనా ఉపేక్షించే పనిలేదని అధికారులు ఈ విషయంలో తగు జాగ్రత్త వహించాలని లేనియెడల ఎస్సీ, ఎస్టీ కమిషన్ మరియు న్యాయస్థానాలను ఆశ్రయిస్తానని మరల రీయంక్వైరీ చేయిస్తామని అట్టి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించబోమని హెచ్చరించారు. మొన్న జరిగిన గృహ నిర్మాణ శాఖామంత్రి గారి భద్రాచల నియోజకవర్గ పర్యటనలు ప్రతి మండలంలో ప్రజల నుంచి నిరసన వ్యక్తం అవ్వడమే లబ్ధిదారుల ఎంపిక లిస్టులో ఎంత అవినీతి జరిగిందో దీనికి నిదర్శనం అని అన్నారు అట్టి విషయంలో మరలా సర్వే చేసి నిరుపేదలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని భద్రాచలం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ మానే రామకృష్ణ డిమాండ్ చేశారు.

## యుద్ధం నేపథ్యంలో దేశం సురక్షితంగా ఉండాలంటూ

# బిజెపి, ఆర్ఎస్ఎస్ పూజలు



యాడికి మే 10 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయం తెలుగు దినపత్రిక ): పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశం జవాన్లు , ప్రజలు సురక్షంగా ఉండాలంటూ,భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రికతలు నెలకొన్న నేపథ్యంలో భారత్ సైన్యం ఎలాంటి ప్రాణా నష్టం జరగకుండా ఇందులో భారత్ విజయం సాధించాలని యాడికి మండల బిజెపి పార్టీ నాయకులు ఆకాంక్షించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కొనగండ్ల రాజేష్ ఆదేశాల మేరకు యాడికి మండల బిజెపి మండల అధ్యక్షులు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో పూజ, అర్చన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తీరంపురం లక్ష్మయ్య .మరియు బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా మురళీకృష్ణ . జిల్లా ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ నాగ శేఖర్. మండల ఓబీసీ ప్రధాన కార్యదర్శి కృపాకర్. నరసింహ. రంగం మురళీకృష్ణ .మండల కిషన్ మోర్చ అధ్యక్షులు జగదీష్. చింత నాగేష్ పాల్గొనడం జరిగింది

## ప్రాంగణ నియామకాల్లో 16 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ప్రముఖ ఐ.టి. రంగ సంస్థ జెట్టీ ల్యాబ్స్, స్మార్ట్ బ్రైన్స్ కు తమ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత వారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు గాను శనివారం ఆఫర్ లెటర్స్ అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందని, ఐ.టి. రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని అభిప్రాయ పడ్డారు. ఎంపికైన విద్యార్థులు నిరంతరం నైపుణ్యాభివృద్ధి చెందాలని సూచించారు. అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న జెన్ ల్యాబ్స్ లో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం, హెచ్. సి. ఎల్., కోఫోర్జ్ వంటి క్లైంట్స్ కలిగిన స్మార్ట్ బ్రైన్స్ లో ఉద్యోగాలు సాధించడం తమకు గర్వ కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఇంటర్న్ ఇంజనీర్, డిసి ఆపరేషన్స్ మరియు సర్వీస్ డెస్క్ ఇంజనీర్ ఉద్యోగాలకు గాను నిర్వహించిన వివిధ దశల ఎంపికలలో జెన్ ల్యాబ్కు గాను 4గురు, స్మార్ట్ బ్రైన్స్ కు 12 మంది ఎంపికైనట్లు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శిక్షణ అనంతరం 22 నుండి 3.6 లక్షలు వార్షిక ఆధాయంగా లభిస్తుందని తెలిపారు. క్వాల్కామ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు క్లైంట్గా ఉన్న జెన్రా ల్యాబ్స్ కు తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం అటానమస్ గా తమకు తగిన గుర్తింపును తెచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన జెన్ ల్యాబ్స్ హెచ్.ఆర్. పి. నరేంద్ర తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలను శుభ్రం చేసిన టిడిపి నాయకులు



యాడికి మే 10 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలోని టీవీఎస్ షోరూం పక్కన డ్రైనేజ్ పొంగి పొరలి వాహనదారులకు పాదచారులకు రోడ్డు వెంట వెళుతుంటే దుర్గంధం వెదజల్లుతోంది. పరిస్థితి గమనించిన టిడిపి నాయకులు దామినేని నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, పల్లా పురుషోత్తం తదితరులు కలిసి వెంటనే కాలవలో ఇరుక్కున్న చెత్తాచెదారాన్ని తీసివేసి కాలువలో నీరు పెద్ద కాలువలోకి వెళ్లే లాగా చేశారు. దీంతో ఆ వీధిలోని వారు ఆ దారి గుండా వెళ్లేవారు తెలుగుదేశం నాయకులు చేసిన పనికి హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ వారే వచ్చి పనులు చేసేంతవరకు ఎదురు చూడకుండా తమ చేతనైన పనిని చేసుకుంటూ వెళితే అన్ని వీధులలో క్లీన్ గా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు...

## ప్రాచీన కళలను కాపాడుదాం

### ఐటి మంత్రి సోదరుడు దుద్దిళ్ల శ్రీను బాబు



మంథని, మే -10, **(నేటి శుభోదయ):** మంథని నియోజకవర్గం కాటారం మండలం గారేపల్లిలో చిరుతల రామాయణ కళబృందం వారిచే నిర్వహిస్తున్న చిరుతల రామాయణంలో నేడు శ్రీరామ పట్టాభిషేకం



కార్యక్రమంలో భాగంగా ఐటీ మంత్రి సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర యువ నాయకులు దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ....ప్రాచీన కళలను సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిమిద ఉందని అన్నారు .కాటారం మండలం గారేపల్లి లో చిరుతల రామాయణ నాటక ప్రదర్శన చేస్తున్న కళాకారులందరికీ అభినందనలు తెలిపారు.రామాయణం మహాభారతం మానవ జీవనం లో భాగమని,ఇలాంటి కళలు భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇటువంటి నాటకాలకు సహకరిస్తున్న ప్రజలకు,గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని రూరల్, మే -10, **(నేటి శుభోదయ):** మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూనిర్వాసితుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల , అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు.నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని, అధికారులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు



పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహ సిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమోహన్ క్రికెట్ అభివృద్ధికి విశేష కృషి

### క్రీడా స్ఫూర్తితో ఆడండి
### చంద్ర పేరు మీద రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ
### వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం,**(నేటి శుభోదయ):** అనంతపురం జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం సీనియర్ క్రికెటర్ చంద్రమోహన్ విశేషంగా కృషి చేశారని ఎందరో యువ క్రికెటర్లను తయారుచేసి ప్రోత్సహించారని నేటి యువ క్రికెటర్లకు చంద్రమోహన్ స్ఫూర్తినిస్తాడని మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్న్ క్రికెట్ అసోసియేషన్ మాజీ మేనేజర్ ఆంధ్ర మహిళా క్రికెట్ ఆపరేషన్స్ అన్నారు. అనంతపురం నగరంలోని ఆర్డిటి స్టేడియం నందు సీనియర్ క్రికెటర్ చంద్రమోహన్



మెమోరియల్ క్రికెట్ టీ20 టోర్నమెంట్ ని శనివారం ఉదయం ప్రారంభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భీమలింగారెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అధ్యక్షత వహించారు. ప్రారంభ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ చంద్ర పేరు మీద రాబోవు రోజుల్లో ఆయన మిత్రులుగా ఒక రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అందులో చంద్రతో కలిసిన ఆడిన క్రికెటర్లు అందరినీ కూడా ఆహ్వానిస్తామని పెద్ద ఎత్తున టోర్నమెంట్ నిర్వహించి జిల్లా ఖ్యాతి పెంచుతామని మచ్చ అన్నారు. టోర్నమెంట్ లో పాల్గొనే క్రికెట్ జట్లు క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రికెట్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. చంద్రమోహన్ పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహించడం అభినందనీయమని చంద్రమోహన్ క్రికెట్ అభివృద్ధి కోసం చేసిన కృషి సేవ వెలకట్టలేనిదని నిత్యం క్రికెట్ అభివృద్ధి కోసం జిల్లా క్రికెట్లో నిధులను లేని సమయంలో పని చేసిన వ్యక్తి అని మచ్చ అన్నారు. తాను కార్యదర్శిగా ఉండగా తనకు అన్ని విధాలుగా అండగా ఉంటూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 1990 లోనే క్రికెట్ టోర్నమెంట్ లో నిర్వహించి ప్రోత్సహించడం జరిగిందని అందులో చంద్రమోహన్ పాత్ర వేలకట్టలేనిదని మచ్చ రామలింగారెడ్డి గుర్తు చేసుకున్నారు. సీనియర్ క్రికెటర్ స్వర్గీయులు ఎస్. చంద్రమోహన్ జ్ఞాపకార్థం అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆర్డీటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న సీనియర్ టి20 మ్యాచ్ లు ఆర్డీటీ క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమై రసవత్తంగా మొదటి రోజు మ్యాచ్ లు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఏసిఏ మహిళా క్రికెట్ ఆపరేషన్ మాజీ మేనేజర్ జిల్లా క్రికెట్ మాజీ కార్యదర్శి, మాజీ మహిళా క్రికెట్ ఆపరేషన్స్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి పాల్గొన్నారు. టోర్నమెంట్



ప్రారంభానికి ముందు సీనియర్ క్రికెటర్లు మచ్చా రామలింగారెడ్డి, భీమలింగరెడ్డి, వెంకటేష్, మురళి స్వర్గీయ చంద్రమోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లాలో రంజీ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులగా ఉన్న వారికి అప్పట్లో చంద్రమోహన్ ఎంతో మేలు చేశారని తెలిపారు. ఆలాగే చంద్రమోహన్ చనిపోయే వరకు క్రికెట్ కు సేవాలందిచరని ఎస్.కె.యూనివర్సిటీ క్రికెట్ సెలక్షన్ ఛైర్మన్ గా జిల్లాలో ఎంతోమందిని యూనివర్సిటీ ఆడించారని కొనియాడారు. అనంతరం మచ్చా రామలింగారెడ్డి టాస్ వేసి బ్యాటింగ్ చేసిమ్యాచ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు యుగంధర్ రెడ్డి, విజయరాజు, నరేష్, బొమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ

### తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు
### భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
### బోనకల్ మండలం చిరునోముల, మోటమర్రి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు



ఖమ్మం, బోనకల్,**(నేటి శుభోదయ):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల



పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. శనివారం బోనకల్ మండలం చిరునోముల, మోటమర్రి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్ధం అయ్యేలా



సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



ఈ సందర్భంగా చిరునోముల గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 85, మోటమర్రి గ్రామ రెవెన్యూ సదస్సులో 160 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, బోనకల్ మండలఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉర్దూ జర్నలిస్టులకు అవార్డులు





హైదరాబాద్, **(నేటి శుభోదయ):** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంస్థ అయిన ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ శనివారం బషీర్ బాగ్, హైదరాబాద్ లోని యూనియన్ కార్యాలయ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ జర్నలిస్టులకు





అవార్డులు ప్రధానం చేసింది. సుప్రసిద్ధ హైదరాబాది ఉర్దూ పాత్రికేయులు ఫైజ్ మహ్మద్ అజ్గర్, తబస్సుమ్ ఫరీది, హబీబ్ అలీ జిలాని, రహీంల పేరిట ఈ స్మారక అవార్డులను 8మంది సీనియర్ ఉర్దూ జర్నలిస్టులకు ప్రధానం చేసింది. ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎం.ఏ. మాజీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు, మాజీ మంత్రి





షబ్బీర్ అలీ, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు 150మంది ఉర్దూ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## తిరుపతి గంగమ్మను ప్రతిష్టాపన



పులిచెర్ల, మే 10,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ మిట్టమీద రాచపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం తిరుపతి గంగమ్మను ప్రతిష్టాపన చేసి, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పూజలు నిర్వహించి పొంగళ్ళు నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంతకుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



తిరుమలయపాలెం,**(నేటి శుభోదయ):** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. గతంలో కాకరవాయి గ్రామంలో నిర్మిస్తున్న కాటమయ్య గుడి నిర్మాణానికి, ఆయన ఐదు లక్షలు విరాళాలు అందజేయగా, ఇటీవల కాలంలో గుడి నిర్మాణం పూర్తి కావడంతో,గుడి ప్రారంభానికి గౌడ కులస్తులు ఉపేందర్ రెడ్డి ని ఆహ్వానించారు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి, గుడిని ప్రారంభించి పూజలో పాల్గొన్నారు. గ్రామంలో కాటమయ్య గుడి ప్రారంభం కావడంతో గౌడ కులస్తులు పండుగను వైభవంగా జరుపుకుంటున్నారు. అనంతరం ఇటీవల కాలంలో రఘునాధపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గౌని మల్లయ్య మాతృమూర్తి పరమపదించగా, వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చివరగా ఇటీవల వరంగల్ ఎల్కుతుర్తి లో జరిగిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో జనాలను తరలించారని కక్షతో తాళ్ళచెరువు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కుమార్ పై కొందరు కాంగ్రెస్ గుండాలు దాడి చేయడంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షుడు బానోత్ రవి (ఆర్మీ రవి), మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంచ నాయక్, మాజీ సర్పంచ్ లు, లంజపల్లి



వెంకన్న, వీరబోయిన శ్రీను, సంకీర్తన రెడ్డి, షేక్ చందు, నరేందర్ రెడ్డి,మాదుకొండ రాజా, మాజీ ఎంపీటీసీ వాలురి ప్రసాద్ రావు, మాజీ సర్పంచ్ జోగుపర్తి వెంకటేశ్వర్లు, బొల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల రద్దీ గల ముఖ్యమైన ప్రదేశాలలో

# బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..-గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్



మంథని / రామగుండం, మే - 10,**(నేటి శుభోదయ):** భారత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో గల గోదావరిఖని బస్టాండ్ , మెడికల్ కళాశాల, హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్, జిఎం ఆఫీస్, గౌరవ కోర్ట్ పరిసరాలు మరియు ముఖ్యగా ఎక్కువ జన సంచారం తో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్ మరియు డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ మరియు పార్సిల్ లను, బ్యాగ్ లను తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఇట్టి తనిఖీలలో గోదావరిఖని ఏసిపి,ఇన్స్పెక్టర్ స్వయంగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఏసీపి





మాట్లాడుతూ... ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే,సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు.భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఏసీపి తెలిపారు.ఈ తనిఖీ లలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు భూమేష్ రమేష్,శ్రీనివాసులు, కోటేశ్వర్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం



చేవేళ్ల నియోజకవర్గం మే 10**(నేటి శుభోదయ):** బేగరి రాజు: గత 20 ఏళ్ల క్రితం ఒకే పాఠశాల చదివిన పూర్వ విద్యార్థులు ఒకచోట చేరారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. హయత్ నగర్ లోని వర్డ్ అండ్ డీడ్ హైస్కూల్లో 2005 -2006 లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు శనివారం నాడు మొయినాబాద్ మండల పరిధిలో గల బాకారం జాగీర్ పరిధిలోని డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. బాల్య స్నేహితులను కలిసిన వారి ఆనందం ఎల్లలు దాటింది. బాల్యంలో పాఠశాలలో చేసిన చిలిపి పనులను నెమరు వేసుకున్నారు ఉపాధ్యాయులను గుర్తుచేసుకొని ఒకరినొకరు మనసు విప్పి మాట్లాడుకుంటూ సుఖదుఖాలను కష్టసుఖాలను పంచుకున్నారు. ప్రతి ఒక్కరూ వివిధ రకాల వ్యాపారాలు, ఉద్యోగ రంగాల్లో స్థిరపడి స్నేహితులను కలుసుకోవడానికి సమయం లేకుండా 20 సంవత్సరాలు గడిచిపోయాయి అన్నారు. బాల్యంలో ఉన్న స్నేహ బంధాలు మనిషి జీవించిన కాలం ఆ తీపి గుర్తులు ఉండిపోతాయని వీలైనప్పుడల్లా అందరూ మరొక్కసారి కలుసుకొని ఎప్పటికప్పుడు ఒకరినొకరు పలకరించుకోవాలని మాట తీసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది చేవెళ్ల జయరత్నం, అమీర్పేట్ గ్రామ బీజేవైఎం అధ్యక్షులు బస్వ సందీప్ గౌడ్, ఆశ్రయ్, రాకేష్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, చందు, వై సునీల్, శోభ, వరమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

## సీతారాముల కళ్యాణం వేడుకల్లో పాల్గొన్న కాకర్ల, చంద్ర, రావెళ్ల



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని సాతువారి పల్లి గ్రామంలో జరిగిన సీతారాముల కళ్యాణం వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాకర్ల సురేష్. అనంతరం స్వర్గీయ నందమూరి రామారావు నూతన విగ్రహం ఆవిష్కరణ, తెలుగుదేశం పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర, టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్య, వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, వెంగమ్మ గారి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సమాజ సేవలో ముందున్న ఫెనామ్ - రక్తదానంతో ప్రాణాలు, ఆహారదానంతో ఆశను పంచిన సంస్థ



సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** కూకట్పల్లి : హైదరాబాద్, మే 10: సమాజ సేవలో భాగంగా గ్లోబల్ ఏఐ దిగ్గజం, ఫెనామ్ ఇండియా కీలక ముందడుగు వేసింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద సంస్థకు చెందిన ఫెనామ్ కేర్స్లిమరియు బాయిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, విశాఖపట్నం నగరాల్లో రక్తదాన, ఆహారదాన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాయి. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ తో భాగస్వామ్యంలో ఫెనామ్ కు చెందిన 150 మందికి పైగా ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్త అవసరాన్ని తీర్చడంలో ఇది ఎంతో ఉపయోగపడిందని సంస్థ ప్రతినిధులు



తెలిపారు. ఈ సందర్భంగా ఫెనామ్ ఇండియా హెచ్.ఆర్. విభాగం వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండీ మాట్లాడుతూ, "ఫెనామ్ లో ఉద్యోగులే మా బలము. వారి మానవత్వం, స్పందన మాకు గర్వకారణం. వ్యాపార ప్రయోజనాలతో పాటు సమాజ సేవలోనూ భాగస్వాములం కావాలన్నదే మా లక్ష్యం," అని పేర్కొన్నారు. ఇక, రాబిన్ హుడ్ ఆర్మీ సహకారంతో హైదరాబాద్‌లోని ఏడు నిరుపేద ప్రాంతాలతో పాటు లిబసవతారకం ఆసుపత్రిలో ఆకలితో బాధపడుతున్న వారికి 2,000కి పైగా ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. విశాఖపట్నంలోనూ ఇదే తరహా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలకు ఉపశమనాన్ని ఇచ్చే ప్రయత్నాల్లో భాగంగా ఫీనమ్ చేపట్టిన ఈ చర్యలు, సంస్థ యొక్క సామాజిక నిబద్ధతకు నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రక్తం ఇచ్చి ప్రాణాలను కాపాడుతున్న ఫీనమ్ - ఆకలితో బాధపడుతున్నవారికి ఆహారం అందిస్తూ ఆశను నింపుతోంది. ఒక మంచి కార్యానికి పునాది వేసిన ఫీనమ్ ముందుకు సాగుతోంది.

# నేడు లక్ష్మీనరసింహస్వామి జయంతి

## నృసింహ జయంతి...

పులిచెర్ల, మే 10,(నేటి శుభోదయ యశ్వంత్ రెడ్డి) : విష్ణుమూర్తి యొక్క దశావతారాలలోని 4వ అవతారమే నరసింహ స్వామి. నరసింహ జయంతి వైశాఖ శుక్ల చతుర్ధతి నాడు జరుపుకొంటారు. నరసింహ స్వామి ఎంతో శక్తివంతమైన భగవంతుడు.

### నరసింహ జయంతి వృత్తాంతం

నరసింహ స్వామి విష్ణుమూర్తి అవతారాలలో చాలా ముఖ్యమైన, శక్తివంతమైన అవతారం. నరసింహస్వామి శరీరం సగ భాగం మనిషి ఆకారం, సగ భాగం సింహ రూపంలో దర్శనమిస్తారు. హిరణ్యకశిపుడి వరాన్ని ఉద్దేశించి స్వామి ఈ రూపంలో అవతరించారని పురాణాల ప్రశస్తి.హిందు పురాణాలలో పూర్వం కశ్యపుడనే ఒక మహర్షికి భార్య దితి, ఇద్దరు కుమారులు హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు అని ఉండేవారు. విష్ణుభగవానుడు లోకకళ్యాణార్ధం రాక్షసుడైన హిరణ్యాక్షుడుని సంహరించాడు. ఇది భరించలేని సోదరుడైన హిరణ్యకశిపుడు విష్ణుమూర్తితో వైరం పెంచుకున్నాడు.కోపోద్రిక్తుడైన హిరణ్యకశిపుడు తీవ్ర తపమొనర్చి బ్రహ్మను ప్రత్యక్షం గావించుకొన్నాడు. బ్రహ్మ వలన చావులేని వరం పొందిన హిరణ్యకశిపుడు అన్ని లోకాలను శాసించసాగాడు. దేవతలను, మునులను, ఋషులను బాధించసాగాడు. చివరకు దేవలోకంలో ఇంద్రునితో సహా అందరు నిస్సహాయ స్థితిలో రాక్షసుల ఆగడాలను భరించసాగారు.ఆ సమయంలో హిరణ్యకశిపుని భార్య కయధు మగపిల్లవాడు ప్రహ్లాదుడికి జన్మనిచ్చింది. ఆ పిల్లవాడికి ఈ రాక్షస ప్రవృత్తులు ఏమీ అంటలేదు. అతడు పూర్తిగా విష్ణుమూర్తి భక్తుడయ్యాడు. హిరణ్యకశిపుడు శతవిధాల ప్రహ్లాదుని విష్ణుభక్తి నుండి



మరల్చుదామని ప్రయత్నించాడు. ఎన్నిమార్లు ప్రయత్నించిన విఫలమౌతూనే ఉన్నాడు. తండ్రి ప్రయత్నిస్తున్నకొద్దీ ప్రహ్లాదునిలో భక్తి మరింత ఎక్కువ కాసాగింది. ప్రహ్లాదుని మృత్యువు వరకు తీసుకువెళ్లినా అతనిలో ఏమార్పు లేదు. విషప్రయోగం చేసినా, ఏనుగులతో తొక్కించినా లోయలో పడవేసినా ఎప్పటికప్పుడు విష్ణుమూర్తి రక్షిస్తూ ఉండేవాడు.ప్రహ్లాదుని నారాయణ మంత్రం విన్నమాత్రంతో క్రుద్ధుడై తన కుమారుని పరిపరివిధాల మృత్యు సమీపానికి దండించే నిమిత్తం శిక్షలు వేయసాగాడు. ఇక విసిగిపోయిన హిరణ్యకశిపుడు నీ విష్ణువు ఎక్కడ ఉన్నాడో చెప్పమంటాడు. ఇందుగలడని అందు లేదని సందేహము వలదు, ఎందెందు వెదికిన అందందే కలడు నా శ్రీహరి అని శలవిస్తాడు ప్రహ్లాదుడు. దానితో మరింత ఆగ్రహావేశాలకు లోనయి ఉన్న హిరణ్యకశిపుడు ఐతే ఈ స్థంభంలో ఉంటాడా నీ శ్రీ హరి అని ఒక్కపెట్టున ఆ స్థంభాన్ని తన గదతో పడగొడతాడు.అంతే భయంకరాకారుడై, తల సింహం రూపంలో మొండెం మనిషి ఆకారంలో గర్జిస్తూ ఒక్క ఉదుటున ఆ రాక్షసుడిని తన తొడలమీద పరుండబెట్టి ఆయన వాడి గోళ్లతో అతని వక్షస్థలాన్ని చీల్చి చెండాడి హిరణ్యకశిపుడిని అంతమొందిస్తాడు. ప్రహ్లాదుని ఆశీర్వదించి ఎవరైతే ఈ రోజున నా నామసంకీర్తనతో ఉపవసించి ఉంటారో వారి సమస్యలు, బాధలు తొలగిపోతాయి అని శలవిస్తారు.కావున ఈ శుభదినాన్ని మనం అందరం నరసింహజయంతిగా జరుపుకుంటున్నాము.ఈ రోజున స్వామివారి శాంతి కొరకు పానకం నివేదించడం ఆనవాయితీగా వస్తోంది. మనం భగవంతుడికి పండ్లు, పూలు, దక్షిణ తాంబూలాలను భక్తితో సమర్పించుకోవాలి. మనం ఎంత సమర్పించాము, ఏమి సమర్పించాము అనే లౌకికమైన భావనలకంటే ముఖ్యమైనది మన హృదయాంజలి. మనసా, వాచా, కర్మణా స్వామికి ఏకాగ్ర చిత్తంతో ఆత్మ నివేదనను మించిన పూజ లేదు. ఉగ్రంవీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతోముఖం నృసింహ భీషణం భద్రం మృత్యు మృత్యుం నమామ్యహం. నృం నృం నృం నరసింహాయ నమహ ఈ మంత్రాలు పఠించడం వలన మనిషి తన బాధల నుండి విముక్తి గావింపబడి విష్ణు సాయుజ్యాన్ని పొందుతారు

# మేమున్నాం...దేశం కోసం పోరాటం చేయాలే...

### పార్టీలు..కులాలుగా విడిపోయినా దేశం కోసం మేమంతా ఒక్కటే

### తీవ్రవాదులను మట్టుపెట్టి దేశ ఔన్నత్యాన్ని చాటుతున్నరు

### సైనికుల పోరాట స్ఫూర్తి సైన్యంలో చేరాలనే బావన కల్గిస్తోంది

### సంఘీబావ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని, మే -10, **(నేటి శుభోదయ):** భారత దేశ ఔన్నత్యం చాటుతూ, పౌరుషాన్ని చూపుతూ పాకిస్తాన్ తీవ్రవాదులపై మట్టుపెడుతున్న వీర సైనికులకు మేమున్నామని, దేశం కోసం పోరాటం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం భారత జవాన్లకు సంఘీభావంగా మంథని పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌక్ నుంచి చాకలి ఐలమ్మ చౌక్ మీదిగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... దేశంలో విభిన్నమైన మతాలు కులాలు బాషలు ఉన్నా ఈ దేశం మట్టి గొప్పతనాన్ని చాటుతూ ప్రతి పౌరుడు హింసలేకుండా అహింసా మార్గంలో జీవిస్తుంటే పాకిస్తాన్‌లోని తీవ్రవాదులు హింసామార్గాన్ని ఎంచుకుంటున్నారని అన్నారు. పాకిస్తాన్ తీవ్రవాదులకు ఆశ్రయంగా మారిందని, అక్కడ స్థావరాలకు అడ్డగా ఏర్పాటు చేసుకుని దేశాన్ని ప్రపంచాన్ని ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అయితే ఏప్రిల్ 22న జరిగిన సంఘటనకు ధీటుగా దేశ సైనికులు తీవ్రవాదులను మట్టుబెట్టారని, ఈ దాడిలో సామాన్యులకు, దేశ సంపదకు ఎలాంటి నష్టం జరుగకుండా చూశారన్నారు. దేశంలో పార్టీలు కులాలుగా విడిపోయినా దేశ సంఘటితం, పటిష్టత కోసం ఏకతాటిపైకి వస్తామని ఈనాడు మూలమూలల నుంచి ప్రజలు సందేశం ఇస్తున్నారని



అన్నారు. దేశంలోని ప్రజలంతా ఏకతాటిపై ఉన్నారంటూ మంథనిలో సైతం అన్ని వర్గాలప్రజలు వ్యాపారులు తమ వ్యాపార సముదాయాలను మూసివేసి సైనికులకు సంఘీబావం తెలుపారని ఆయన అన్నారు. ప్రజల సంఘీబావాన్నిసైనికులు స్వీకరిస్తూ బార్డర్‌లో తీవ్రవాదుల కుట్రలను తిప్పి కొడుతున్నారని, వారి పోరాట స్ఫూర్తితో మనం కూడా సైన్యంలో ఎందుకు చేరకూడదనే బావన ప్రతి ఒక్కరిలో కల్గుతోందన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు తమ బార్యాపిల్లలను, సమాజాన్ని వదిలి కాపలాగా ఉండటంతోనే ఈనాడు మనం సంతోషంగా ఉంటున్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మనకు రక్షణగా ఉండే సైనికులకు ఎన్ని విధాలుగా సంఘీబావం తెలిపినా తక్కువేనని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్‌లోని తీవ్రవాద స్థావరాలను అంతం చేసే వరకు దేశ సైనికులు పోరాటం కొనసాగించాలని ఆయన అన్నారు. అనంతరం పాకిస్తాన్ తీవ్రవాదుల దాడిలో మృతి చెందిన తెలుగు బిడ్డ మురలీధర్ నాయక్‌తో పాటు పహల్గాంలో తీవ్రవాదులు హతమార్చిన టూరిస్టులకు ఆయన ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## దేశ శ్రేయస్సు భారత సైన్యం కోసం పూజలు



పులిచెర్ల, మే 10,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం దేశ శ్రేయస్సు కోసం భారత సైన్యం క్షేమం కోసం కూటమి నాయకులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లెక్కల ధనుంజయ నాయుడు, మాదాసు లోకేష్, ఆశ్రూప్, నూరు బాషా, పార్థసారథి, మునిరత్నం, బారేషావలి, ఖాదర్, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సంస్థగత నిర్మాణానికి పాటుపడదాం

### బీజేపీ జిల్లా సంఘటన-సంరచన ప్రభారీ పాపారావు పిలుపు

### జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావుతో కలిసి సమావేశం



ఖమ్మం, **(నేటి శుభోదయ):** భారతీయ జనత పార్టీ సంస్థగత నిర్మాణానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేద్దామని ఆ పార్టీ జిల్లా సంఘటన సంరచన ప్రభారీ పొనుగోడు పాపారావు పిలుపునిచ్చారు. బీజేపీ సంఘటన-సంరచన కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాపారావు ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. దేశంలో బీజేపీ నేతృత్వంలో ఇప్పటికే చారిత్రాత్మక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ సంరచన నిర్వహిస్తున్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గ, మండల కమిటీలతో పాటు బూతు లెవల్ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని, తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ. రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ హైవేపై శాటిలైట్తో టోల్!



విజయవాడ,మే 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై తెలంగాణలో పంతంగి (చౌటుప్పల్), కొర్లపహాడ్ (కేతేపల్లి), ఏపీలో చిల్లకల్లు (నందిగామ) టోల్ ప్లాజాల వద్ద ప్రస్తుతం శాటిలైట్ ద్వారా టోల్ వసూలు జరుగుతోంది. వాహనం ఆగనవసరం లేకుండానే శాటిలైట్ విధానం ద్వారా టోల్ దానికదే వసూలవుతోంది. దీంతో తమ వాహనాలకు ఫాస్టాగ్ లేకున్నా టోల్ చెల్లింపు ఎలా జరిగిందా! అని వాహనదారులు ఆశ్చర్యపోతున్నారు

## ఉగ్రదాడి ని నిరసిస్తూ ఖమ్మం లో సంఘీభావ ర్యాలీ







ఖమ్మం , **(నేటి శుభోదయ):** ఉగ్రదాడిని నిరసిస్తూ ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఉప మేయర్ ఫాతిమా జోహార, కార్పొరేటర్లు ఉద్యోగులు శనివారం ర్యాలీ నిర్వహించారు.




భారత్-పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'కు మద్దతుగా నగరపాలకసంస్థ కార్యాలయం నుంచి ఆర్టీవో ఆఫీస్ బైపాస్ రోడ్డు వరకు జాతీయజెండాలతో జైభారత్, జైజవాన్ అంటూ నినా దాలు చేస్తూ సైనికులకు సంఘీభావం తెలిపారు. పాల్గొన్నారు. సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ భారత సైన్యానికి మద్దతుగా ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఇండియా యుద్ధంలో సరిహద్దుల్లో వీర మరణం పొందిన మురళి నాయక్ ఆర్మీ జవాన్కు ఘన నివాళి అర్పిస్తూ శాంతియుత ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. మేయర్, ఉపమేయర్, కార్పొరేటర్ల, ఒక నెల వేతనాన్ని భారత సైన్యం నిధికి విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 14న గుడివాడ లోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల నందు జాబ్ మేళా..

### యువత సద్వినియోగం చేసుకోవాలి..

### గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెనిగండ్ల రాము



గుడివాడ, మే 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈనెల 14వ తేదీ బుధవారం 9 గంటలకు గుడివాడ లోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు శాసనసభ్యులు శ్రీ వెనిగండ్ల రాము తెలిపారు. జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, సీఎంఆర్ షాపింగ్ మాల్ తదితర ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు గారు మరియు ఎ. పి. ఎస్. ఎస్. డి. సి. సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి మరియు పీజి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, మే 14న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 98488 19682, 96666 54641, 96767 08041 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## వల్లూరి ప్రభాకర్ సేవలు మరువలేనివి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, మే -10 ( నేటిశుభోదయ దినపత్రిక): ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా మంథని ఫీల్డ్ చైర్మన్ గా, సువార్త సహవాస సంఘాల కోశాధికారిగా, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులుగా వివిధ క్రైస్తవ సంఘాలకు నాయకత్వం వహిస్తూ క్రైస్తవ సమాజానికి వల్లూరి ప్రభాకర్ అందించిన సేవలు మరువలేనివని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల ఆకస్మిక మృతి చెందిన సీయోను చర్చి పాస్టర్ వల్లూరి ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. శనివారం వల్లూరి ప్రభాకర్ జ్ఞాపకార్థ కూడికకు ఆయన హాజరై నివాళులు అర్పించారు. పాస్టర్ వల్లూరి ప్రభాకర్ ఆకస్మిక మృతి చాలా బాధాకరమన్నారు. అనంతరం ప్రభాకర్ సతీమణి దయామణి, కూతురు ప్రజ్వల సునయన, అల్లుడు అభిషేక్ ను ఆయన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్, ప్రేమకుమార్, ప్రసాద్, పాస్టర్లు మహేష్, రాజేష్ పాల్గొన్నారు.




## నాగజాతి అనబడే దళిత మూలాల ప్రస్తావనే" "నాగస్వర్వ



ఖమ్మం,(నేటి శుభోదయ): నాగజాతి అనబడే దళిత మూలాలను ప్రస్తావిస్తూ కోయికోటేశ్వరరావు రాసిన 'నాగస్వరం' కవితాసంపుటి ఆవిష్కరణ సభ భాషువ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో పగిడిపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారుడు ఎమ్మెల్సి గోరటి వెంకన్న, కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య, నూ ఇరా విద్యాసంస్థల అధినేత ఐ.వి రమణారావు తదితరులు పాల్గొని ప్రపంగించారు. కవిగా కోయికోటేశ్వరావు ఈవిలాసంపై టిలో దళిత బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. సమాజాన్ని చైతన్య పరిచేదే కవిత్వమని అన కవిత్వంద్వారా దళిత జాతనాన్ని సమాజానికి ఎరుకపంచిన కోటేశ్వర్రావును అభినందించారు ప్రస్తుత సమాజానికి ఇటువంటి కవిత్వమే కావాలని వక్తలు ఈ సందర్భంగా ప్రస్తావించారు! ఈ కార్యక్రమంలో నాంపాషా, కిన్నెర వెంకటేశ్వర్లు, కాకి భాస్కర్. కొపిశెట్టి సురేష్, కళాకారులు, జాన్, పాగి వెంకన్న తదితరులు పాల్లన్నారు.



## అశోక్ కుమార్ హత్యకు గురవడం బాధాకరం



పులిచెర్ల, మే 10,(నేటి శుభోదయ) : పాకాల, దామల చెరువు పంచాయతీలో ఇటీవల హత్యకు గురైన అశోక్ కుమార్ కుటుంబ సభ్యులను శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పరామర్శించారు. అశోక్ కుమార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, అశోక్ కుమార్ సత్యకుడి కావడం చాలా బాధాకరం అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం అశోక్ కుమార్ హత్య గురించి కుటుంబ సభ్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూగులోత్ సౌమ్య ని సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(నేటి శుభోదయ): జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ జట్టులో స్థానం పదిలం చేసుకున్న గుగోలోత్ సౌమ్య కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో రాణిస్తున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడా మణులు మన జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా తెలియ చెప్పడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ కొనియాడారు. క్రీడలకు సంబంధించిన వసతులను సమకూర్చుకునేందుకు అందరం ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో గల గీత భవనంలో నిజామాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భక్త వత్సలం,ప్రధాన కార్యదర్శులు డాక్టర్ బొబ్బిలి నరసయ్య అధ్యక్షతన జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ జట్టులో స్థానం పదిలం చేసుకున్న గుగోలోత్ సౌమ్య కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పాల్గొని ఆమెను అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కు చెందిన క్రీడా ఆణిముత్యాలు నికత్ జరీన్,ఎండల సౌందర్య, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి తమ సత్తా చాటడమే కాకుండా జిల్లాను ప్రపంచ స్థాయి లో నిలిపారని కొనియాడారు. అలాగే గుగోలోత్ సౌమ్య ఇటీవల ఫుట్బాల్ క్రీడలో జాతీయస్థాయిలో తన స్థానాన్ని పదిలం చేసుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాలో అనేకమంది క్రీడాకారులు సరైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్న తమ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జాతియ అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తూ తమ సత్తాను చాటడం పై హర్షం వ్యక్తం చేశారు. అలాగే మరి ఎంతో మంది క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించేందుకు తాను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల తో కలిసి ఐక్యతతో




క్రీడలకు సంబంధించిన వసతులను సమకూర్చుకునేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొబ్బిలి నర్సయ్య, ఉపాధ్యక్షులు భక్త వత్సలం మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కు చెందిన క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తమ సత్తాను చాటుతున్నప్పటికీ, క్రీడాకారు లకు తగిన ప్రోత్సాహకర వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన జిల్లాకు ప్రత్యేక క్రీడామైదానంతో పాటు, కోచ్ లు, తగు వసతులు లేక క్రీడాకారులు ఇక్కట్లకు గురవుతున్నారని చెప్పారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ తో పాటు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తమ వెన్నంటే ఉండి క్రీడ మైదానాన్ని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా తమ ట్రస్ట్ ద్వారా క్రీడలకు సంబంధించి వసతుల ఏర్పాటు కు తగిన సహాయ సహకారాలను నందిస్తాననడం పట్ల తమ అసోసియేషన్, క్రీడాకారులు, హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ నాగరాజు నికఖత్ జరీనా, గుగోలోత్ సౌమ్య కోశాధికారి. భూమ్ రెడ్డి సంజీవరెడ్డి. అబ్బన్న. రమేష్. ఉమర్. సురేష్. జావీద్. వెంకటేష్. తల్లి,దండ్రులు, క్రీడాకారులు. క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ సిబిఐకి చిక్కిన ఐఆర్ఎస్ అధికారి జీవన్ లాల్

### జీవన్ లాల్ ను అరెస్టు చేసిన సిబిఐ

హైదరాబాద్, (నేటి శుభోదయ): వైరా మాజీ శాసనసభ్యులు రాములు నాయక్ కుమారుడు రూ 70 లక్షలు లంచం తీసుకుంటూ చిక్కిన జీవన్ లాల్ ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరించిన జీవన్ లాల్. జీవన్ లాల్ తో పాటు ముంబై, విశాఖ, శ్రీకాకుళంకు చెందిన మరి కొంతమంది అరెస్ట్. హైదరాబాద్, ముంబై, ఖమ్మం, విశాఖ, ఢిల్లీ తో పాటు 15 చోట్ల సోదాలు నిర్వహించారు.

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(నేటి శుభోదయ): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు




అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 49 మందికి 11,95,000 రూపాయల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు.ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే సెక్రటరేట్ కి పంపించి చెక్కుల జారీ విషయంలో జాప్యం లేకుండా చూడటం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. భాదితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50% రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేల చర్యలు తీసుకోవాలని సూచించారు.గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గడిసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మంథని/కాళేశ్వరం, మే -10 (నేటిశుభోదయ దినపత్రిక): మంథని నియోజకవర్గం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయని, సరస్వతి పుష్కరాల ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు



మాత్రమే మిగిలుండటంతో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఘాట్ తో కలసి సరస్వతి మాతా విగ్రహం, జాన దీపం, స్టాళ్లు, పుష్కర స్నానాలు ఆచరించే నది ప్రాంతం, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లు వంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొద్ది రోజులు. మాత్రమే సమయం ఉన్నందున రేయింబవళ్లు పనులు జరగాలని అధికారులను కాంట్రాక్టర్లు ను ఆదేశించారు. సరస్వతి మాతా విగ్రహం పూలతో ముస్తాబు చేయాలని సూచించారు. పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని, భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పనులన్నింటిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నిరంతరం పర్యవేక్షిస్తూ, అధికారులకు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల సమన్వయం తో ఏర్పాట్లు వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 49వ తర్ప నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(నేటి శుభోదయ): నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ పద్మజ్యోతి పద్మశాలి సంఘం 49వ తర్ప నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం రాత్రి సంఘ భవనంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి ముఖ్యాతిధిగా హాజరై ప్రసంగించారు. పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగి అభివృద్ధి చెందాలన్నారు. పద్మశాలీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు సంఘాల బాధ్యులు కృషి చేయాలన్నారు.అనంతరం పద్మజ్యోతి పద్మశాలి సంఘం అద్యక్ష కార్యదర్శులు అంకం రాజేందర్,గజం సుదర్శన్,కోశాధికారి సుప్పాల వెంకట లక్ష్మణ్ లతో పాటు ఇతర కార్యవర్గం చేత నిజామాబాదు నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య ప్రమాణ స్వీకారం చేయించారు.జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు,కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, పద్మజ్యోతి పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు,బత్తుల భుమయ్య ,కోట్టూరి హన్మండ్లు, ,కార్యనిర్వాహక కార్యదర్శి పాము రాకేష్ ,సహాయ కార్యదర్శులు, బోమ్మెర సాయన్న ,పెంట నారాయణ,,కార్యవర్గ సభ్యులు, కట్ట వరప్రసాద్ ,గడ్డం సురేష్, ,ముఖ్య సలహాదారులుబత్తుల మురళి ,రెగోండ మెహన్ కూమార్ ,పెంట అంబదాస్,నగర కమిటీ సభ్యులు అడిచర్ల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## సక్కి సురేష్ కు దళిత రత్న అవార్డు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(నేటి శుభోదయ): మాల మహానాడు ఉద్యమ మాజీ నేత కీ.శే. పోతుల విగ్నేశ్వర రావు 73వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్ యూసుఫ్ గూడ, సాయిగిరి పాఠశాల యందు జయంతి జరిపినారు. ఇట్టి సమావేశమునకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చెరుకు రామచందర్ ,మాల సంఘాల జేఏసీ కమిటీ వైస్ చైర్మన్ సక్కి గంగాధర్ లు పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో పివి రావు జయంతిని పురస్కరించుకొని దళిత రత్న బిరుదులతో సత్కరించడం జరిగింది. నిజామాబాద్ నగరానికి చెందిన దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సక్కి సురేష్ కు దళితుల పట్ల ఆయన చేస్తున్న సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు బహుకరించినారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత సక్కి సురేష్ మాట్లాడుతూ దళితుల, బహుజనుల అభివృద్ధి కోసం,వారు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింత పోరాడి వారి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో ఏరిపారేయాలి

### సిపిఐ గ్రామ,మండల మహాసభలను జయప్రదం చేద్దాం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(నేటి శుభోదయ): సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం సిపిఐ కార్యాలయంలో కంజర.భూమయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ దేశంలో తీవ్రవాదాన్ని అణచివేయడం కోసం గడిచిన 11 సంవత్సరాలలో బిజెపి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గతంలో రోహింగ్యాలను తిరిగి పంపించడం కోసం ముమ్మర ప్రయత్నం చేసిందని, జమ్మూ కాశ్మీర్లో 370 రద్దు చేసింది అయినా ఇప్పటికీ తీవ్రవాదులు అలజడి సృష్టించి ప్రాణ నష్టం చేయడంతో పాటు ప్రజా జీవితాన్ని అతలకుతులం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయ్యే కుట్రలు చేస్తున్నది కావున తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో ఏరి పారేయాలని తెలుపుతున్నాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో గడిచిన 16 నెలల కాలంలో 1,58,000 కోట్లు అప్పులు తెచ్చి గత ప్రభుత్వం చేసినటువంటి అప్పుల వడ్డీల కోసం 1,52,000 కోట్లను వడ్డీలను చెల్లిస్తూ ఉన్న ఖజానాతోనే పాలన కొనసాగిస్తున్నప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను వెంటనే అమలు చేసి ప్రభుత్వ పథకాలను, ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతున్నాం. గత 100 సంవత్సరాల కాలం నుండి కార్మిక,కర్షక,విద్యార్థి, యువత,మహిళల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ గ్రామ,మండల మహాసభలు మే,జూన్ నెలలో జరపాలని కార్యవర్గంలో నిర్ణయం జరిగిందని మహాసభల జయప్రదం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య,కే.రాజన్న, స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి లక్ష రూపాయల విరాళం ఇచ్చిన....

### సిలిండర్ లింగం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: నందిపేట్(నేటి శుభోదయ): నందిపేట మండలంలోని శ్రీరాంనగర్లో నిర్మాణంలో ఉన్న శ్రీరామాలయం కోసం లక్ష రూపాయల విరాళం అందించి ఉదారతను చాటారు ఎర్ర సిలిండర్ లింగం. శ్రీ శ్రీ శ్రీ మంగిరాములు మహారాజ్ నేతృత్వంలో జరుగుతున్న ప్రతిష్టపన కార్యక్రమానికి సంబంధించిన అన్నసత్రం నిర్వహణ నిమిత్తంగా ఈ విరాళాన్ని అందజేశారు. రామాలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.

## ఈసారి దేశంలో ముందుగానే వర్షాలు : ఐఎండి



న్యూఢిల్లీ : ఈసారి దేశంలో వర్షాకాలం ముందే రానుంది. మే 27వ తేదీన నైరుతీ రుతుపవనాలు కేరళను తాకనున్నట్లు భారతీయ వాతావరణ శాఖ వెల్లడించింది. ఒకవేళ అధికారులు అంచనా వేసినట్లు ముందుగానే రుతుపవనాలు కేరళను చేరితే, అప్పుడు 2009 తర్వాత ఈ ఏడాది తొలిసారి వర్షాకాలం ముందుగా వచ్చినట్లవుతుందని ఐఎండి వెల్లడించింది. 2009 సంవత్సరంలో మే 23వ తేదీన నైరుతీ కేరళను తాకినట్లు ఐఎండీ డేటా తెలుపుతుంది. సాధారణంగా జూన్ ఒకటో తేదీ సమయానికి కేరళలోకి నైరుతీ రుతుపవనాలు ప్రవేశిస్తాయి. ఈ రుతుపవనాల వల్లే దేశంలో వర్షాకాలం ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత జూలై 8వ తేదీలోగా దేశవ్యాప్తంగా ఆ రుతుపవనాలు విస్తరిస్తాయి. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఆగ్నేయ దిశ నుంచి తిరోగమనం అవుతాయి. అక్టోబర్ 15వ తేదీలోగా పూర్తిగా ఆ రుతుపవనాలు వెళ్లిపోతాయి. 2025 వర్షాకాలంలో.. సాధారణం కన్నా అధికంగానే వర్షం కురుస్తుందని ఏప్రిల్‌లో ఐఎండీ వివరించిన సంగతి విదితమే. ఎల్ నినో పరిస్థితులు ఉండబోవని ఐఎండీ పేర్కొన్నది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఈసారి నాలుగు నెలల్లో వర్షపాతం సాధారణ స్థాయి కన్నా ఎక్కువే ఉంటుందని ఎర్త్ సైన్సెస్ శాఖ కార్యదర్శి ఎం రవిచంద్రన్ తెలిపారు. ఈసారి వర్షాకాలం ముందే రానున్నదని, మే 27వ తేదీన నైరుతీ రుతుపవనాలు కేరళను తాకనున్నట్లు భారతీయ వాతావరణ శాఖ తెలిపింది.

## జగన్ జడ్ ప్లస్ భద్రత కేసులో కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు

### కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశం

### వేసవి సెలవుల తర్వాత విచారణ



అమరావతి : సిఆర్‌పిఎఫ్ లేదా ఎన్‌ఎస్‌జితో కూడిన జెడ్ ప్లస్ భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులివ్వాలంటూ మాజీ సిఎం వైఎస్ జగన్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని శుక్రవారం హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రతివాదులైన కేంద్ర హెూంశాఖ కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) డైరెక్టర్, సిఆర్‌పిఎఫ్ డిజి, నేషనల్ సెక్యూర్టీ గార్డ్ (ఎన్‌ఎసి) డిజి, రాష్ట్ర హెూంశాఖ ముఖ్యకార్యదర్శికి నోటీసులిచ్చింది. తదుపరి విచారణ వేసవి సెలవుల తర్వాత జరుపుతామని జస్టిస్ ఎస్ సుబ్బారెడ్డి ప్రకటించారు. జగన తరపున న్యాయవాది వై నాగిరెడ్డి వాదిస్తూ, పిటిషనర్‌కు భద్రత కల్పన విషయంలో రాష్ట్రం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకం లేనందున సిఆర్‌పిఎఫ్ లేదా ఎన్‌ఎస్‌జీ భద్రత కల్పించేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ మేరకు గతంలోనే పిటిషనర్ కేంద్ర హెూంశాఖకు వినతిపత్రం ఇచ్చారని చెప్పారు. జగన్‌కు ప్రాణహాని ఉందని, రాష్ట్రంలో ఇటీవల జగన్ చేసిన పర్యటనల సమయంలో జరిగిన ఘటనల ను పరిశీలిస్తే ప్రమాదం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి పొన్నారావు ప్రతివాదన చేస్తూ, కౌంటర్ వేసేందుకు గడువు కావాలని కోరారు. రాష్ట్రం తరపున ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ, జగన్ ఇదే తరహా వ్యాజ్యాన్ని గతంలోనే దాఖలు చేశారని గుర్తు చేశారు. వాదనల తర్వాత హైకోర్టు, ప్రతివాదులకు నోటీసులిచ్చి విచారణను వాయిదా వేసింది.

## శ్రీనగర్, చండీగఢ్‌లలో భారీ పేలుళ్లు



శ్రీనగర్ : భారత్ - పాక్‌ల మధ్య ఉద్రిక్తత తీవ్రతరమవుతున్న వేళ అమృత్‌సర్, పఠాన్‌కోట్, శ్రీనగర్, చండగఢ్, జమ్మూ, పూంఛ్‌లలోని ప్రజలు అరచేత ప్రాణాలు పట్టుకొని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. శనివారం తెల్లవారుజామున శ్రీనగర్, చండీగఢ్‌పై పాకిస్తాన్ మరోసారి దాడులకు తెగబడింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళన చెందారు. శుక్రవారం రాత్రి నుంచి శ్రీనగర్ విమానాశ్రయం సహా అనేక ప్రాంతాలపై పాకిస్థాన్ వరుస కాల్పులు జరిపింది. ఈ దాడులను భారత సైన్యం విజయవంతంగా అడ్డుకుంది. అయితే, విమానాశ్రయం సహా కీలకమైన స్థావరాల సమీపంలో పేలుడు జరిగినట్లు శబ్దాలు వచ్చాయని అధికారులు తెలిపారు. పేలుడు శబ్దాలు వినిపించిన వెంటనే నగరంలో సైరన్లు మోగాయని తెలిపారు. లోయలోని చాలా ప్రాంతాల్లో బ్లాక్‌అవుట్ అమలులో ఉందని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా నుంచి గుజరాత్‌లోని భుజ్ వరకూ, అంతర్జాతీయ సరిహద్దుతో పాటు పాకిస్తాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి 26 ప్రదేశాల్లో డ్రోన్లు కనిపించాయని ఇండియన్ ఆర్మీ తెలిపింది. " భారత సాయుధ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. ఇలాంటి గగతనతల దాడులన్నింటినీ ట్రాక్ చేస్తూ, కౌంటర్ డ్రోన్ వ్యవస్థలతో నిర్వీర్యం చేస్తున్నాయి " అని ఆర్మీ పేర్కొంది.ు

## 'శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి'



చైనా : " శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి " అని చైనా మరోసారి పిలుపునిచ్చింది. భారత్ - పాక్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో. ఇరుదేశాల మధ్య మధ్యవర్తిత్వం కోసం అంతర్జాతీయంగా పలు దేశాలు ముందుకొస్తున్నాయి. ఈ క్రమంలో గత శుక్రవారం చైనా స్పందిస్తూ ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. మరోసారి చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. " భారత్- పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకుఅవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం"అని బీజింగ్ పేర్కొంది.

# భారత్-పాక్ ఘర్షణలో జోక్యం చేసుకోబోమని స్పష్టికరణ

### పాక్ చెయ్యి వదిలేసిన అమెరికా

### గతంలో ఘర్షణ జరిగిన ప్రతిసారీ

### పాక్‌కు అమెరికా వత్తాసు

### ఈసారి పాక్ బుద్ధి తెలిసి దూరం

### పెట్టిన ట్రంప్ యంత్రాంగం

### విస్పష్టమైన ప్రకటన చేసిన

### ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

### దిక్కు తోచని స్థితిలో దాయాది దేశం..



గిల్లి కయ్యం పెట్టుకోవటం.. గట్టిగా నాలుగు దెబ్బలు తగిలేసరికి అమెరికా కాళ్లపై పడి కాపాడాలని వేడుకోవటం.. ఆ దేశం వెంటనే రంగంలోకి దిగి భారత్‌కు నచ్చజెప్పి వెనక్కు తగ్గేలా చేయటం.. 1971 నుంచీ పాకిస్తాన్ తీరు ఇదే. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. పాకిస్తాన్ దుష్టబుద్ధి అమెరికా పాలకులకు కూడా తెలిసి వచ్చింది. పొరుగుదేశంతో నువ్వు గొడవ పెట్టుకుంటే నిన్ను నేనెందుకు కాపాడాలని అమెరికా నిలదీస్తోంది. 'భారత్%-%పాక్ సైనిక ఘర్షణలో జోక్యం చేసుకోవటం మా పని కాదు'అని అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ విస్పష్టమైన ప్రకటన చేశారు. దీంతో దాయాది దేశానికి దిక్కు తోచటం లేదు.

### కాపాడుతూ వచ్చిన అమెరికా

1971 యుద్ధం, 1999 కార్గిల్ యుద్ధం, 2001లో ఘర్షణ, 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ వైమానిక దాడులు.. ఇలా భారత్ చేతిలో చావుదెబ్బ తిన్న ప్రతిసారీ పాకిస్తాన్ పాలకులు రాత్రికి రాత్రి అమెరికాలో వాలిపోయి కాపాడాలని ఆ దేశ పెద్దలకు మొరపెట్టుకున్నారు. నాడు పాకిస్తాన్ పక్షపాతిగా ఉన్న అమెరికా అడిగిందే తడవుగా రంగంలోకి దిగి భారత్‌తో చర్చలు జరిపి శాంతించేలా చేసేది. 1971 యుద్ధ సమయంలో పాక్‌కు మద్దతుగా ఏకంగా అణ్వాయుధాలు గల విమాన వాహక నౌక యూఎస్‌ఎస్‌ఆర్ ఎంటర్‌ప్రైజ్ నాయకత్వంలో 7వ ఫ్లీట్‌ను బంగాళాఖాతంలో మోహరించింది. 1999లో జమ్మూకశ్మీర్‌లోని కార్గిల్‌ను ఉగ్రమూకల ముసుగులో పాక్ సైన్యం ఆక్రమించింది. ఆలస్యంగా గుర్తించిన భారత సైన్యం.. భీకర దాడులతో వారిని తరిమికొట్టింది. అంతటితో వదలకూడదని పాక్‌పై సైనిక చర్యకు ప్రణాళిక వేసింది. భారీగా యుద్ధ ట్యాంకులు, ఆయుధాలను సరిహద్దులకు తరలించింది. తన గూఢచారి ఉపగ్రహాల ద్వారా ఈ విషయాన్ని అమెరికా పసిగట్టి పాక్‌కు ఉప్పందించింది. దీంతో భయపడిన నాటి పాక్ ప్రధాని నవాజ్‌షరీఫ్.. అమెరికాకు పరుగు పెట్టి అప్పటి అగ్రరాజ్య అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో సమావేశమయ్యాడు. మొదట కార్గిల్‌ను తాము ఆక్రమించలేదని బుకాయించిన నవాజ్‌షరీఫ్.. క్లింటన్‌తో సమావేశం తర్వాత 1999, జూలై 12న కార్గిల్ నుంచి వెనక్కు తగ్గుతున్నట్లు ప్రకటించటం గమనార్హం. 2001లో పాక్ ఉగ్రవాదులు భారత పార్లమెంటుపై దాడి చేయటంతో రెండు దేశాలు మరోసారి యుద్ధం ముందు నిలిచాయి. ఆ సమయంలో కూడా పాక్‌ను కాపాడేందుకు అమెరికా జోక్యం చేసుకుంది. తన రాయబారిని ఢిల్లీకి పంపి భారత్‌ను శాంతింపజేసింది. ఇలా దౌత్యంతోపాటు ఎప్పటికప్పుడు ఆయుధాలు, అత్యాధునిక యుద్ధ విమానాలు కూడా సరఫరా చేస్తూ పాకిస్తాన్‌ను అగ్రరాజ్యం కాపాడుతూ వచ్చింది. ఎఫ్-16 సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను కూడా పాక్‌కు అందించింది.

### కాలం మారింది.. కథ అడ్డం తిరిగింది

చాలాకాలంపాటు ఆత్మరక్షణ విధానాన్నే అవలంబించిన భారత్.. కొంతకాలంగా దూకుడుగా వెళ్తోంది. అంతర్జాతీయ సమాజంలో పేరుప్రతిష్టలు పెంచుకోవటంతోపాటు తెలివైన దౌత్య విధానాలతో కొత్త మిత్రులను సంపాదిస్తోంది. ఈ క్రమంలో భారత్ పట్ల అమెరికా వైఖరిలోనూ స్పష్టమైన మార్పు వచ్చిందని విశ్లేషకులు చెబుతున్నారు. జేడీ వాన్స్ ప్రకటనే అందుకు ఉదాహరణ అని పేర్కొంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణపై ఇటీవల ఆయన ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో స్పష్టమైన ప్రకటన చేశారు. 'చూడండి.. ఆయుధాలు వదిలేయాలని భారత్‌కుగానీ, పాకిస్తాన్‌కు గానీ మేము చెప్పలేము. ఈ ఘర్షణలో జోక్యం చేసుకోవటం మా పని కూడా కాదు. దౌత్య మార్గాల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని మేము మొదటి నుంచీ చెబుతున్నాం. ఈ ఘర్షణ తీవ్రస్థాయి యుద్ధంగా, అణు యుద్ధంగా మారబోదనే నమ్ముతున్నాం'అని వాన్స్ పేర్కొన్నారు. వాన్స్ ప్రకటనతో దిక్కుతోచని స్థితిలో పడిన పాక్‌పై.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు మద్దతుదారైన నిక్కీ హేలీ మరో బాంబు వేశారు. పహల్గాంలో సామాన్యులను చంపిన ఉగ్రవాదులను శిక్షించే హక్కు, అధికారం భారత్‌కు ఉన్నాయని ఆమె ఎక్స్ వేదికగా స్పష్టంచేశారు. బాధితురాలిగా నటించొద్దని పాక్‌కు చురకలంటించారు.

## తుర్కియే సోంగర్లు

### పాకిస్తాన్ దాడులు వీటితోనే..

### ప్రమాదకర డ్రోన్లుగా గుర్తింపు

### మెషీన్‌గన్స్, క్షిపణులు

### ప్రయోగించగల సత్తా

# రియల్‌టైమ్ నిఘా పెట్టడంలో దిట్ట



భారత త్రివిధ దళాల ముప్పేట దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్తాన్.. కొత్త కుయుక్తులతో యుద్ధానికి దిగుతోంది. సంప్రదాయ ఆయుధాలకు బదులుగా అత్యాధునిక డ్రోన్లతో భారత్‌పై దాడులు చేసేందుకు ప్రయత్నిస్తోంది. వీటిలో పాక్ మిత్రదేశం తుర్కియే తయారుచేసిన అత్యంత ప్రమాదకరమైన అసిస్‌గార్డ్ సోంగర్ సాయుధ యూఏవీలు ఉండటం కాస్త కలవరపెడుతోంది. ఎందుకంటే ఆధునిక యుద్ధ పద్ధతుల్లో సోంగర్ డ్రోన్లు సమర్థవంతమైనవిగా నిరూపించుకున్నాయి. వీటిని బహుళ ప్రయోజనాల కోసం వినియోగించుకోవచ్చు. గురువారం రాత్రి భారత్‌లోని 36 మిలిటరీ, పౌర లక్ష్యాలపై సోంగర్ డ్రోన్లతోనే పాక్ దాడిచేసినట్లు మన రక్షణ శాఖ ప్రకటించింది. వాటిని సమర్థంగా కూల్చేసినట్లు శుక్రవారం మీడియా సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. సోంగర్ డ్రోన్లను సమర్థంగా అడ్డుకోగల గగనతల రక్షణ వ్యవస్థలు మనకు ఉన్నప్పటికీ.. వాటిని తక్కువగా అంచనా వేయకూడదని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.

### సోంగర్ డ్రోన్ల ప్రత్యేకతలు ఇవీ..

సోంగర్ డ్రోన్లను తుర్కియేలోని అంకారా కేంద్రంగా పనిచేస్తున్న అసిస్‌గార్డ్ సంస్థ తయారుచేసింది. వీటిని 2019 నుంచి వినియోగిస్తున్నారు. ఈ డ్రోన్లు స్వయంచాలితంగా ప్రయాణించి లక్ష్యాలపై దాడులు చేసి తిరిగి గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌కు చేరుకోగలవు. రిమోట్ కంట్రోల్‌తో కూడా నియంత్రించవచ్చు. ఆధునిక యుద్ధ తంత్రంలో ఇవి కీలకంగా పనిచేయగలవు. సరిహద్దులు దాటి దాడులు చేయటంలో వీటికి మంచి రికార్డు ఉంది.

### ప్రమాదకర సాయుధ డ్రోన్

సోంగర్ డ్రోన్‌కు ఒక అత్యాధునిక ఆటోమేటిక్ మెషీన్ గన్ అమర్చబడి ఉంటుంది. చిన్నపాటి క్షిపణులను కూడా ఇది ప్రయోగించగలదు. 81 ఎంఎం మోర్టార్ రౌండ్స్‌ను పేల్చగలదు. వ్యక్తులు, వాహనాలు, ఎంపికచేసిన చిన్నపాటి లక్ష్యాలపై సమర్థంగా దాడి చేయగలదు.

### ఫ్లైట్ పెర్ఫార్మెన్స్

సోంగర్ డ్రోన్లు 45 కిలోల బరువును మోసుకెళ్లగలవు. పేలోడ్ లేకుండా ఏకబిగిన 25 నుంచి 30 నిమిషాల వరకు గగనతలంలో ఎగరగలవు. గ్రౌండ్ కంట్రోల్ స్టేషననుంచి 3-5 కిలోమీటర్ల దూరం వరకు ఇవి దాడులు చేయగలవు. సముద్రమట్టం నుంచి 2,800 మీటర్లు, భూ మట్టం నుంచి 400 మీటర్ల ఎత్తువరకు ఇవి ఎగరగలవు.

### రియల్‌టైమ్ ఇంటెలిజెన్స్

లక్ష్యాలపై నిఘా పెట్టడంలో కూడా సోంగర్ డ్రోన్లది అందెవేసిన చెయ్యి. ఇవి గగనతలంలో ఎగురుతూ గ్రౌండ్ స్టేషన్‌కు రియల్‌టైమ్ (ప్రత్యక్షంగా)లో వీడియోలు, చిత్రాలను పంపగలవు. దాడుల తర్వాత జరిగిన నష్టాన్ని కూడా విశ్లేషించి వెంటనే గ్రౌండ్ స్టేషన్‌కు పంపుతాయి. రాత్రి-పగలు అన్న తేడా లేకుండా ఎలాంటి వాతావరణంలో అయినా ఈ డ్రోన్లు నిఘా పెట్టగలవు. రాత్రిపూట వీడియోలు, చిత్రాలు తీసేందుకు వీటిలో ఇన్‌ఫ్రారెడ్ కెమెరాలు ఉంటాయి.

### స్వయంచాలితం

ఈ డ్రోన్లను గ్రౌండ్ స్టేషన్ నుంచి రిమోట్ కంట్రోల్‌తో నియంత్రించవచ్చు. అవసరమైతే వాటికవే స్వయంగా ఎగురుతూ నిర్దేశిత లక్ష్యాలపై దాడులు చేయగలవు. గ్రౌండ్ స్టేషన్‌తో సంబంధాలు తెగిపోయినా వాటికవే తిరిగి స్టేషన్‌ను వెతుక్కుంటూ తిరిగి రాగలవు. బ్యాటరీలో చార్జింగ్ తగ్గిపోయినా వెంటనే గ్రౌండ్ స్టేషన్‌కు వచ్చేస్తాయి. దీంతో వీటిని నియంత్రించేవారికి పని సులువు అవుతుంది.

### గుంపుగా దాడిచేయగల సామర్థ్యం

సోంగర్ డ్రోన్లు ఒక్కొక్కటిగా నిర్దేశించిన లక్ష్యాలతోపాటు దాడులు చేయటంతోపాటు గుంపులుగా కూడా వెళ్లి దాడులు చేయగలవు. పదుల సంఖ్యలో ఒకేసారి ఆకాశంలోకి ఎగిరినప్పుడు స్వయంగా సమన్వయం చేసుకుంటూ లక్ష్యంపై నలు దిక్కుల నుంచి దాడి చేస్తాయి. శత్రువు రక్షణ వ్యవస్థను గందరగోళపర్చి సమర్థంగా దాడులు చేయగల సత్తా వీటికి ఉంది. గురువారం భారత్‌లోని పలు లక్ష్యాలపై ఇలాగే దాడులు చేసినట్లు గుర్తించారు.

### పెరుగుతున్న నాయకత్వ లక్షణాలు

### కష్టపడితేనే.. కలదు సుఖం

### అని నమ్ముతున్న ప్రజలు

### ఆమ్రోప్ పరిశోధనా సంస్థ

### అధ్యయనంలో వెల్లడి

# భారతీయుల రూటే.. సపరేటు



అమరావతి : ఋగ్వేదంలోనే యోగా గురించి ప్రస్తావించాం. సింధు లోయ నాగరికతలోనే టాయిలెట్లను వినియోగించాం. గూస్బెర్రీ వంటి మొక్కల సారాన్ని వినియోగించి షాంపూలు తయారు చేశాం.. 'సున్నా'కు విలువ కనిపెట్టి ప్రపంచానికి అందించాం. ఇలా విశ్వజగతికి భారతీయులు ఆది నుంచి నాయకులుగానే పరిచయమయ్యారు. నేటికీ అదే విధంగా ఉండేందుకు, గ్లోబల్ లీడర్లుగా పిలిపించుకునేందుకు భారతీయులు ఇష్టపడుతున్నారు. అందుకోసమే కష్టాన్నీ సంతోషంగా స్వీకరిస్తున్నారు. ప్రపంచ ప్రముఖ కార్యనిర్వాహక పరిశోధన సంస్థ అయిన అమ్రోప్ నిర్వహించిన అధ్యయనంలో భారత్ ప్రజల తాజా మనోగతం ఆవిష్కృతమైంది. గ్లోబల్ సౌత్ దేశాలైన భారత్, చైనా, బ్రెజిల్‌తోపాటు పాశ్చాత్య దేశాలైన అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, పోలాండ్‌లో పని వైఖరిపై అమ్రోప్ తాజాగా అధ్యయనం జరిపింది.కష్టించి పనిచేయడం వల్లనే గుర్తింపు లభిస్తుందని, జీవితం సంతృప్తికరంగా ఉంటుందని, ఆశయం నెరవేరుతుందని భారతీయులు నమ్ముతున్నట్లు ఈ అధ్యయనంలో తేలింది. ఈ సర్వేలో 20 ఏళ్లు నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల బ్యాచిలర్ డిగ్రీ, అంతకంటే ఎక్కువ విద్యార్హత ఉన్న 8 వేల మంది నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రతి దేశం నుంచి వెయ్యి మంది సర్వేలో పాల్గొన్నారు.

**అధ్యయనంలోని ముఖ్యాంశాలు:**

**భారతీయుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతున్నాయి. 92 శాతం మంది పని చేయడంలోనే సంతోషం ఉందని అంటున్నారు. 73% మంది మంచి ఉద్యోగం, జీవితం ఉండాలని కోరుకుంటున్నారు. '75% మంది కష్టపడి పనిచేయడం సాధారణంగా మనిషి ధర్మమని నమ్ముతున్నారు. 42% మంది వారానికి 40 గంటలకు మించి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది ఫ్రాన్స్‌లో 16 శాతంగా ఉంది. 76 శాతం మంది భారతీయ నిపుణులు ఒక కంపెనీని నడిపించాలని లేదా తామే సొంతంగా ఒక సంస్థను నిర్వహించాలని కోరుకుంటున్నారు. జర్మనీలో ఇలాంటి వారు 36% కాగా, అమెరికాలో 49% మంది ఉన్నారు. తామేంటో నిరూపించుకునేలా పనిచేయాలని 73% మంది భారతీయులు అనుకుంటున్నారు. జర్మనీలో ఇలాంటి వారి సంఖ్య 41 శాతం మాత్రమే ఉంది. మన దేశంలో 84 శాతం మందికి చదువు, వ్యాపారం, ఉద్యోగం వంటి మంచి కెరీర్ ముఖ్యంగా భావిస్తున్నారు. 'పాశ్చాత్య దేశాల్లో మాత్రం 62% మంది తాము కుటుంబానికే ప్రాధాన్యత ఇస్తామని పేర్కొనడం గమనార్హం. ' రాజకీయ నాయకుడిగా ఉండేందుకు మాత్రం ప్రపంచ వ్యాప్తంగా 40 శాతం మంది ఇష్టపడటం లేదు.**






# టెస్టుల్లో అద్భుతం.. కానీ వన్డే, టీ20లలో ఇప్పటికీ అదే తీరు!



టీమిండియా స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ బ్యాటింగ్ తీరుపై భారత మాజీ ఆటగాడు సంజయ్ బంగర్ విమర్శలు గుప్పించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో పంత్ ఇంకా నేర్చుకునే దశలోనే ఉన్నాడని అన్నాడు. వన్డే, టీ20 క్రికెట్‌లో సరైన షాట్ల ఎంపిక విషయంలో ఇప్పటికీ అతడు తడబడుతుండటం ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నాడు.

అత్యంత ఖరీదైన ఆటగాడిగా

ఐపీఎల్-2025 మెగా వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఏకంగా రూ. 27 కోట్లకు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తద్వారా క్యాష్ రిచ్ లీగ్‌లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఈ ఉత్తరాఖండ్ వికెట్ కీపర్ బ్యాటర్ చరిత్ర సృష్టించాడు.

చెత్త ప్రదర్శన

అయితే, ఆట విషయంలో మాత్రం పంత్ తుస్సుమనిపించాడు. ఇప్పటి వరకు పది ఇన్నింగ్స్ 12.80 సగటుతో.. 99.22 స్ట్రైక్‌రేటుతో 128 పరుగులే చేశాడు. పంత్ ఐపీఎల్ ఆడటం మొదలుపెట్టిన నాటి (2016) నుంచి అతడి కెరీర్‌లో ఇదే అత్యంత చెత్త ప్రదర్శన అని చెప్పవచ్చు.

టెస్టుల్లో అద్భుతం.. కానీ వన్డే, టీ20లలో మాత్రం వేస్ట్!

లక్నో కెప్టెన్‌గా ఫర్వాలేదనిపిస్తున్నా.. బ్యాటర్‌గా, వికెట్ కీపర్‌గా పంత్ విఫలం కావడం తీవ్రమైన విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో కామెంటేటర్ సంజయ్ బంగర్ మాట్లాడుతూ.. "వైట్ బాల్ క్రికెట్‌ను పూర్తిగా అర్థం చేసుకోవడంలో పంత్ తడబడుతున్న విషయాన్ని మనం గుర్తించాల్సిన అవసరం ఉంది. 50, 20 ఓవర్ల ఫార్మాట్లో అతడి ఆట గొప్పగా లేదు. అయితే, టెస్టు క్రికెట్‌లో మాత్రం అతడొక అద్భుతమైన బ్యాటర్. సంప్రదాయ ఫార్మాట్లో అతడి ఆటకు పేరు పెట్టే పనేలేదు. కానీ ఈ ఐపీఎల్ సీజన్లో అతడు అవుటైన విధానం చూస్తుంటే.. స్కూప్ షాట్లు ఆడేందుకు అతడు విఫలయత్నం చేసిన తీరును గమనించవచ్చు" అని స్టార్ స్పోర్ట్స్ షోలో పేర్కొన్నాడు.

వారం పాటు వాయిదా

అదే విధంగా.. రిషభ్ పంత్ బ్యాటింగ్ టెక్నిక్ సరిగా లేదని సంజయ్ బంగర్ ఈ సందర్భంగా విమర్శించాడు. తనలోని అత్యుత్తమ బ్యాటర్ ఆడే విధానాన్ని పంత్ మర్చిపోయాడని.. అందుకే ఇలా విఫలమవుతున్నాడని అభిప్రాయపడ్డాడు. కాగా ఐపీఎల్-2025లో పంత్ సారథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ ఇప్పటికి పదకొండు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని.. ఐదు గెలిచి.. ఆరింట ఓడింది. తద్వారా పది పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతోంది. ఇక భారత్- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్-2025ని వారం పాటు వాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే.

టీమిండియా తరఫున ఇలా..

టెస్టుల్లో రిషభ్ పంత్‌కు మెరుగైన రికార్డు ఉంది. ఇప్పటికి 43 మ్యాచ్‌లు ఆడి 2948 పరుగులు చేశాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ ఖాతాలో ఆరు టెస్టు సెంచరీలు ఉన్నాయి. అయితే, వన్డేల్లో 31 మ్యాచ్‌లలో కలిపి పంత్ కేవలం 871 పరుగులు మాత్రమే చేయగలిగాడు. 76 అంతర్జాతీయ టీ20లలో కలిపి 1209 పరుగులు సాధించగలిగాడు. ఇక ఐపీఎల్‌లో మొత్తంగా 122 మ్యాచ్‌లు పూర్తి చేసుకుని 3412 రన్స్ తన ఖాతాలో జమ చేసుకున్నాడు.

# భారత్‌లో WTC ఫైనల్-2027!.. ఐసీసీ నిర్ణయం?



2021లో ట్రోఫీ తో కోహ్లి

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2027 ఫైనల్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వబోతోందా?.. అంటే భారత క్రికెట్ నియంత్రణ మండలి వర్గాల నుంచి అందుకు అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ మెగా మ్యాచ్‌ను నిర్వహించేందుకు తాము ఆసక్తిగా ఉన్నట్లు బీసీసీఐ.. అంతర్జాతీయ క్రికెట్ మండలి కి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం.

## మేము నిర్వహిస్తాం

గత నెలలో జింబాబ్వే వేదికగా ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌కు భారత్ తరఫున అరుణ్ ధుమాల్ హాజరయ్యారు. ఈ క్రమంలో చర్చల్లో భాగంగా డబ్ల్యూటీసీ ఫైనల్ నిర్వహణ పట్ల బీసీసీఐకి ఆసక్తి ఉందన్న విషయాన్ని ఆయన ఐసీసీ అధికారులకు చెప్పినట్లు 'ది గార్డియన్' కథనం పేర్కొంది.కాగా 2019లో తొలిసారిగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌ను ఆరంభించారు. ఇప్పటికి ఈ ఐసీసీ టోర్నీకి సంబంధించి మూడు సీజన్లు (2019-2021, 2021-23, 2023-25)ముగిశాయి. ఇందులో తొలి రెండు ఎడిషన్లలో టీమిండియా ఫైనల్‌కు వెళ్లింది.

ఈసారి అదీ లేదు

అయితే, 2021 టైటిల్ పోరులో న్యూజిలాండ్ చేతిలో.. అదే విధంగా 2023 ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఇక 2023-25 సీజన్‌లో మాత్రం భారత జట్టు ఫైనల్‌కు చేరలేకపోయింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో 3-0తో వైట్‌వాష్ కావడం.. ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో 3-1తో ఓడిపోవడం ఇందుకు ప్రధాన కారణం.

## మూడూ ఇంగ్లండ్‌లోనే

ఈ క్రమంలో టీమిండియాపై పైచేయి సాధించిన ఆస్ట్రేలియా- సౌతాఫ్రికాతో కలిసి డబ్ల్యూటీసీ-2025 ఫైనల్‌కు చేరింది. ఇక ఇప్పటి వరకు డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌లన్నింటికీ ఇంగ్లండ్ ఆతిథ్యమిచ్చింది.సౌతాంప్టన్‌లోని రోజ్ బౌల్‌లో 2021, ది ఓవల్ మైదానంలో 2023 ఫైనల్‌ను నిర్వహించారు. ఈసారి ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో ఆసీస్- ప్రొటిస్ జట్లు టైటిల్ కోసం తలపడబోతున్నాయి. ఈ మెగా మ్యాచ్ తర్వాత టీమిండియా- ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టులతో డబ్ల్యూటీసీ 2025-27 సీజన్ ఆరంభం కానుంది.ఈ నేపథ్యంలో ఈసారి భారత్ ఫైనల్ చేరితే తాము ఆ మ్యాచ్‌ను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు బీసీసీఐ ఐసీసీకి తెలియజేసినట్లు సమాచారం. ఈ మేరకు.. "ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ల సమావేశంలో డబ్ల్యూటీసీ ఫైనల్ 2027 బిడ్‌కు సంబంధించి భారత్ తమ ఆసక్తిని తెలియజేసింది.అరుణ్ సింగ్ ధుమాల్ బీసీసీఐ తరఫున ఐసీసీ ముందు ఈ ప్రతిపాదన ఉంచారు. ప్రస్తుతం ఐసీసీ చైర్మన్‌గా.. బీసీసీఐ మాజీ కార్యదర్శి జై షా ఉన్నారు. కాబట్టి భారత్‌కు ఈ బిడ్ దక్కే అవకాశం ఉంది" అని ది గార్డియన్ పేర్కొంది.

## ఐసీసీ నిర్ణయం ఏమిటి?

డబ్ల్యూటీసీ ఫైనల్-2027 వేదికను భారత్‌కు తరలించే విషయంలో ఐసీసీ మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. టీమిండియా ఈ మెగా మ్యాచ్‌కు అర్హత సాధిస్తే ఫర్వాలేదు..

అలా కాని పక్షంలో భారత్‌లో ఈ మ్యాచ్‌కు ఊహించిన స్థాయిలో ఆదరణ లభించదని ఐసీసీ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

అదే ఇంగ్లండ్‌లో అయితే.. వేసవిలో కౌంటీలతో పాటు ఈ మెగా పోరును వీక్షించేందుకు ప్రేక్షకులు స్టేడియానికి తరలివస్తారనే యోచనలో ఉన్నట్లు సమాచారం. కాబట్టి ఇంగ్లండ్‌నే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు సరైన వేదికగా ఐసీసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈసారి టీమిండియా ఫైనల్‌కు చేరకపోవడంతో ఇంగ్లండ్ బోర్డుకు టికెట్ల రూపేణా వచ్చే ఆదాయం భారీగా తగ్గినట్లు వార్తలు వచ్చాయి. దాదాపు రూ. 45 కోట్లు మెరిలిబోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) నష్టపోయినట్లు కథనాలు వచ్చాయి.

# టీమిండియా కెప్టెన్‌గా అతడే ఉండాలి: అనిల్ కుంబ్లే



టెస్టుల్లో గత సిరీస్‌లలో వరుస పరాభవాలు చవిచూసిన టీమిండియా.. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ -2025 ఫైనల్‌కు దూరమైంది. ఈ క్రమంలో డబ్ల్యూటీసీ తాజా ఎడిషన్‌ను విజయంతో ఆరంభించాలని పట్టుదలగా ఉంది. ఇక 2025-27 సీజన్లో భాగంగా తొలుత ఇంగ్లండ్ తో తలపడనుంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 20 నుంచి ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. అయితే, ఈ కీలక సిరీస్‌కు రోహిత్ శర్మ అందుబాటులో ఉంటాడని.. అతడినే కెప్టెన్‌గా కొనసాగిస్తారని తొలుత వార్తలు వచ్చాయి. కానీ అనూహ్యంగా రోహిత్ బుధవారం అధికారికంగా టెస్టులకు వీడ్కోలు పలికాడు.

## రేసులో నలుగురు!

ఈ నేపథ్యంలో టీమిండియా టెస్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ వారసుడు ఎవరన్న అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. యువ ఆటగాళ్లు శుబ్‌మన్ గిల్, రిషభ్ పంత్ లకు అవకాశం ఇవ్వాలని కొంత మంది మాజీలు సూచిస్తుంటే.. మరికొంత మంది మాత్రం సీనియర్లైన కేఎల్ రాహుల్ లేదా పేస్‌దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రాకు పగ్గాలు ఇవ్వాలంటున్నారు.

కాగా బుమ్రా ఇటీవలి కాలంలో ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడిపై పనిభారం పడకుండా ఉండేందుకు వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కూడా తొలగించాలని బోర్డు భావిస్తున్నట్లు సమాచారం. ఇలాంటి తరుణంలో భారత దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే మాత్రం బుమ్రాకు మద్దతుగా నిలిచాడు.

టీమిండియా కెప్టెన్‌గా అతడే ఉండాలి

ఇంగ్లండ్‌తో సిరీస్‌కు బుమ్రాను కెప్టెన్‌గా నియమించాలని బీసీసీఐకి సూచించాడు. ఈ మేరకు.. "ఫాస్ట్ బౌలర్‌గా సుదీర్ఘకాలం కొనసాగడం అంత సులువేమీ కాదు. గాయాల బెడద వేధిస్తూనే ఉంటుంది.

ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత చాన్నాళ్లు విరామం తీసుకున్న అనంతరం బుమ్రా మళ్లీ ఐపీఎల్‌తో తిరిగి ఆటలో అడుగుపెట్టాడు. అతడికి ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయన్న మాట వాస్తవమే.

అయితే, కనీసం ఇంగ్లండ్‌తో సిరీస్‌లో మాత్రం కెప్టెన్‌గా అతడికే బాధ్యతలు అప్పగించండి. ఆ తర్వాత ఫిట్‌నెస్ విషయంలో సమస్యలు తలెత్తితే ఆ తర్వాత పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోండి" అని కుంబ్లే ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫోతో పేర్కొన్నాడు.

కాగా బుమ్రాపై పనిభారం తగ్గించే క్రమంలో ఇంగ్లండ్‌లో అత్యధికంగా మూడు మ్యాచ్‌లలో మాత్రమే అతడిని ఆడించాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు వార్తలు వినిపించాయి. కాబట్టి ఒకవేళ అతడిని కెప్టెన్‌ను చేస్తే.. మధ్యలోనే మరొకరిని సారథిగా నియమించాల్సి వస్తుందనే కారణంతో.. బుమ్రా పేరును పరిగణనలోకి తీసుకోవడం లేదని సమాచారం.

## ఐదు టెస్టులూ ఆడకపోతే ఏంటి?

అయితే, బుమ్రా నిజంగానే ఇంగ్లండ్‌లో ఐదు టెస్టులూ ఆడకపోవచ్చన్న కుంబ్లే.. కెప్టెన్‌గా నియమించేందుకు అదేమీ అడ్డుకాకపోవచ్చని పేర్కొన్నాడు. బుమ్రా గైర్హాజరీలో వైస్ కెప్టెన్ సారథిగా బాధ్యతలు తీసుకుంటాడని.. ఇందులో ఎలాంటి సమస్యా ఉండదని అభిప్రాయపడ్డాడు. కాగా బుమ్రా గతంలో ఇంగ్లండ్ పర్యటనలో కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇటీవల ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా రోహిత్ శర్మ గైర్హాజరీలో సారథిగా బాధ్యతలు నిర్వర్తించాడు. కెప్టెన్‌గా.. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో భారత్‌ను గెలిపించిన ఈ రైటార్మ్ పేసర్.. సిడ్నీ టెస్టులో మాత్రం జట్టుకు విజయం అందించలేకపోయాడు. ఇక టీమిండియా గత రెండు టెస్టు సిరీస్‌లలో ఘోర ఓటమి చవిచూసిన విషయం తెలిసిందే. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో కనీవినీ ఎరుగని రీతిలో 3-0తో వైట్‌వాష్‌కు గురికావడం సహా.. ఆసీస్ పర్యటనలో పదేళ్ల తర్వాత బోర్డర్- గావస్కర్ ట్రోఫీ(3-1)ని చేజార్చుకుంది. ఈ రెండు సిరీస్‌లలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా, ఆటగాడిగా పూర్తిగా విఫలమయ్యాడు.

# పాకిస్తాన్‌కు అంత సీన్ లేదు.. త్వరలోనే ఐపీఎల్ మళ్లీ మొదలు: గంగూలీ



ఐపీఎల్-2025 ని వాయిదా వేస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి తీసుకున్న నిర్ణయాన్ని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్వాగతించాడు. దేశ సరిహద్దుల వెంబడి నెలకొన్న యుద్ధ పరిస్థితుల దృష్ట్యా బోర్డు సరిగ్గా స్పందించిందని పేర్కొన్నాడు. అయితే, త్వరలోనే ఈ మెగా టోర్నీ మళ్లీ మొదలవుతుందని ధీమా వ్యక్తం చేశాడు.

## దాయాది దుశ్చర్యలు

పాకిస్తాన్‌కు ఎక్కువ కాలం పోరాడే శక్తి లేదని.. కాబట్టి త్వరలోనే పరిస్థితులు చక్కబడతాయని గంగూలీ ఈ సందర్భంగా పేర్కొన్నాడు. కాగా పహల్గామ్ ఉగ్రదాడికి బదులు తీర్చుకునేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని దాదాపు తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది.

ఉగ్రవాదులను ఏరివేసే క్రమంలో భారత్ చేపట్టిన ఈ చర్యను దాయాది జీర్ణించుకోలేకపోతోంది. అందుకే అనుచితంగా దాడులకు తెగబడుతోంది. ఈ క్రమంలో దాయాది పాక్ దుశ్చర్యలకు భారత్ గట్టి సమాధానిమిస్తోంది. దీంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారి.. రణరంగాన్ని తలపిస్తోంది. ముఖ్యంగా సరిహద్దుల వెంబడి పాక్ ఎక్కువగా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతూ.. సామాన్యులు, సైనిక స్థావరాలను టార్గెట్ చేస్తోంది. భారత్ ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ఈ నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్‌లో ఉన్న ధర్మశాల స్టేడియంలో గురువారం పంజాబ్ కింగ్స్- ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ అర్ధంతరంగా ఆగిపోయింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వారం రోజుల పాటు లీగ్‌ను వాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది.

## పాకిస్తాన్‌కు అంత సీన్ లేదు

ఈ పరిణామాలపై స్పందించిన బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. "యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ బీసీసీఐ భారత, విదేశీ ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ?త్వరలోనే లీగ్ మళ్లీ మొదలు కావాలని ఆకాంక్షిద్దాం. ప్రస్తుతం టోర్నీ ప్లే ఆఫ్స్ దశలో ఉంది. ఇలాంటి తరుణంలో ధర్మశాల, చండీగఢ్, ఢిల్లీ, రాజస్తాన్, జైపూర్ వంటి ప్రాంతాలు మినహా.. మిగతా చోట్ల ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం ఉంది. కాలక్రమేణా పరిస్థితులు చక్కబడతాయనే విశ్వాసం ఉంది. ఎందుకంటే పాకిస్తాన్ ఇలాంటి పరిస్థితులను, ఒత్తిడిని ఎక్కువ కాలం భరించలేదు. ఆ దేశానికి అంతటి సామర్థ్యం లేదు. కాబట్టి బీసీసీఐ కచ్చితంగా ఐపీఎల్-2025ని పూర్తి చేస్తుంది" అని గంగూలీ ధీమా వ్యక్తం చేశాడు.

## సురక్షితంగా ఢిల్లీకి

ఇదిలా ఉంటే.. ధర్మశాలలో మ్యాచ్ రద్దు కాగానే.. బీసీసీఐ పంజాబ్- ఢిల్లీ ఆటగాళ్లను సురక్షితంగా ఢిల్లీకి చేర్చింది. అత్యంత భద్రత నడుమ వందే భారత్ రైలులో ఆటగాళ్లను తరలించింది. కాగా మార్చి 22న మొదలైన ఐపీఎల్-2025లో ఇప్పటికి 57 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ రేసులో ముందున్నాయి. మరోవైపు.. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలిమినేట్ అయిపోయాయి. మిగతా మ్యాచ్‌లలో ఢిల్లీ, కోల్‌కతా, లక్నో జట్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి.

# మిగిలిన మ్యాచ్‌లు మేము నిర్వహిస్తాం: బీసీసీఐకి ఆఫర్!




ధర్మశాల స్టేడియం

ఐపీఎల్-2025 లో మిగిలిన మ్యాచ్‌ల నిర్వహణ ఎప్పుడన్న అంశంపై క్రీడా వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికి ఈ సీజన్‌లో లీగ్ దశలో భాగంగా 58 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. అయితే, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో టోర్నీ వాయిదా పడిన విషయం తెలిసిందే.

అందుకే వాయిదా

ఓవైపు యుద్ధం జరుగుతుండగా.. మరోవైపు వినోదం కోసం ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించడం సరికాదని భావిస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వానికి, సైన్యానికి మద్దతుగా నిలిచే క్రమంలో వారం రోజుల పాటు ఐపీఎల్-2025ని వాయిదా వేస్తున్నట్లు శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు బీసీసీఐని సంప్రదించినట్లు సమాచారం. ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో మిగిలిన పదహారు మ్యాచ్‌లకు తాము ఆతిథ్యం ఇస్తామని ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది.

మిగిలిన మ్యాచ్‌లు మేము నిర్వహిస్తాం

ది గార్డియన్ కథనం ప్రకారం.. ఈసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రిచర్డ్ గౌల్డ్ బీసీసీఐ అధికారులను సంప్రదించి.. ఐపీఎల్-2025లో మిగిలిన మ్యాచ్‌ల నిర్వహణ గురించి ప్రతిపాదనలు చేశారు. బీసీసీఐకి అభ్యంతరం లేకపోతే తమ దేశంలో ఈ మ్యాచ్‌లను నిర్వహిస్తామని తెలిపారు. "వారం రోజుల తర్వాత కూడా ఐపీఎల్-2025ను పునఃప్రారంభించేందుకు పరిస్థితులు అనుకూలించకపోతే.. ఈసీబీ ఆ బాధ్యత తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. సెప్టెంబరులో మిగిలిన మ్యాచ్‌లను తాము పూర్తి చేస్తామని ఈసీబీ వర్గాలు వెల్లడించాయి" అని ది గార్డియన్ పేర్కొంది. కాగా మార్చి 22న మొదలైన ఐపీఎల్ పద్దెనిమిదవ ఎడిషన్ మే 25తో ముగియాల్సి ఉంది. అయితే, సరిహద్దులో ఉద్రిక్తతల నేపథ్యంలో ధర్మశాలలో మే 8 నాటి పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ మధ్యలోనే రద్దు చేశారు. ఈ క్రమంలో టోర్నీని నిరవధికంగా వాయిదా వేస్తారనే వార్తలు రాగా.. వారం పాటు నిలిపివేస్తున్నట్లు పేర్కొంది.

ఢిల్లీకి చేరుకున్నారు

ఇదిలా ఉంటే.. పంజాబ్- ఢిల్లీ ఆటగాళ్లతో సహా సహాయక సిబ్బంది మొత్తాన్ని వందే భారత్ రైలులో జలంధర్ నుంచి ఢిల్లీకి సురక్షితంగా తరలించారు. ఇక కొంత మంది విదేశీ ఆటగాళ్లు స్వదేశాలకు వెళ్లాలని భావిస్తుండగా.. ఫ్రాంఛైజీలు అందుకు సంబంధించి ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు.. దాడులకు బరితెగించిన పాకిస్తాన్‌కు భారత్ దీటుగా సమాధానం ఇస్తుండటంతో దాయాది ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ సూపర్ లీగ్-2025ని ఇప్పటికైతే నిలిపివేస్తున్నట్లు పాక్ క్రికెట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది.

# Cinema

## సవాల్ విసిరే పాత్రలకే సై!



బాలీవుడ్ లో అనన్యా పాండే కెరీర్ మూడు పువ్వులు..ఆరు కాయలుగా సాగిపోతుంది. జయాపజయాలను బ్యాలెన్స్ చేస్తూ ముందుకెళ్తుంది. టాలీవుడ్ లో కలిసి రాలేదు కానీ, బాలీవుడ్ లో మాత్రం మంచి కెరీర్ ని బిల్డ్ చేసుకుంటుంది. ఇటీవలే 'కేసరి చాప్టర్ 2'తో మరో సక్సెస్ ఖాతాలో వేసుకుంది. ఇందులో అమ్మడి పాత్రకు మంచి పేరొచ్చింది. నటనకు ఆస్కారం ఉన్న రోల్ కావడంతోనే ఇది సాధ్యమైంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా అనన్యా పాండేలో చాలా మార్పులు తీసుకొచ్చినట్లు ఆమె మాటల్లో కనిపిస్తుంది. కథల విషయంలో ఎలా వ్యవహరించాలి? అన్నది ఈ సినిమా ఓ అవగాహన ఇచ్చిందని తెలిపింది. 'బ్యాడ్ న్యూ'జ్, 'కాల్ మీ బె' లాంటి చిత్రాల్లో ఇప్పటి వరకూ తాను చేసినవి కేవలం కామెడీ పాత్రలని... గ్లామరస్ పాత్రల్లో నటిస్తే కేవలం అనుభూతి మాత్రమే వస్తుందదంది. కానీ 'కేసరి' లాంటి సినిమాలో సవాల్ విసిరే పాత్ర చేస్తే అసలైన నటి బయటకు వచ్చిందని అభిప్రాయపడింది. అది సవాల్ గా ఉండాలి తప్ప సునాయాసంగా ఉండకూడదంది. శక్తి వంతమైన పాత్రలు పోషించినప్పుడే ఏ నటిలోనైనా అసలైన నటి బయటకు వస్తుందని తెలిసింది. కెరీర్ కొత్తలో ఇలాంటివి తెలియక తప్పులు జరగడం సహజమైనా? ఇప్పుడున్న పోటీలో అలాంటి తప్పులు ఆరం భంలో కూడా చేయకూడదని అభిప్రాయపడింది. అలాంలా చేస్తే అవకాశాలు రావడం కష్టమంది. మొత్తానికి అనన్యలో చాలా మార్పులు కనిపిస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో ఎంతో దూకుడుగా వ్యవరించిన అమ్మడు ఇప్పుడా దూకుడు కూడా తగ్గించింది. ప్రొఫెషనల్ కెరీర్ లోనే కాదు...పర్సనల్ కెరీర్ లోనే అనన్య లో చాలా మార్పులొచ్చాయని ఆమె ని దగ్గర నుంచి చూసే స్నేహితులు అభిప్రాయపడుతున్నారు. మార్పు మంచిదే కదా. 'లైగర్' సినిమాతో అనన్యా పాండే టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే.



## వీడీ14: పోస్టర్ తోనే కిక్కిచ్చారుగా..



విజయ్ దేవరకొండ బర్త్ డే సందర్భంగా ఫ్యాన్స్ కు %ఎఠ%14 మేకర్స్ మంచి కిక్కిచ్చారు. అతని కొత్త సినిమాకు సంబంధించి టీమ్ ఈ రోజు ఓ స్టన్నింగ్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో "దేవుళ్ల అతనికి శక్తినిచ్చారు, యుద్ధం అతనికి లక్ష్యాన్నిచ్చింది" అనే ట్యాగ్‌లైన్‌తో విజయ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించాడు. రాహుల్ సంకృత్యాయన్ డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ సినిమా మైత్రి మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు నిర్మిస్తున్నాయి.

'వీడీ14' పోస్టర్ తోనే అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ ఫిట్నెస్ చూస్తుంటే రణరంగంలో ఓ యోధుడిలా కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాను సూచిస్తోంది. "దేవుళ్ల అతనికి శక్తినిచ్చారు, యుద్ధం అతనికి లక్ష్యాన్నిచ్చింది" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథాంశంపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, వీడీ14 ట్రెండ్‌గా మారింది. సినిమా టీమ్ విజయ్ దేవరకొండకు బర్త్‌డే విషెస్ తెలియజేస్తూ ఈ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. రాహుల్ సంకృత్యాయన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు, ఈ సినిమా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోందని సమాచారం. మైత్రి మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో భూషణ్ కుమార్, కృషన్ కుమార్, శివ్ చానన, నీరజ్ కల్యాణ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మొదలైనట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ ఈ సినిమా కోసం ఓ కొత్త లుక్‌లో సిద్ధమవుతున్నాడు. సినిమాలో అతను ఓ యోధుడి పాత్రలో కనిపించనున్నాడని, ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లతో అభిమానులను ఆకట్టుకుంటాడని టాక్. విజయ్ గత సినిమాలైన 'ఫ్యామిలీ స్టార్', 'ఖుషి' మిక్స్‌డ్ రెస్పాన్స్‌ను సాధించాయి, కానీ 'వీడీ14'తో మరోసారి బాక్సాఫీస్ షేక్ చేయాలని అతను భావిస్తున్నాడు.

ఈ సినిమా 2026 సమ్మర్‌లో రిలీజ్ కానుందని అంటున్నారు. సోషల్ మీడియాలో విజయ్ దేవరకొండ బర్త్‌డే సెలబ్రేషన్స్, 'వీడీ14' పోస్టర్‌తో సందడి చేస్తున్నాయి. ఇక రౌడీ స్టార్ ట్యాగ్‌తో అభిమానులు విషెస్ వెల్లువెత్తిస్తున్నారు.

ఈ సినిమా కోసం అతను ఫిట్‌నెస్‌పై ఎక్కువ దృష్టి పెట్టాడని, రాహుల్ సంకృత్యాయన్ అతని ఎనర్జీని సరైన విధంగా వాడుకునేలా స్క్రిప్ట్ రెడీ చేశాడని సమాచారం. మొత్తంగా, 'వీడీ14' పోస్టర్, ట్యాగ్‌లైన్ అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తిస్తున్నాయి.

## 'సింగిల్' బాక్సాఫీస్.. మొదటి రోజే సెన్సేషనల్ కలెక్షన్స్




శ్రీ విష్ణు హీరోగా తెరకెక్కిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ 'సింగిల్' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ప్రారంభాన్ని సాధించింది. కార్తిక్ రాజు దర్శకత్వం వహించిన ఈ కామెడీ రైడ్ రిలీజ్ అయిన మొదటి రోజే 4.15 కోట్ల రూపాయల గ్రాస్‌ను వసూలు చేసి యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ లో సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. అల్లూ అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, కాల్యా ఫిలింస్ బ్యానర్లపై వచ్చిన ఈ సినిమాకు మొదటి నుంచి మంచి బజ్ కనిపించింది. టీజర్స్, ట్రైలర్స్ నుంచే ఈ సినిమా అంచనాలను పెంచింది. శ్రీ విష్ణు, వెన్నెల కిషోర్ కాంబినేషన్ లో వచ్చే కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా యంగ్ ఆడియన్స్ మాత్రమే కాదు, ఫ్యామిలీ ప్రేక్షకులు కూడా థియేటర్లకు రావడం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. సిటీ ఆడియన్స్ లోనే కాకుండా, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే రికార్డ్ అయ్యాయి. బుక్‌మైషోలో 24 గంటల్లో 50,000కు పైగా టిక్కెట్లు అమ్ముడవ్వడం, డే 2లో కూడా ఇదే జోరు కొనసాగడం చూస్తే వీకెండ్‌లో మరింత పెద్ద నంబర్లు రాబట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రత్యేకంగా ఆదివారం కలెక్షన్లు ఎక్కువయ్యే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా చెప్పాలంటే, ఈ సినిమా మాస్, యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ అందరిని ఆకట్టుకుంటూ, అన్ని కేంద్రాల్లో మంచి ఆక్యుపెన్సీని సాధిస్తోంది. ఈ సమయంలో, థియేట్రికల్ మార్కెట్ సంక్లిష్టంగా ఉన్నా కూడా 'సింగిల్' కేవలం పాజిటివ్ మౌత్ టాక్, ఫన్ ఫుల్ కంటెంట్, ఆకర్షణీయమైన పెర్ఫార్మెన్స్‌లతోనే ఈ స్థాయిలో రాణించడం విశేషం. శ్రీచరణ్ పాకాల సంగీతం, విభిన్న స్క్రీన్‌ప్లే కూడా సినిమాకు అదనపు బలంగా నిలిచాయి. ముఖ్యంగా లైట్ కామెడీని ఇష్టపడే ప్రేక్షకులకీ, శ్రీ విష్ణు కామెడీ టైమింగ్ చూడడానికి వచ్చిన ఫ్యాన్స్‌కీ ఈ సినిమా కిక్కిచ్చేసింవిష్ణు కామెడీ టైమింగ్ చూడడానికి వచ్చిన ఫ్యాన్స్‌కీ ఈ సినిమా కిక్కిచ్చేది. ఈమధ్య కాలంలో ఫ్యామిలీ ఆడియెన్స్ మొత్తం కలిసి చూసే సినిమాలు అంతగా క్లిక్ కాలేదు. కానీ ఇప్పుడు సింగిల్ మూవీ అన్ని వర్గాల ఆడియెన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఇక శ్రీవిష్ణు కంటెంట్ కింగ్ అని మరోసారి నిరూపించాడు. సమ్మర్ లో పెద్దగా పోటీ ఇచ్చే సినిమాలు కూడా లేకపోవడంతో సినిమా వీకెండ్ తరువాత కూడా హాలిడేస్ ను యూజ్ చేసుకునే అవకాశం ఉంది.

## కంగన కోసం గ్లోబల్ బ్యూటీ దిగొస్తుందా!



బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ హాలీవుడ్ ఎంట్రీ కి రెడీ అవుతోంది. కంగన ప్రధాన పాత్రలో - బ్లెస్డ్ బి ది ఈవిల్ - అనే ఇంగ్లీష్ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నాయి. కంనగ కోసం లయన్ మూవీస్ ప్రత్యేకంగా సిద్ధం చేసిన స్క్రిప్ట్ ఇది. గర్భస్రావం తర్వాత బిడ్డను కోల్పోయిన బాధలో ఓ జంట ఉంటుంది. మళ్లీ కొత్త జీవితం ప్రారంభించాలనుకుంటున్న వారిని ఓ దుష్ట శక్తి ఎలాంటి తిప్పలు పెడుతుంది అనే కథాంశం చుట్టూ తిరుగుతుంది. అతీంద్రియ శక్తులు...జానపద కథల నేపథ్యంలో అనురాగ్ రుద్ర తెరెక్కిస్తున్నాఉ. టైలర్ పోసీ, స్కార్లెట్ రోజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ వేసవిలోనే చిత్రాన్ని న్యూయార్క్ లో ప్రారంభించా లనుకుం టున్నారు. అమెరికాలోని చిత్ర నిర్మాణాలకు ట్రంప్ విధించిన టారిఫ కు సంబంధించిన పనులు పూర్తయిన వెంటనే లాంచింగ్ కార్యక్రమం ఉంటుంది. అయితే ఈ సినిమా లో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా కూడా నటిస్తుందనే ప్రచారం బాలీవుడ్ లో మొదలైంది. ఇంగ్లీష్ లో చేస్తోన్న చిత్రం కావడం తో కంగన పీసీని ఓ గెస్ట్ రోల్ పోషించమని రిక్వెస్ట్ చేసిందట. పీసీ కూడా నో చెప్పలేదని సమాచారం. సమయం దొరికితే కచ్చితంగా చేస్తామని మాట ఇచ్చిందట. ఈ సినిమా షూటింగ్ అంతా కూడా న్యూయార్క్ లోనే ఉంటుంది. ప్రారంభోత్సవం కూడా అక్కడే జరుగుతుంది. కాబట్టి పీసీ కి పెద్దగా సమస్య ఉండదు. ఎందుకంటే ప్రియాంక చోప్రా కాపురం కూడా న్యూయార్క్ లోనే ఉంటుంది. ఈ మధ్యనే ఎస్ ఎస్ ఎంబీ 29 సినిమాకు ఒకే చెప్పడంతో హైదరాబాద్ వచ్చి వెళ్తుంది. ప్రస్తుతం షూటింగ్ లేకపోవడంతో ప్రియాంక అమెరికాలోనే ఉంది. జూన్ నుంచి కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. మళ్లీ అప్పుడు ఇండియాకు వచ్చే అవకాశం ఉంది. ఈ లోగా కంగన సినిమా ప్రారంభోత్సవం జరగుతుందని తెలుస్తుంది.

## 'సింగిల్స్'తో హాట్ లేడీ ఇక ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా?



డబుష్మాష్ వీడియోలతో నెట్టింట పాపులర్ అయిన ఢిల్లీ భామ కేతికశర్మ. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్‌గా మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్న కేతిక వెర్సటైల్ డైరెక్టర్ పూరి దృష్టిని ఆకర్షించి తొలి అవకాశాన్ని దక్కించుకుంది. పూరి తనయుడు ఆకాష్ పూరి హీరోగా నటించిన %-%రొమాంటిక్%-% మూవీతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. కానీ తొలి మూవీతో హాట్ బేబీగా గుర్తింపుని తెచ్చుకుందే కానీ హిట్‌ని మాత్రం దక్కించుకోలేకపోయింది. హాటీగా పూర్తి ఎఫర్ట్ పెట్టినా కథ, కథనాలు ఆకట్టుకోలేకపోవడంతో కేతికకు తొలి అడుగులోనే పరాభవం ఎదురైంది.

ఆ తరువాత నాగశౌర్యతో చేసిన - లక్ష్య - , వైష్ణవ్ తేజ్‌తో చేసిన - రంగ రంగ వైభవంగ - కూడా అదే కోలలో చేరి కేతికని తవ్రంగా నిరాశకు గురి చేసింది. పవర్‌స్టార్‌తో కలిసి సాయిధరమ్ తేజ్ చేసిన - బ్రో - కూడా కేతిక కెరీర్‌ని ట్రాక్‌లో పెట్టలేకపోయింది. అయితే ఇటీవల నితిన్ నటించిన - రాబిన్ హుడ్%-%లో %-%అదిదా సర్‌ప్రైజ్ - అంటూ ఐటమ్ నంబర్‌లో హీటెక్కించింది. శేఖర్ మాస్టర్ వివాదాస్పద స్టెప్పులతో వార్తల్లో నిలిచింది. సినిమా హిట్ కాకపోయినా కేతికని మాత్రం వార్తల్లో నిలిపేలా చేసింది.

అయితే కేతిక ఐటమ్ నంబర్లకే పరిమితమా? హీరోయిన్‌గా సక్సెస్‌ని దక్కించుకోలేదా? అనే కామెంట్‌లు వినిపించాయి. ఎంతగా ప్రయత్నించినా తనకు కమర్షియల్ విజయం లభించకపోవడంతో కేతిక కూడా కొంత నిరుత్సాహానికి గురైంది. అయితే తాజాగా శ్రీవిష్ణుతో కలిసి చేసిన - సింగిల్ - రీసెంట్‌గా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హీట్ సమ్మర్‌లో కూల్‌హిట్‌గా నిలిచి శ్రీవిష్ణుతో పాటు కేతికకు, - లవ్ టుడే - ఫేమ్ ఇవానకు మంచి విజయాన్ని అందించింది.

చాలా రోజుల తరువాత కేతిక శర్మకు - సింగిల్ - తో సక్సెస్ లభించింది. దీంతో హాట్ లేడీగా పేరు తెచ్చుకున్న కేతిక ఇక ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా? అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న సింగిల్ వసూళ్ల పరంగానూ మంచి ఫిగర్లని నమోదు చేస్తుండటంతో ఇక కేతిక కెరీర్ టర్న్ అయినట్టేనని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

ఈ మూవీ తరువాత కేతిక తమిళ డైరెక్టర్ రాజేష్ ఎం.సెల్వ డైరెక్షన్‌లో ఓ మూవీ చేస్తోంది. ఇది కూడా హిట్ అనిపించుకుంటే తెలుగులో కేతికకు ఇక తిరుగుండదన్నమాటే.

## ఇదేం స్పీడ్ నాని?.. ఆ డైరెక్టర్ తోనే మళ్లీ..



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని స్పీడ్ ఇప్పుడు మామూలుగా లేదని చెప్పాలి. వరుస సినిమాలతో ఓ రేంజ్ లో దూసుకుపోతున్నారు. ఓ మూవీ సెట్స్ పై ఉండగానే.. మరొకటి లైనప్ లోకి యాడ్ చేస్తున్నారు. నాన్ స్టాప్ షూటింగ్స్ లో పాల్గొంటూ బిజీగా గడుపుతున్నారు. అదే సమయంలో వరుస హిట్స్ అందుకుంటున్నారు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న నాని.. రీసెంట్ గా హిట్ -3 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. నెవ్వర్ బిఫోర్ అవతార్ లో కనిపించిన ఆయన.. తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించారు. వరుసగా నాలుగో హిట్ ను తన ఖాతాలో వేసుకుని సత్తా చాటారు నేచురల్ స్టార్. కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న నాని.. ఆ తర్వాత శ్రీకాంత్ తెరకెక్కించనున్న ప్యారడైజ్ మూవీని పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత సుజీత్ సినిమాను స్టార్ట్ చేయనున్నారు. అలా వరుసగా వివిధ సినిమాలను లైన్ లో పెట్టేశారు నాని.

అయితే ఆయన.. హిట్-3 డైరెక్టర్ శైలేష్ కొలనుతో మరో మూవీ చేయనున్నారు. రీసెంట్ గా హిట్ 3 సక్సెస్ మీట్ జరగ్గా.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. కచ్చితంగా శైలేష్ తో మరో సినిమా ఉంటుందని తెలిపారు. కానీ ఈ సారి హిట్ 3 లాంటి మూవీ కాదని క్లారిటీ ఇచ్చారు. ఫుల్ కామెడీ ఎంటర్టైనర్ తో తామిద్దరం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చెప్పారు. రీసెంట్ గా శైలేష్ స్టోరీ లైన్ చెప్పినట్లు వెల్లడించారు. ఆ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుందో ఇంకా తెలియదని అన్నారు. కానీ సినిమా మాత్రం బాగుంటుందని అప్పుడే చెప్పేశారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో హిట్ 3 కాంబినేషన్ లో నాన్ వైలెన్స్ మూవీ లోడింగ్ అంటూ అనేక మంది నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

ఇక దసరా సినిమాకు గాను తనలో మాస్ ను బయటపెట్టిన నాని.. ఇప్పుడు హిట్-3 సినిమాలో అటు మాస్.. ఇటు వైలెన్స్ రెండూ చూపించారు. అప్ కమింగ్ ప్యారడైజ్ లో అయితే నాని కొత్త అవతార్ లో కనిపించనున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. అయితే తాను అన్ని జోనర్స్ సినిమాలు చేస్తానని కొద్ది రోజుల క్రితం చెప్పారు. అందుకు తగ్గట్లే ఇప్పుడు శైలేష్ కొలను కామెడీ ఎంటర్టైనర్ చేయనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620